విలేకరులు కావలెను
జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక
ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న
జనం రిపోర్టర్
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.
అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు
సంప్రదించండి: 9398 15 6948

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

జన శ్రేయస్సే మా బాధ్యత

సంపుటి : 01 సంచిక : 346, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ శనివారం -19 - ఏప్రిల్ - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad

## ఛత్తీస్‌గఢ్‌లో 22 మంది మావోయిస్టుల లొంగుబాటు



- సీఆర్పీఎఫ్ అధికారుల ఎదుట లొంగిపోయిన నక్సలైట్లు
- లొంగిపోయిన వారిలో 9 మంది మహిళలు
- 12 మందిపై రూ.40 లక్షల రివార్డు ఉన్నట్లు వెల్లడి

2లో

## ఢిల్లీలో 24 గంటల్లోనే 3 హత్యలు..
## శాంతిభద్రతలపై ఆప్ ఆగ్రహం..



న్యూఢిల్లీ :దేశ రాజధాని ఢిల్లీలో గురువారం నాడు మూడు హత్యలు జరిగాయి. రాష్ట్రంలో శాంతిభద్రతలపై బీజేపీ ప్రభుత్వంపై ఆమ్ ఆద్మీ పార్టీ తీవ్రంగా మండిపడింది.అయితే, సెంట్రల్ ఢిల్లీలోని నబీ కరీం ప్రాంతంలో జరిగిన చిన్న రోడ్డు ప్రమాదం తీవ్ర వాగ్వాదానికి దారి తీయడంతో మిగతా 6లో..

## భారత ఔషధ కంపెనీ గోదాంపై దాడి..
## రష్యా, ఉక్రెయిన్ ఎంబసీల మాటల యుద్ధం



- కీవ్‌లోని భారతీయ ఔషధ కంపెనీ గోదాంపై క్షిపణి దాడి
- ఉక్రెయిన్ క్షిపణి పడి ఉండవచ్చన్న భారత్‌లోని రష్యా రాయబార కార్యాలయం
- ఉగ్రవాదాన్ని సమర్థించుకునే చర్య సరికాదన్న ఉక్రెయిన్ ఎంబసీ

2లో

# రూ. 10,500 కోట్ల పెట్టుబడితో
# ఏఐ డేటా సెంటర్

### 25,000 జీపీయూలతో దేశంలోనే అత్యంత శక్తివంతమైన ఏఐ సూపర్ కంప్యూటింగ్



ఎన్టీటీ డేటా, నెయిసా కంపెనీలు సంయుక్తంగా ఏఐ-ఫస్ట్ సొల్యూషన్స్ను అభివృద్ధి చేసేందుకు ఈ క్లస్టర్ కొత్త ఆవిష్కరణల కేంద్రంగా అందరి దృష్టిని ఆకర్షిస్తుంది.500 మెగావాట్ల వరకు గ్రిడ్, పునరుత్పాదక విద్యుత్తు మిశ్రమంతో ఈ క్లస్టర్ నిర్వమిస్తారు. లిక్విడ్ ఇమ్మర్షన్ వంటి అత్యాధునిక కూలింగ్ టెక్నాలజీలను అవలంభిస్తారు. ఈ ప్రాజెక్టును అత్యున్నత ఈఎస్జీ (ఎన్విరాన్మెంటల్, సోషల్, గవర్నెన్స్) ప్రమాణాలతో అభివృద్ధి చేస్తారు. ఈ క్యాంపస్ తెలంగాణలోని విద్యా సంస్థల భాగస్వామ్యంతో ఏఐ ప్రతిభను పెంపొందిస్తుంది. రాష్ట్ర డిజిటల్ పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మిషన్కు దోహదం చేస్తుంది.ఈ భారీ పెట్టుబడుల ఒప్పందంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు.

హైదరాబాద్ : : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జపాన్ పర్యటనలో రెండో రోజు కూడా కీలక సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నారు. హైదరాబాద్లో ఉన్న మౌలిక సదుపాయాల గురించి తెలుసుకున్న జపాన్ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొస్తున్నాయి. మొదటి రోజు మారుబెనీ సహా పెద్ద పెద్ద కంపెనీలతో ఒప్పందం జరిగితే రెండో రోజు కూడా అదే జోరు కొనసాగింది.తెలంగాణలో కొత్త నిర్మించబోతున్న ఫ్యూచర్ సిటీ అభివృద్ధిలో భాగం పంచుకునేందుకు చాలా కంపెనీలు ఉత్సాహం చూపుతున్నాయి. మిగతా.. 2లో

- హైదరాబాద్లో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ముందుకొచ్చాయి
- ఎన్టీటీ డేటా, అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫస్ట్డ్ ప్లాట్ఫాం సంస్థ నెయిసా నెట్ వర్క్స్
- హైదరాబాద్లో 400 మెగావాట్ల డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటు
- ఏఐ-ఫస్ట్ సొల్యూషన్స్ను అభివృద్ధి చేసేందుకు ఈ క్లస్టర్ కొత్త ఆవిష్కరణల కేంద్రంగా అందరి దృష్టిని ఆకర్షిస్తుంది
- భారీ పెట్టుబడుల ఒప్పందంతో దేశంలో ప్రముఖ డేటా సెంటర్ హబ్గా హైదరాబాద్ స్థానం మరింత బలపడింది



### మనం ఏడుస్తున్నామని మోదీ అంటున్నారు: స్టాలిన్ ఫైర్

- కేంద్ర నిధుల కోసం తమిళనాడు ప్రభుత్వం ఏడుస్తోందని మోదీ అంటున్నారని స్టాలిన్ మండిపాటు
- మోదీ చేసిన వ్యాఖ్యలు సరికాదన్న సీఎం
- డీలిమిటేషన్ వల్ల ఎంపీ స్థానాలు తగ్గవని అమిత్ షా హామీ ఇవ్వాలని డిమాండ్

2



### ఒక్క కేసు కాదు.. మరో 100 కేసులు పెట్టిన భయపడేది లేదు..

అమరావతి : : ఒక్క కేసు కాదు.. ఇలాంటివి మరో 100 కేసులు పెట్టిన నేను భయపడే వ్యక్తిని కాను అని స్పష్టం చేశారు టీటీడీ మాజీ చైర్మన్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత భూమన కరుణాకం రెడ్డి.. తనపై కేసులు పెట్టడంపై స్పందిం చిన ఆయన.. నాపై వ్యక్తిగత దాడులు, వ్యక్తిత్వ హననం చేస్తే భయపడతాం అనుకుంటే మిగతా.. 2లో

## పేదల ప్రభుత్వం ఇది.. వారి సంక్షేమమే లక్ష్యం



హైదరాబాద్ : ములుగు జిల్లా వెంకటాపూర్‌లో జరిగిన భూభారతి రెవెన్యూ సదస్సులో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని మిగతా 6లో..

## తెలంగాణలో 'తోషిబా' కొత్త ఫ్యాక్టరీ - రూ. 562 కోట్లతో పెట్టుబడికి ఒప్పందం



హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం టోక్యోలో పర్యటిం చింది. ఇందులో భాగంగా తోషిబా గ్రూప్ తో కీలక ఒప్పందం కుదిరింది. సంగారెడ్డి జిల్లాలోని రుద్రారంలో తోషిబా కొత్త ఫ్యాక్టరీ ఏర్పాటు కానుంది. మొత్తం రూ.562 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం కుదరగా.. సంతకాలు చేశారు.

సంగారెడ్డి జిల్లాలోని రుద్రారంలో తోషిబా కొత్త ఫ్యాక్టరీ - కీలక ఒప్పందం

తోషిబా కార్పొరేషన్ యొక్క అనుబంధ సంస్థ టీటీడీఐ మిగతా.. 2లో

## టీడీపీకి గవర్నర్ పదవి, లిస్టులో - చంద్రబాబు ఛాయిస్..!!



బీజేపీ నాయకత్వం ఢిల్లీ కేంద్రంగా కీలక నిర్ణయాల పై కసరత్తు చేస్తోంది. బీజేపీ పార్టీ - కేంద్ర ప్రభుత్వంలో ప్రక్షాళనకు సిద్దమైంది. ఇదే సమయంలో మంత్రివర్గ విస్తరణతో పాటుగా కొత్తగా అయిదు రాష్ట్రాలకు గవర్నర్ల నియామకం పైన చర్చలు చేస్తోంది.కొత్త గవర్నర్ల నియామకంలో మిత్రపక్షం మిగతా 2లో..

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కవిత బహిరంగ లేఖ



- గ్రూప్-1 పరీక్షలు రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని డిమాండ్
- నియామకాల్లో పారదర్శకత, జవాబుదారీతనం లోపించాయని ఆరోపణ
- పరీక్ష నిర్వహించిన తీరు, ఫలితాల వెల్లడిపై అభ్యర్థుల్లో సందేహాలు ఉన్నాయని వెల్లడి

2లో

# మళ్లీ తెరపైకి జగన్ 'క్విడ్ ప్రోకో' కేసులు..

### రూ.793 కోట్ల ఆస్తులు అటాచ్ చేసిన ఈడీ!

- అటాచ్ చేసిన ఆస్తి విలువ రూ.793.3 కోట్లు అని డీబీసీఎల్ వెల్లడించింది
- డీబీసీఎల్.. భారతి సిమెంట్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్‌లో పెట్టుబడి పెట్టింది
- భూమి ప్రారంభ కొనుగోలు విలువ రూ.377 కోట్లు ఉంటుందని తెలుస్తోంది.
- రూ.55 కోట్లు ఇప్పటికే బదిలీ అయ్యాయని స్పష్టం చేశాయి
- జగన్ సంస్థలకు హవాలా మార్గాల ద్వారా రూ.139 కోట్లు బదిలీ
- రూ.55 కోట్లు జగన్‌కు మే 16, 2010, జూన్ 13, 2011 మధ్య హవాలా మార్గాల ద్వారా నగదు రూపంలో చెల్లించారని ఈడీ, సీబీఐ ఆరోపించాయి.



అమరావతి : దర్యాప్తు సంస్థ ఈడీ జగన్‌కు ఝలక్ ఇచ్చింది. వందల కోట్ల రూపాయల ఆస్తులను అటాచ్ చేసింది. ఈ వ్యవహారం ఇప్పుడు సంచలనంగా మారింది. హవాలా ద్వారా జగన్‌కు భారీఎత్తున డబ్బులు అందాయని దర్యాప్తు సంస్థ అభియోగాలు మోపింది. మిగతా.. 2లో

## దైవ జనులారా మోసపోవద్దు అంటూ... చంద్రబాబుపై విమర్శలు గుప్పించిన కేఏ పాల్



- 8,427 మంది పాస్టర్లకు నెలకు రూ. 5 వేలు ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం
- మిగిలిన 80 వేల మంది పాస్టర్ల సంగతి ఏమిటని ప్రశ్నించిన కేఏ పాల్
- హిందువులను క్రైస్తవులుగా మారుస్తున్నారని గతంలో చంద్రబాబు అన్నారని మండిపాటు

అమరావతి : రాష్ట్రంలోని 8,427 మంది క్రైస్తవ పాస్టర్లకు నెలకు రూ. 5 వేల చొప్పున గౌరవ వేతనాన్ని ఇవ్వనున్నట్టు మిగతా.. 2లో

## ప్రధాని మోడీ ఏపీ పర్యటన.. ఆర్గనైజింగ్ కమిటీ ఏర్పాటు



అమరావతి : : ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించబోతున్నారు ప్రధాని నరేంద్ర మోడీ.. రాజధాని అమరావతి ప్రాంతంలో ఆయన పర్యటన కొనసాగనుంది.. రాజధాని పునఃనిర్మాణ పనులను ప్రారంభించబోతున్నారు భారత ప్రధాన మంత్రి.. మిగతా.. 2లో



## కాంగ్రెస్ పట్ల ఎలా ఉండాలో కేటీఆర్ సర్టిఫికెట్ అవసరం లేదు: కిషన్ రెడ్డి

- హైదరాబాద్ స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎందుకు పోటీ చేయడం లేదని ప్రశ్న
- బీజేపీని ఓడించే ఏకైక లక్ష్యంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ పనిచేస్తున్నాయని విమర్శ
- బీజేపీని విమర్శించే నైతిక హక్కు రాహుల్ గాంధీకి లేదన్న కిషన్ రెడ్డి

హైదరాబాద్ : కాంగ్రెస్ పార్టీ పట్ల ఎలా వ్యవహరించాలనే దానిపై కేటీఆర్ సర్టిఫికెట్ బీజేపీకి అవసరం లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఎందుకు పోటీ చేయడం లేదని ఆయన ప్రశ్నించారు.

## ఛత్తీస్‌గఢ్‌లో 22 మంది మావోయిస్టుల లొంగుబాటు

న్యూఢిల్లీ : ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లాలో 22 మంది మావోయిస్టులు సీఆర్పీఎఫ్ అధికారుల ఎదుట లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో తొమ్మిది మంది మహిళలు ఉన్నారు. లొంగిపోయిన వారిలో 12 మందిపై రూ. 40 లక్షల రివార్డు ఉందని సుక్మా పోలీసు సూపరింటెండెంట్ కిరణ్ చవాన్ వెల్లడించారు. వీరంతా పలు హింసాత్మక, విధ్వంసకర ఘటనల్లో పాల్గొన్నట్లు తెలిపారు. లొంగిపోయిన వారిలో మావోయిస్టు మిలిటరీ డిప్యూటీ కమాండర్ ముచాకి జోగా, అతని భార్య, స్క్వాడ్ సభ్యురాలు ముచాకీ జోగి ఉన్నారని తెలిపారు. వీరిపై రూ. 8 లక్షల రివార్డు ఉంది. మావోయిస్టు ఏరియా కమిటీ సభ్యులు దేవే, దుధి భుద్రాలపై ఒక్కొక్కరిపై రూ. 5 లక్షల రివార్డు ఉందని తెలిపారు. మరో ఏడుగురిపై రూ. 2 లక్షల రివార్డు, ఒకరిపై రూ.50 వేల రివార్డు ఉందని వెల్లడించారు. వీరందరికీ ఒక్కొక్కరికి రూ. 50,000 ఆర్థిక సహాయం అందించినట్లు వెల్లడించారు. వీరికి ప్రభుత్వ పునరావాస పథకాన్ని వర్తింపజేస్తామని అన్నారు.

## ఢిల్లీలో 24 గంటల్లోనే 3 హత్యలు..
# శాంతిభద్రతలపై ఆప్ ఆగ్రహం..

మొదటి పేజి తరువాయి

మహేంద్ర అనే వ్యక్తిని లక్కీ, సాగర్ అనే ఇద్దరు సోదరులు కలిసి స్క్రూ డ్రైవర్‌తో కొట్టి చంపేశారు. వీరు ఇద్దరు ప్రస్తుతం పరారీలో ఉన్నారు. అలాగే, సెంట్రల్ ఢిల్లీలోని పంజాబీ బస్తీలో జరిగిన రెండవ సంఘటనలో ఆశిష్ ఆనంద్ అనే వ్యక్తిని ప్లాన్ ప్రకారం కొందరు దుండగులు వచ్చి కత్తితో పొడిచి చంపారు.. పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్టు చేయగా.. మిగతా వారి కోసం గాలిస్తున్నారు. ఇక, మూడో ఘటన ఈశాన్య ఢిల్లీలోని సీలంపూర్‌లో చోటు చేసుకుంది. 17 ఏళ్ల బాలుడు కునాల్‌ని కత్తితో పొడిచి చంపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేశాం.. నిందితులను గుర్తించి అరెస్టు చేయడానికి రెండు బృందాలను నియమించామని పోలీసులు తెలిపారు. ఇక, సీఎం రేఖాగుప్తా సైతం ఈ వరుస మర్డర్లపై స్పందించింది. ఈ ఘటనలో కమిషనర్ తో మాట్లాడినట్లు పేర్కొనింది. ఇక, ఢిల్లీలో శాంతిభద్రతల పరిస్థితిపై మాజీ ముఖ్యమంత్రి అతిషి స్పందించారు. ఈ సందర్భంగా సీలంపూర్ హత్య దేశ రాజధానిలో శాంతిభద్రతల ఎలా ఉన్నాయో తెలియజేస్తుందన్నారు. వరుస హత్యలు జరుగుతుంటే.. ఢిల్లీ పోలీసులు ఏం చేస్తున్నారు? అని ప్రశ్నించింది. భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత క్రమంగా నేరాలు పెరిగిపోతున్నాయని విమర్శలు గుప్పించింది. బీజేపీ పాలనలో శాంతిభద్రతలు మెరుగుపడటం లేదని ఆరోపించింది. తాము అధికారంలో ఉన్న పదేళ్లు శాంతియుత పరిస్థితులు ఉన్నాయని మాజీ సీఎం అతిషి తెలిపింది.

## భారత ఔషధ కంపెనీ గోదాంపై దాడి..
# రష్యా, ఉక్రెయిన్ ఎంబసీల మాటల యుద్ధం

న్యూఢిల్లీ : ఉక్రెయిన్ రాజధాని కీవ్‌లోని ఒక భారతీయ ఔషధ కంపెనీ గోదాంపై ఇటీవల క్షిపణి దాడి జరిగింది. ఈ దాడికి సంబంధించి కీవ్‌లోని ప్రాసిక్యూటర్ జనరల్ క్రిమినల్ కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై రష్యా, ఉక్రెయిన్ మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ఈ దాడి తమ పని కాదని, అది ఉక్రెయిన్ క్షిపణి అయి ఉండవచ్చని భారత్‌లోని రష్యా కార్యాలయం ప్రకటించింది. ఈ ప్రకటనపై ఢిల్లీలోని ఉక్రెయిన్ ఎంబసీ స్పందించింది. ఉగ్రవాదాన్ని సమర్థించుకునే చర్య సరికాదని, ఒక సీనియర్ నేరస్థుడు ఎప్పుడూ తన నేరాలను అంగీకరించడని వ్యాఖ్యానించింది. రష్యా చేస్తోన్న వాదనలో ఎలాంటి విశ్వసనీయత లేదని పేర్కొంది. ఈ క్షిపణి దాడులు పొరపాటున జరిగాయని మాస్కో వాదిస్తోందని, దీనిని అమెరికా కూడా నమ్ముతోందని ఉక్రెయిన్ రాయబార కార్యాలయం పేర్కొంది. కుసుమ్ అనే కంపెనీకి చెందిన ఫార్మా గిడ్డంగిపై కొద్ది రోజుల క్రితం దాడి జరిగింది. రష్యా ఉద్దేశపూర్వకంగానే భారతీయ కంపెనీలను లక్ష్యంగా చేసుకుంటోందని ఉక్రెయిన్ రాయబార కార్యాలయం ఆరోపించింది. పిల్లలు, వృద్ధుల కోసం ఔషధాలు నిల్వ చేసిన గోదాంలపై దాడులు చేస్తోందని ఆరోపించింది. భారత్‌తో స్నేహం ఉందని చెబుతూనే రష్యా ఇలా దాడులు చేయడం సరికాదని వ్యాఖ్యానించింది. ఉక్రెయిన్ రాయబార కార్యాలయం చేసిన వ్యాఖ్యలపై రష్యా రాయబార కార్యాలయం కూడా స్పందించింది. భారత్‌కు చెందిన ఫార్మా గోదాంపై రష్యా సాయుధ బలగాలు దాడి చేయలేదని స్పష్టం చేసింది.

## మనం ఏడుస్తున్నామని మోదీ అంటున్నారు: స్టాలిన్ ఫైర్

న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వ నిధుల కోసం మన ప్రభుత్వం ఏడుస్తోందని ప్రధాని మోదీ అంటున్నారని తమిళనాడు సీఎం స్టాలిన్ మండిపడ్డారు. కేంద్రం నుంచి ఎంత ఇచ్చినా తమిళనాడులో ఉన్నవాళ్లు ఏడుస్తున్నారని మోదీ ఆరోపించారని... అలాంటి వ్యాఖ్యలు సరికాదని అన్నారు. గుజరాత్ సీఎంగా మోదీ ఉన్నప్పుడు నిధుల కోసం కేంద్ర ప్రభుత్వాన్ని ఎలా అడిగారో అందరికీ తెలుసని చెప్పారు. కేంద్రం నుంచి ఎన్ని నిధులు ఇచ్చినా మనం ఏడుస్తున్నామని మోదీ అనడం దారుణమని అన్నారు. డీలిమిటేషన్ వల్ల లోక్ సభ స్థానాలు తగ్గవని కేంద్ర హోం మంత్రి అమిత్ షా హామీ ఇవ్వాలని స్టాలిన్ డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష నుంచి తమిళనాడును విముక్తి చేయాలని కోరారు. తమిళనాడుపై హిందీ భాషను బలవంతంగా రుద్దే ప్రయత్నం చేయరాదని అన్నారు. ప్రధాని మోదీ ఇటీవల రామేశ్వరంలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 2014 ముందుకన్నా గత దశాబ్ద కాలంలో తమిళనాడుకు మూడు రెట్లు అధికంగా కేంద్ర ప్రభుత్వం నిధులు ఇచ్చిందని అన్నారు. తమిళనాడులో మౌలిక సదుపాయాలను పెంచడమే కేంద్ర ప్రభుత్వ ఉద్దేశమని చెప్పారు. రైల్వే బడ్జెట్ లో తమిళనాడు కోటాను ఏడు రెట్లు పెంచామని తెలిపారు. తమిళనాడుకు ఎంత ఇచ్చినా... ఇంకా కావాలన్నట్టుగా కొందరు అంటున్నారని విమర్శించారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలోనే మోదీపై స్టాలిన్ విమర్శలు గుప్పించారు.

## ఒక్క కేసు కాదు.. మరో 100 కేసులు పెట్టిన భయపడేది లేదు..

మొదటి పేజి తరువాయి

మీ భ్రమ.. మీ తప్పుల్ని ఎత్తి చూపుతూనే ఉంటా, ప్రజాస్వామ్య బద్ధంగా ప్రశ్నిస్తూనే ఉంటా.. తప్పుడు కేసులు పెట్టడం వల్ల భయపడిపోతాం అనేది మీ భ్రమ మాత్రమే అంటూ కౌంటర్ ఎటాక్ చేశారు.. కేసుల వల్ల నేను ధర్మం వైపు నిలబడకుండా పోవడం అన్నది ఎట్టి పరిస్థితుల్లో జరగు అన్నారు భూమన.. న్యాయం మా వైపు ఉంది, నాపై ఒక్క కేసు కాదు, ఇలాంటివి మరో 100 కేసులు పెట్టిన నేను భయపడే వ్యక్తిని కాను అన్నారు. ఇక, విద్యార్థి దశ నుంచి పోరాటాలు నుంచి వచ్చిన వాడిని.. ఏ తప్పు జరిగినా నేను నిలదీస్తూనే ఉంటాను అన్నారు భూమన.. మీ పాలనలో జరిగే అరాచకాలు ప్రశ్నించక పోతే పాపం అవుతుంది.. దేవుడ్ని అడ్డుపెట్టుకుని తప్పుడు వాగ్దానాలు చేసి మీరు అధికారంలోకి వచ్చారు.. మీ పాలనలో 10 నెలలు కాలంలో టీటీడీ అప్రదిష్ట పాలు అయ్యింది.. రాష్ట్ర ప్రజలు, హిందువులు అందరూ గమనిస్తున్నారని అని వ్యాఖ్యానించారు టీటీడీ మాజీ చైర్మన్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత భూమన కరుణాకర్‌రెడ్డి.. కాగా, గోశాలలో ఆవుల మృతిపై అసత్య ఆరోపణలు చేశారని, భక్తుల మనోభావాలను దెబ్బ తీశారని ఎస్వీయూ పోలీస్ స్టేషన్‌లో భూమనప కేసు నమోదు చేశారు.. భూమనపై ఎస్పీ హర్షవర్ధన్ రాజుకు టీటీడీ బోర్డు సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డి ఫిర్యాదు చేశారు. భాను ప్రకాష్ రెడ్డి ఫిర్యాదు మేరకు పలు సెక్షన్‌ల కింద భూమనపై ఎస్వీయూ పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే, ఎస్వీ గోశాలలో 100 గోవులు మరణించాయని, పవిత్రమైన గోశాలను గోవధ శాలగా మార్చారంటూ భూమన కరుణాకర్ రెడ్డి తప్పుడు ఆరోపణలు చేశారని భాను ప్రకాష్ రెడ్డి తన ఫిర్యాదులో పేర్కొన్నారు. నిరాధార ఆరోపణలు చేసిన భూమనపై చర్యలు తీసుకోవాలని కోరారుద

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కవిత బహిరంగ లేఖ

హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బహిరంగ లేఖ రాశారు. గ్రూప్-1 పరీక్షలను రద్దు చేసి, తిరిగి నిర్వహించాలని ఆమె డిమాండ్ చేశారు. గ్రూప్-1 పరీక్షల నిర్వహణలో ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా నిరుద్యోగుల జీవితాలు అగాధంలోకి నెట్టివేయబడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ నియామకాల్లో పారదర్శకత, జవాబుదారీతనం లోపించాయని ఆరోపించారు.గ్రూప్-1 పరీక్ష నిర్వహించిన తీరు, ఫలితాల వెల్లడిపై అభ్యర్థుల్లో అనేక సందేహాలు కలుగుతున్నాయని అన్నారు. ప్రిలిమ్స్, మెయిన్స్‌కు వేర్వేరు హాల్ టిక్కెట్ నెంబర్ల కేటాయింపుతో గందరగోళం నెలకొందని అన్నారు. మెయిన్స్‌కు 21,075 మంది హాజరు కాగా, ఫలితాలు ప్రకటించేసరికి 10 మంది అభ్యర్థులు పెరిగారని, ఈ సంఖ్య ఎలా పెరిగిందని ప్రశ్నించారు. బయోమెట్రిక్ హాజరు విధానం అమలు చేసినప్పటికీ అభ్యర్థుల హాజరు విషయంలో వ్యత్యాసం ఉందని అన్నారు.అందరు అభ్యర్థులు నిజంగా పరీక్షకు హాజరయ్యారా లేదా వారిని మధ్యలో చేర్చారా అని నిలదీశారు. మూల్యాంకనం పైనా సందేహాలు ఉన్నాయని కవిత ఆ లేఖలో పేర్కొన్నారు. ప్రముఖ విశ్వవిద్యాలయాల అధ్యాపకులతో వాల్యుయేషన్ చేయిస్తామని టీజీపీఎస్సీ ప్రకటించినప్పటికీ, విశ్రాంత అధ్యాపకులతో చేయించారని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా 45 కేంద్రాలలో పరీక్షలు నిర్వహిస్తామని ప్రకటించిన టీజీపీఎస్సీ, ఆ తర్వాత ఒక కేంద్రాన్ని పెంచిందని గుర్తు చేశారు. రెండు పరీక్ష కేంద్రాల్లో మెయిన్స్ పరీక్షలకు హాజరైన రెండు కోచింగ్ సెంటర్లకు చెందిన 71 మంది అభ్యర్థులు ఉద్యోగాలకు అర్హత సాధించడం వెనుక ఏదో జరిగిందని అభ్యర్థులు అనుమానం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఆ రెండు పరీక్ష కేంద్రాల్లోని 71 మంది ఉద్యోగాలకు ఎంపికైనది నిజమేనని టీజీపీఎస్సీ కూడా అంగీకరించిందని వెల్లడించారు. అభ్యర్థుల ఆందోళన నేపథ్యంలో హైకోర్టు నియామక ప్రక్రియకు బ్రేక్ వేసిందని గుర్తు చేశారు.

## దైవ జనులారా మోసపోవద్దు అంటూ...
## చంద్రబాబుపై విమర్శలు గుప్పించిన కేఏ పాల్

మొదటి పేజి తరువాయి

ఏపీ ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు సంబంధిత శాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబుపై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ విమర్శలు గుప్పించారు. 8 వేల మంది పాస్టర్లకు నెలకు రూ. 5 వేల గౌరవ వేతనాన్ని ఇస్తామని గుడ్ ఫ్రైడే సందర్భంగా ప్రకటించారని... గౌరవ వేతనాన్ని ఇంతకు ముందు ఇవ్వకుండా, ఇప్పుడు ఎందుకు ఇస్తున్నారో చెప్పాలని చంద్రబాబును కేఏ పాల్ డిమాండ్ చేశారు. పాస్టర్ ప్రవీణ్ ది హత్య అంటూ కోట్ల మంది క్రిస్టియన్లు, హిందువులు, ముస్లింలు ముందుకు రావడంతో... పాస్టర్ల ద్వారా వారి నోరు మూయించే ప్రయత్నం చేస్తున్నారా? అని ప్రశ్నించారు. హిందువులను క్రైస్తవులుగా మారుస్తున్నారని గతంలో చంద్రబాబు అన్నారని... ఆ తర్వాత పవన్ కల్యాణ్ కూడా అదే మాట మాట్లాడారని పాల్ మండిపడ్డారు. 8 వేల మంది పాస్టర్లకు మాత్రమే గౌరవ వేతనం ఇస్తే... మిగిలిన 80 వేల మంది పాస్టర్ల సంగతి ఏమిటని ప్రశ్నించారు. వేలాది మంది ముస్లిం మౌలానాలు, హిందూ అర్చకుల సంగతి ఏమిటని అడిగారు. దైవ జనులారా మనం ఎవరూ మోసపోకూడదని పాల్ అన్నారు. లక్ష రూపాయలు కూడా లేని వ్యక్తి లక్షల కోట్లకు అధిపతి ఎలా అయ్యారనేది ప్రతి ఒక్కరూ ప్రశ్నించుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. మనం అమ్ముడు పోకూడదని అన్నారు. అందరం కలిసి పోరాడి మన పార్టీని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు.

# రూ. 10,500 కోట్ల పెట్టుబడితో ఏఐ డేటా సెంటర్

మొదటి పేజి తరువాయి

ఎన్టీటీ డేటా, అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫస్టైడ్ ప్లాట్ఫాం సంస్థ నెయిసా నెట్ వర్క్ సంయుక్తంగా హైదరాబాద్లో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ముందుకొచ్చాయి. డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్, ఐటీ సర్వీసుల్లో ప్రపంచంలో పేరొందాయి ఈ సంస్థలు. తెలంగాణ ప్రభుత్వంతో కలిసి దాదాపు రూ. 10,500 కోట్ల పెట్టుబడితో ఈ క్లస్టర్ ఏర్పాటు చేసేందుకు త్రైపాక్షిక ఒప్పందం కుదుర్చుకున్నాయి.టోక్యోలో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ఈ పెట్టుబడుల ఒప్పందం కుదిరింది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సమక్షంలో ఎన్టీటీ డేటా, నెయిసా నెట్వర్క్ నుంచి బోర్డు సభ్యుడు కెన్ కట్సుయామా, డైరెక్టర్ తడావోకి నిషిమురా, ఎన్టీటీ గ్లోబల్ డేటా సెంటర్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అలోక్ బజ్పాయ్, నెయిసా సీఈవో, ఎన్టీటీ గ్లోబల్ డేటా చైర్మన్ షరద్ సంఘీ ఈ ఒప్పందంలో పాల్గొన్నారు.

దేశంలో అతిపెద్ద ఏఐ కంప్యూట్ మౌలిక సదుపాయం

హైదరాబాద్లో 400 మెగావాట్ల డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటు చేయనున్నారు. 25,000 జీపీయూలతో దేశంలోనే అత్యంత శక్తివంతమైన ఏఐ సూపర్ కంప్యూటింగ్ మౌలిక సదుపాయాలు సమకూర్చనున్నారు. దేశంలో తెలంగాణను అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రాజధానిగా మార్చాలనే లక్ష్యానికి అనుగుణంగా ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకుంటుంది. ఎన్టీటీ డేటా, నెయిసా కంపెనీలు సంయుక్తంగా ఏఐ-ఫస్ట్ సొల్యూషన్స్ను అభివృద్ధి చేసేందుకు ఈ క్లస్టర్ కొత్త ఆవిష్కరణల కేంద్రంగా అందరి దృష్టిని ఆకర్షిస్తుంది.500 మెగావాట్ల వరకు గ్రిడ్, పునరుత్పాదక విద్యుత్తు మిశ్రమంతో ఈ క్లస్టర్ నిర్మిస్తారు. లిక్విడ్ ఇమ్మర్షన్ వంటి అత్యాధునిక కూలింగ్ టెక్నాలజీలను అవలంభిస్తారు. ఈ ప్రాజెక్టును అత్యున్నత ఈఎస్జీ (ఎన్విరాన్మెంటల్, సోషల్, గవర్నెన్స్) ప్రమాణాలతో అభివృద్ధి చేస్తారు. ఈ క్యాంపస్ తెలంగాణలోని విద్యా సంస్థల భాగస్వామ్యంతో ఏఐ



ప్రతిభను పెంపొందిస్తుంది. రాష్ట్ర డిజిటల్ పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మిషన్కు దోహదం చేస్తుంది.ఈ భారీ పెట్టుబడుల ఒప్పందంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పారిశ్రామిక విధానాలు పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయని అన్నారు. నమ్మకమైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా, సింగిల్ విండో అనుమతులను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. వీటితోపాటు రాష్ట్రంలో ప్రతిభావంతులైన నిపుణులు అందుబాటులో ఉండటంతో ఏఐ సంబంధిత డిజిటల్ సేవల్లో రాష్ట్రం అగ్రగామిగా నిలుస్తుందన్నారు. ఎడబ్ల్యూఎస్, ఎన్టీటీ, టిల్మన్ హోల్డింగ్స్, సీటీఆర్ఎల్ఎస్ వంటి పెద్ద కంపెనీల డేటా సెంటర్ ప్రాజెక్టుల వరుసలో ఎన్టీటీ భారీ పెట్టుబడుల ఒప్పందంతో దేశంలో ప్రముఖ డేటా సెంటర్ హబ్గా హైదరాబాద్ స్థానం మరింత బలపడిందని అన్నారు.టోక్యోలో ప్రధాన కార్యాలయం కలిగిన ఎన్టీటీ డేటా, ఐటీ సేవలు, డేటా సెంటర్లు, డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్లో పేరొందిన కంపెనీ. 50 కంటే ఎక్కువ దేశాల్లో 193,000 మంది ఉద్యోగులతో, ప్రపంచంలోని టాప్ 3 డేటా సెంటర్ ప్రొవైడర్లలో ఈ కంపెనీ ఒకటి. పబ్లిక్ సర్వీసెస్, బీఎఫ్ఎస్ఐ, హెల్త్కేర్, మాన్యుఫాక్చరింగ్, టెలికాం వంటి రంగాలకు ఈ సంస్థ సేవలు అందిస్తుంది. నెయిసా నెట్? వర్క్? ఏఐ-ఫస్ట్ క్లౌడ్ ప్లాట్ఫాం సంస్థ, నిర్దిష్ట ఏఐ కంప్యూట్ సొల్యూషన్స్ను అందించటంపై ఈ కంపెనీ దృష్టి పెడుతుంది.



## పేదల ప్రభుత్వం ఇది.. వారి సంక్షేమమే లక్ష్యం

మొదటి పేజి తరువాయి

కళ్లముందుంచుకుని పనిచేస్తుందని స్పష్టం చేశారు. పేదలకు నిత్యం తోడుగా నిలబడే సంకల్పంతోనే ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తోందని ఆమె తెలిపారు. పేదింటి బిడ్డలకు సన్నబియ్యం అందిస్తే.. ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలు అసహనంతో రెచ్చిపోతున్నారని ఆమె మండిపడ్డారు. పేదల పట్ల ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను చూసి వారు ఓర్చలేకపోతున్నారని మంత్రి సీతక్క ధ్వజమెత్తారు. గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలపై అన్యాయం చేసిందని, ముఖ్యంగా భూ వ్యవహారాల్లో పేదలపై వివక్ష చూపిందని ఆమె ఆరోపించారు. భూములపై జరిగే అక్రమాలను అరికట్టేందుకే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చామని, గతంలో 'ధరణి' పేరిట ప్రజలను మోసం చేశారని ఆమె వ్యాఖ్యానించారు. మేము తెచ్చిన కొత్త చట్టం ద్వారా భూములు అర్హులైన వారికే చేరేలా చర్యలు తీసుకుంటున్నామని, ఇది ఒక మంచి లక్ష్యంతో రూపొందించిన చట్టం అని సీతక్క వివరించారు. ఇల్లు లేని వారికి గృహ నిర్మాణం కల్పించాలన్నదే ప్రభుత్వం ముందున్న ముఖ్యమైన లక్ష్యమని, ప్రతి పేద కుటుంబం కుండపోత వర్షాల్లోనూ సురక్షితంగా ఉండేలా ఒక గుడిసె అయినా ఉండాలని అనుకుంటున్నామని మంత్రి సీతక్క తెలిపారు. గత ప్రభుత్వంలో వీఆర్వోలను తమ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకున్నారని, చివరికి వారినే నిందించారని మంత్రి ఆరోపించారు. "ఇప్పుడు కొత్త చట్టం అమలులో అధికారులు అప్రమత్తంగా ఉండాలి. ఎలాంటి తప్పులు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి" అని ఆమె సూచించారు.

## తెలంగాణలో 'తోషిబా' కొత్త ఫ్యాక్టరీ
## - రూ. 562 కోట్లతో పెట్టుబడికి ఒప్పందం

మొదటి పేజి తరువాయి

(ట్రాన్స్‌మిషన్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్ ఇండియా) తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకొచ్చాయి. విద్యుత్ సరఫరా, పంపిణీ రంగంలో పెట్టుబడులు, ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వంతో ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ప్రకారం హైదరాబాద్ సమీపంలోని రుద్రారంలో టీటీడీఐ సర్జ్ అరెస్టర్స్ తయారీ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తుంది. వీటితో పాటు పవర్ ట్రాన్స్ఫార్మర్స్, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్స్, గ్యాస్ ఇన్సులేటెడ్ స్విచ్‌గేర్ (జీఐఎస్) తయారీ సామర్థ్యాన్ని విస్తరించడానికి ఇప్పటికే అక్కడ ఉన్న ఫ్యాక్టరీలను అప్‌గ్రేడ్ చేయనుంది.

రూ. 562 కోట్లతో కొత్త యూనిట్ .

%ఈ ప్రాజెక్ట్ కు రూ. 562 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నారు. అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించే ఈ కొత్త ఫ్యాక్టరీ విద్యుత్ రంగంలో పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడంతో పాటు ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుంది. రుద్రారంలో ఇప్పటికే రెండు ఫ్యాక్టరీలను విజయవంతంగా నిర్వహిస్తున్న టీటీడీఐ%ొ%. ఈ కొత్త పెట్టుబడితో మూడో ఫ్యాక్టరీ నెలకొల్పనుంది. ప్రస్తుతం ఉన్న ఫ్యాక్టరీల సామర్థ్యాన్ని విస్తరించనుంది. టోక్యో లో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో తోషిబా కార్పొరేషన్ ఎనర్జీ బిజినెస్ డైరెక్టర్ హిరోషి కనెటాతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అధికారులు ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు.

ముందు వరుసలో తెలంగాణ – సీఎం రేవంత్ రెడ్డి

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ%ొ%. ఆర్థిక పరివర్తనలో దేశంలోనే తెలంగాణ ముందు వరుసలో ఉందన్నారు. పరిశ్రమల భాగస్వామ్యాలు, వ్యూహాత్మక సహకారాలతో అన్ని రంగాల్లో ప్రపంచ పెట్టుబడిదారులను ఆకర్షిస్తోందని చెప్పారు. కొత్త పెట్టుబడులకు తోషిబా చేసుకున్న ఒప్పందం పారిశ్రామిక రంగంలో కొత్త ఉత్సాహమిస్తుందని పేర్కొన్నారు. టీటీడీఐ చైర్మన్ హిరోషి ఫురుటా మాట్లాడుతూ%ొ%. తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న పారిశ్రామిక విధానాలు తమను ఆకట్టుకున్నాయన్నారు. కొత్త ఆవిష్కరణల పట్ల ప్రభుత్వానికి ఉన్న నిబద్ధత తెలంగాణను పెట్టుబడుల గమస్థానంగా మార్చుతున్నాయని వ్యాఖ్యానిన్షరు. తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ఉత్సాహంతో ఉన్నామన్నారు

## కాంగ్రెస్ పట్ల ఎలా ఉండాలో
## కేటీఆర్ సర్టిఫికెట్ అవసరం లేదు: కిషన్ రెడ్డి

మొదటి పేజి తరువాయి

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు దూరంగా ఉండటం సరికాదని అన్నారు. బేగంపేటలో ఎమ్మెల్సీ ఎన్నికపై నిర్వహించిన బీజేపీ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మజ్లిస్ పార్టీకి వ్యతిరేకంగా బీజేపీ నిరంతరం పోరాటం చేస్తోందని అన్నారు. తమ పార్టీని ఓడించడమే లక్ష్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పనిచేస్తున్నాయని విమర్శించారు. బీజేపీని విమర్శించే నైతిక హక్కు రాహుల్ గాంధీకి లేదని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మజ్లిస్ పార్టీ కనుసన్నుల్లో నడుస్తున్నాయని కిషన్ రెడ్డి ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికల్లో 8-0హైదరాబాద్‌లో పోటీ చేసిన బీఆర్ఎస్ పార్టీ, ఇప్పుడు ఎందుకు వెనుకడుగు వేస్తోందని ప్రశ్నించారు. మూడు కుటుంబ పార్టీలు కలిసి బీజేపీని ఓడించాలని చూస్తున్నాయని మండిపడ్డారు. హైదరాబాద్ అంటే కేవలం హైటెక్ సిటీ మాత్రమే కాదని, అంబర్‌పేట, ఖైరతాబాద్, నాంపల్లి కూడా ఈ నగరంలో భాగమేనని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం ఉన్న ప్రాంతాలనే బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి చేసిందని ఆరోపించారు. తెలంగాణలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం వస్తేనే నగరం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రధాని మోదీ చేస్తున్న కృషి వల్లే రాష్ట్రానికి పరిశ్రమలు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.

## ప్రధాని మోడీ ఏపీ పర్యటన..
# ఆర్గనైజింగ్ కమిటీ ఏర్పాటు

మొదటి పేజి తరువాయి

ఇప్పటికే ప్రధాని పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై ఫోకస్ పెట్టింది కూటమి ప్రభుత్వం.. అందులో భాగంగా.. ప్రధాని మోడీ ఏపీ పర్యటన ఏర్పాట్లకు సంబంధించి ఆర్గనైజింగ్ కమిటీ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు దారీ చేసింది ఏపీ ప్రభుత్వం.. మంత్రులు పొంగూరు నారాయణ, నారా లోకేష్, పయ్యావుల కేశవ్, సత్యకుమర్ యాదవ్, నాదెండ్ల మనోహర్.. కొల్లు రవీంద్ర సభ్యులుగా ఆర్గనైజింగ్ కమిటీ ఏర్పాటు చేసిన కూటమి సర్కార్.. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చే సింది. ప్రధాని మోడీ పర్యటన ఏర్పాట్ల పరిశీలన.. సభ జరిగే ప్రాంతంలో ఏర్పాట్లు %ొ% ఇతర శాఖలతో సమన్వయం చేసుకుని నిర్ణయాలు తీసుకోనుంది కమిటీ. ఇప్పటికే ప్రధాని మోడీ పర్యటన కోసం నోడల్ ఆఫీసర్‌గా వీర పాండ్యన్‌ను నియమించింది ప్రభుత్వం.. రాజధాని అమరావతి నిర్మాణాల పునఃప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన ఇప్పటికే ఖరారైంది. మే 2వ తేదీన సాయంత్రం 4 గంటలకు రాజధాని పనులను ప్రారంభించనున్నారు ప్రధాని.. పునఃప్రారంభోత్సవ కార్యక్రమం కోసం సచివాలయం వెనక బహిరంగ సభ వేదికను ఏపీ సర్కారు ఎంపిక చేసింది. ఇందుకోసం ఇప్పటికే ప్రభుత్వం ఏర్పాట్లు ప్రారంభించింది. ప్రధాని పర్యటన ఏర్పాట్ల కోసం మంత్రుల కమిటీని ప్రభుత్వం నియమించింది. మరోవైపు భద్రతా ఏర్పాట్లను ఎస్పీజీ బృందం పర్యవేక్షిస్తోంది. రాజధాని నిర్మాణాల పునఃప్రారంభోత్సవ కార్యక్రమంకు 5 లక్షల మంది హాజరవుతారనే అంచనాతో ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి ప్రజలు హాజరయ్యేలా కార్యాచరణ రూపొందించారు.

## టీడీపీకి గవర్నర్ పదవి, లిస్టులో
# - చంద్రబాబు ఛాయిస్..!!

మొదటి పేజి తరువాయి

టీడీపీకి ఒక పదవి ఇవ్వాలని బీజేపీ అధినాయకత్వం నిర్ణయించినట్లు సమాచారం. ఈ మేరకు టీడీపీ నుంచి ఎవరికి అవకాశం దక్కుతుందీ.. చంద్రబాబు ఛాయిస్ ఎవరనే చర్చ పార్టీలో మొదలైంది. ఇద్దరి పేర్లు టీడీపీ నుంచి ఈ పదవి కోసం ప్రముఖంగా వినిపిస్తున్నాయి.

గవర్నర్ పదవి

గతంలో ఇచ్చి అమలు చేయని హామీ ఇప్పుడు పూర్తి చేసేందుకు బీజేపీ నాయకత్వం నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా త్వరలో జరిగే గవర్నర్ల నియామకంలో మిత్రపక్షం టీడీపీకి ఒక పదవి ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. కేంద్ర మంత్రివర్గంలో టీడీపీ నుంచి ఇద్దరికి అవకాశం దక్కింది. ఏపీ మంత్రివర్గంలోనూ బీజేపీ భాగస్వామి అయింది. గవర్నర్ పదవి ఆఫర్ కేంద్రం నుంచి టీడీపీకి ఆఫర్ అందింది. టీడీపీ నుంచి పేరు సూచించాలని చంద్రబాబును కోరినట్లు సమాచారం. టీడీపీ నుంచి ఎవరికి చంద్రబాబు గవర్నర్ పేరు సూచిస్తారనేది పార్టీలో చర్చ జరుగుతోంది. టీడీపీ నుంచి ఇద్దరి పేర్లు ప్రముఖంగా రేసులో ఉన్నట్లు తెలుస్తోంది.

బీజేపీ ఆఫర్ తో

రేసులో సీనియర్ నేతలు అశోక్ గజపతిరాజు, యనమల ఉన్నట్లు సమాచారం. ఈ ఇద్దరిలో ఒకరి పేరును చంద్రబాబు ఎంపిక చేసే అవకాశం ఉంది. అశోక్ గజపతి రాజు, యనమల తొలి నుంచి టీడీపీలో కీలకంగా వ్యవహరించారు. చంద్రబాబుకు తోడుగా నిలిచారు. ఇద్దరూ అసెంబ్లీ స్పీకర్లుగా..ఆర్థిక మంత్రులుగా వ్యవహరించారు. అశోక్ గజపతి రాజు కేంద్రంలోనూ టీడీపీ మంత్రిగా పని చేసారు. ప్రస్తుత ప్రభుత్వం లో ఇద్దరికీ ప్రాతినిధ్యం లేదు. ఇద్దరి కుమార్తెలు టీడీపీ ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. ఈ మధ్యనే యనమల మండలి సభ్యుడుగా పదవీ విరమణ చేసారు. తనకు రాజ్యసభకు అవకాశం ఇస్తే కొనసాగుతానని.. లేకపోతే, రాజకీయాల నుంచి రిటైర్ అవుతానని యనమల స్పష్టం చేసారు.

మోదీ కోర్ టీంలోకి పవన్, ఢిల్లీ మంత్రాంగం- కీలక బాధ్యతలు..!!

చంద్రబాబు ఛాయిస్

ఇక, అశోక్ గజపతి రాజుకు గవర్నర్ పదవి ఇస్తే..యనమలకు రాజ్యసభ అవకాశం దక్కుతుందని పార్టీ నేతలు అంచనా వేస్తున్నారు. 2014లో నాడు ఎన్డీఏలోనూ టీడీపీ భాగస్వామిగా ఉంది. అప్పుడు కూడా ఇదే రకంగా టీడీపీకి గవర్నర్ పదవి పైన ఆఫర్ అందింది. ఆ సమయంలో మోత్కుపల్లికి గవర్నర్ పదవి దక్కుతుందనే ప్రచారం సాగింది .కానీ, టీడీపీ ఎన్డీఏ నుంచి బయటకు రావటంతో ఆ పదవి దక్కలేదు. తెలుగు రాష్ట్రాల నుంచి గత పదేళ్ల కాలంలో విద్యాసాగర రావు, బండారు దత్తాత్రేయ, కంభంపాటి హరిబాబు, ఇంద్రసేనా రెడ్డికి గవర్నర్ పదవు లు దక్కాయి. ఇక, ఇప్పుడు టీడీపీ నుంచి చంద్రబాబు అధికారికంగా ఎవరి పేరు ఖరారు చేస్తారనేది చూడాల్సి ఉంది. చంద్రబాబు పార్టీలో చర్చించిన తరువాత నిర్ణయం తీసుకొనే అవకాశం కనిపిస్తోంది.

## మళ్లీ తెరపైకి జగన్ 'క్విడ్ ప్రోకో' కేసులు..

మొదటి పేజి తరువాయి



ప్రస్తుతం అటాచ్ చేసిన ఆస్తుల విలువ దాదాపు రూ.793 కోట్లు ఉంటుందని తెలుస్తోంది.

వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి

క్విడ్ ప్రోకో పెట్టుబడులు, మనీలాం డరింగ్ కేసుకు సంబం ధించి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి చెందిన రూ.27.5 కోట్ల విలువైన వాటాలు, దాల్మియా సిమెంట్స్ (భారత్) లిమిటెడ్ యాజమాన్యంలోని రూ.377.2 కోట్ల విలువైన భూమిని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ హైదరాబాద్ యూనిట్ తాత్కాలికంగా అటాచ్ చేసింది. అటాచ్ చేసిన ఆస్తి విలువ రూ.793.3 కోట్లు అని డీబీసీఎల్ వెల్లడించింది. కేసు నమోదు చేసిన 14 సంవత్సరాల తర్వాత ఈ అటాచ్‌మెంట్ జరిగింది.

2011లో కేసు నమోదు..

2011లో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ నమోదు చేసిన కేసు నుండి.. ఈడీ తాత్కాలిక అటాచ్‌మెంట్ వచ్చింది. డీబీసీఎల్.. భారతి సిమెంట్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్‌లో పెట్టుబడి పెట్టింది. కార్మెల్ ఆసియా హోల్డింగ్స్ లిమిటెడ్, సరస్వతి పవర్ అండ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, మరో సంస్థలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి షేర్లను అటాచ్ చేశారు. మార్చి 31న జారీ చేసిన తాత్కాలిక అటాచ్‌మెంట్ ఆర్డర్‌ను.. ఏప్రిల్ 15, 2025న డీబీసీఎల్ అందుకుంది. భూమి ప్రారంభ కొనుగోలు విలువ రూ.377 కోట్లు ఉంటుందని తెలుస్తోంది.

ఒప్పందం ప్రకారం లీజు..

సీబీఐ, ఈడీ జరిపిన దర్యాప్తులో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న రఘురామ్ సిమెంట్స్ లిమిటెడ్‌లో.. డీసీబీఎల్ రూ.95 కోట్లు పెట్టుబడి పెట్టిందని తేలింది. 'క్విడ్ ప్రోకో' ఒప్పందం ప్రకారం.. కడప జిల్లాలోని 407 హెక్టార్ల విస్తీర్ణంలో మైనింగ్ లీజును డీసీబీఎల్‌కు మంజూరు చేసి.. బదిలీ చేయడానికి జగన్ అనుమతించారని ఆరోపణలు ఉన్నాయి.

విజయసాయిరెడ్డి ద్వారా ఒప్పందం..

ఆడిటర్, మాజీ ఎంపీ వి. విజయసాయి రెడ్డి, డీబీసీఎల్‌కు చెందిన పునీత్ దాల్మియా మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం.. రఘురామ్ సిమెంట్స్ లిమిటెడ్ లోని తమ వాటాలను ఓ ఫ్రెంచ్ కంపెనీకి రూ.135 కోట్లకు విక్రయించారు. అందులో రూ.55 కోట్లు జగన్‌కు మే 16, 2010, జూన్ 13, 2011 మధ్య హవాలా మార్గాల ద్వారా నగదు రూపంలో చెల్లించారని ఈడీ, సీబీఐ ఆరోపించాయి. న్యూఢిల్లీలోని ఆదాయపు పన్ను విభాగం స్వాధీనం చేసుకున్న వస్తువులలో.. చెల్లింపుల వివరాలను సేకరించారు.

హవాలా మార్గాల ద్వారా జగన్‌కు..

డీబీసీఎల్ అమ్మకపు డబ్బును హవాలా మార్గాల ద్వారా జగన్‌కు నగదు రూపంలో తిరిగి ఇచ్చిందని దర్యాప్తు సంస్థలు ఆరోపించాయి. రూ.95 కోట్ల ప్రారంభ చెల్లింపు ప్రభుత్వం నుండి వారు పొందిన అనుచిత ప్రయోజనాలకు చట్టవిరుద్ధమైన సంతృప్తి అని.. నిజమైన పెట్టుబడి కాదని తేలింది. జగన్‌తో సహా నిందితులపై ఐపీసీ, అవినీతి నిరోధక చట్టంలోని వివిధ సెక్షన్ల కింద సీబీఐ ఏప్రిల్ 8, 2013న ఛార్జిషీట్ దాఖలు చేసింది.

కేసు నమోదుతో బ్రేక్..

తమ వద్ద ఉన్న నేరారోపణ పత్రాలు.. జగన్ సంస్థలకు హవాలా మార్గాల ద్వారా రూ.139 కోట్లు బదిలీ చేయడాన్ని వెలుగులోకి తెస్తున్నాయని.. దర్యాప్తు సంస్థలు ఆరోపించాయి. రూ.55 కోట్లు ఇప్పటికే బదిలీ అయ్యాయని స్పష్టం చేశాయి. "మిగిలిన మొత్తాన్ని అదే హవాలా మార్గాల ద్వారా బదిలీ చేయడానికి ప్రయత్నాలు ప్రారంభమయ్యే సమయానికి.. ఎఫ్ఐఆర్ నమోదు అయ్యింది. ఆరోపించిన క్విడ్ ప్రోకో కేసును దర్యాప్తు చేయాలని ఆదేశించిన తర్వాత సీబీఐ రంగంలోకి దిగింది. కాబట్టి మిగిలిన మొత్తాన్ని బదిలీ చేయడం జరగలేదు" అని దర్యాప్తు సంస్థలు చెబుతున్నాయి.

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక



## ఆన్లైన్ గేమ్స్ ఆడి మోసపోవద్దు. ఎస్ఐ చిన్నబాబు



రాజవొమ్మంగి, ఏప్రిల్ 18 జనం రిపోర్టర్:అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జడ్డంగి గ్రామంలో యాప్ ల్లో ఆన్ లైన్ గేమ్స్ ఆడి మోసపోవద్దని జడ్డంగి ఎస్. ఐ చిన్నబాబు యువకులకు సూచించారు.ఈ సందర్భంగా జడ్డంగి మూడు రోడ్లు జంక్షన్ వద్ద జనమైత్రి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ మాట్లాడుతూ గంజాయి సాగు, అమ్మడం,రవాణా, ప్రోత్సాహించడం చట్టరీత్యా నేరమని అన్నారు.యువత చెడు వ్యసనాలకు బానిస కావద్దని క్రీడలపై ఆశక్తి చూపాలని తెలిపారు శక్తి యాప్ వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు ఈకార్యక్రమంలో ఎస్ఐ చిన్నబాబు, ట్రైనీ ఎస్ఐ లు భాగ్యశ్రీ, బషీర్, హెడ్ కానిస్టేబుల్ శాస్త్రి, కానిస్టేబుల్ ప్రసాద్ రెడ్డి, హెూం గార్డు సింహాచలం, స్థానికులు,తదితరులు పాల్గొన్నారు.

## కష్టజీవుల పాదయాత్ర జయప్రదం చేయాలి



నార్పల : ( జనం రిపోర్టర్ ) : ఉపాధి హామీ చట్టాన్ని మోదీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్నందుకు నిరసనగా ఈ చట్టాన్ని కాపాడుకునేందుకు ఈ నెల 21 మరియు 22 తేదీలలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం, బి కే ఎం యు ఆధ్వర్యంలో కష్టజీవుల పాదయాత్రను చేపడుతున్నామని మండల సిపిఐ కార్యదర్శి గంగాధర్ శుక్రవారం పత్రికా ప్రకటనలో తెలిపారు. దీనికి సంబంధించిన కరపత్రాలను పార్టీ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్బంగా వ్యవసాయ సంఘం జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి పెద్దయ్య, సిపిఐ పార్టీ నార్పల మండల కార్యదర్శి సాకే గంగాధర్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పెద్దపెద్దయ్య మాట్లాడుతూ2005 సం.లో కేంద్ర ప్రభుత్వం వామపక్ష పార్టీల మద్దతుతో వ్యవసాయ కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల దీర్ఘకాలిక ఆందోళన పోరాటాల ఫలితంగా గ్రామీణ పేద కష్టజీవులు పనులు లేక వలసలు, ఆకలి చావులను నివారించేందుకు సంవత్సరానికి 100 రోజులు పనులు గ్యారెంటీ కల్పించే లక్ష్యంతో పార్లమెంట్ లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం చేయబడినది. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ లో 4లక్షల 60 వేల కోట్లు కేటాయించావలసి ఉండగా, దీనిని ప్రతి ఏడాది తగ్గిస్తూ, ఈ ఏడాది కేవలం 86 వేల కోట్లు మాత్రమే కేటాయించిందని, ఉపాధి హామీ చట్టాన్ని మోదీ ప్రభుత్వం నిర్వీర్యం చేయాలనీ చేస్తున్నదని తెలిపారు. ఈ చట్టాన్ని రక్షించుకోవడానికి ఉపాధి హామీ పథకాన్ని దేశంలో అనంతపురం జిల్లా నార్పల మండలంలోని బండ్లపల్లి గ్రామంలో ప్రారంభించిన చోటు నుంచి కష్టజీవుల పాదయాత్ర మొదలయి, అనంతపురం జిల్లాలోని గాంధీ విగ్రహం వరకు కొనసాగుతుందని తెలిపారు. 22 వ తేది సాయంత్రం 4 గంటలకు ఏర్పాటు చేసిన బహిరంగ సభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు కే.రామకృష్ణ, ఇతర పార్టీ నాయకులు పాల్గొంటారని తెలిపారు. పేదల కోసం జరుగుతున్న ఈ కష్టజీవుల పాదయాత్రకు, బహిరంగ సభకు ఉపాధి కూలీలు, పేదలు, సంఘం సానుభూతి పరులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి చాపల రామాంజి, పార్టీ సీనియర్ నాయకులు నాగరాజు, సూరి, రాజు, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు 101,112 ఫోన్ చేయండి..



పొన్నూరు ఏప్రిల్ 18. జనం రిపోర్టర్:గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని హెచ్.పీ గ్యాస్ పెట్రోల్ బంకు వద్ద శుక్రవారం పొన్నూరు అగ్నిమాపక కేంద్రం అధికారి కే. ప్రసాద్ రావు ఆధ్వర్యంలో అగ్ని మాపక వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్యాస్ సిలిండర్ లీక్ అయినప్పుడు తీసుకోవలసిన నివారణ చర్యలు ,జాగ్రత్తలను డెమో ప్రదర్శించి సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు 101,112 నంబర్లకు ఫోన్ చేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం పెట్రోల్ బంకుల్లో పట్టణంలోని వివిధ ప్రధాన రహదారుల్లో అగ్ని మాపక వారోత్సవాల కరపత్రాలను సిబ్బంది పంపిణీ చేసి ప్రజలకు అవగాహన కల్పించారు.

## ఎస్సీ వర్గీకరణ పట్ల రాజపత్రం విడుదలపై హర్షం.
## అల్లూరి జిల్లా ఎంఆర్పీఎస్ అధ్యక్షులు మోర్త బుజ్జి బాబు



రాజవొమ్మంగి, ఏప్రిల్ 18 జనం రిపోర్టర్:అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో స్థానిక అల్లూరి సెంటర్ వద్ద ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధతతో కూడిన రాజ పత్రాన్ని విడుదల చేసిన సందర్భాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి మాదిగ జాతి యావత్తూమంది రుణపడి ఉంటారని అల్లూరి జిల్లా ఎంఆర్పీఎస్ అధ్యక్షులు మోర్త బుజ్జి బాబు అన్నారు ఈ సందర్భంగా బుజ్జి బాబు అధ్యక్షతన శుక్రవారం ఎంఆర్పీఎస్ కార్యకర్తలు, అభిమానులు,తదితరులు గాంధీ బొమ్మ సెంటర్ నుంచి అల్లూరి సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు కేక్ కటింగ్ నిర్వహించి జై చంద్రబాబు నాయుడు జైజై నరేంద్రమోడీ అంటూ నినాదాలు చేశారు అనంతరం ఈ కార్యక్రమంలో బుజ్జి బాబు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతమైన రంపచోడవరం నియోజకవర్గంలో మా మాదిగల పక్షాన నిలబడిన ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి భాస్కర్ కి మేమందరం కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు ముఖ్యంగా ఎస్సీ వర్గీకరణ అమలు అవటానికి మా జాతి ముద్దుబిడ్డ మాన్యశ్రీ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ చేసిన కృషి మేము మాటల్లో చెప్పలేమని కొనియాడారు ఎమ్మార్పీఎస్ దండోరా ఉద్యమాన్ని స్థాపించి 30 సంవత్సరాలుగా అలుపెరగని పోరాటం,ఎన్నో ఒడిదుడుకులు,ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని చివరకు జైలు జీవితాన్ని కూడా అనుభవించి మా జాతి అవునత్యాన్ని పెంచడం కోసం ఆయన చేసిన పోరాటం మేమందరం మరువలేనిదని పేర్కొన్నారు ఈరోజు మామాదిగ జాతి అని చెప్పుకోవడానికి మేము ఎంతో గర్వపడుతున్నామని దానికి కారణం మా జాతి ముద్దుబిడ్డ మందకృష్ణ మాదిగని ఉద్ఘాటించారు ఈ భూమి మీద ఈ జాతి బ్రతికి ఉన్నంతకాలం మందకృష్ణ మాదిగ సేవలను స్మరించుకుంటూనే ఉంటామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గుండేపల్లి జీవరత్నం,బోడపాటి కామరాజు,కాకాడ రాజేశ్వరి,మోర్త అరుణ,గోరంట్ల విజయ,అయినవిల్లి ఏసురత్నం,ఖండేలి నరసమ్మ బొండాడ ప్రేమ కుమారి,స్థానిక ఎంఆర్పీఎస్ నేతలు,మాదిగ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## దయాలసిస్ సెంటర్ కు మోక్షం ఎప్పుడు?
## ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం డి కుతుబ్



ఆత్మకూర్ వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ ( జనం రిపోర్టర్ ) : ఆత్మకూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో గత కొన్ని నెలల క్రితం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి మంత్రి దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా అట్టహాసంగా డయాలసి సెంటర్ ప్రారంభించారు. ప్రారంభించిన నాటి నుండి నేటి వరకు అందులో పరికరాలు లేక డయాలసిస్ ప్రక్రియ ముందుకు సాగడం లేదు. అసలు డయాలసిస్ పరీక్షను ఎప్పుడు ప్రారంభిస్తారని వనపర్తి జిల్లా ఏఐవైఎఫ్ కార్యదర్శి ఏం డి కుతుబ్ ఎమ్మెల్యేను ప్రశ్నించారు. ఉమ్మడి మండలాల నుండి డయాలసిస్ కి వెళ్లేందుకు సుదూర ప్రాంతానికి ఈ ప్రాంత రోగులు వెళ్లేవారని అన్నారు. ఇక్కడే డయాలసిస్ సెంటర్ ప్రారంభించడంతో మంత్రికి ఎమ్మెల్యేకు ఇక్కడి రోగులంతా కృతజ్ఞతలు తెలిపారు. ప్రారంభించిన సంతోషం ఒక క్షణం కూడా మెలగకుండా పోయిందని రోగులు ఆవేదన చెందుతున్నారని కుతుబ్ అన్నారు. అసలు డయాలసిస్ సెంటర్ పరికరాలు మంచాలు ప్రారంభం రోజు ఉన్న మరుసటి రోజు అవి మాయమవడం పట్ల ఇక్కడ ప్రాంత ప్రజలు మండిపడుతున్నారని ఆరోపించారు. అటాహసంగా ప్రారంభించి వదిలేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటుగా మారిందని ఆయన ఆరోపించారు. ఇక్కడ రోగులు సుద్దుల ప్రాంతాలకు వెళ్లకుండా వెంటనే ఇక్కడ దయాలసిస్ సెంటర్ ను ప్రారంభించాలని లేకపోతే ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## వక్ఫ్ సవరణ బిల్లు కు
## వ్యతిరేకంగా ముస్లిల శాంతియుత ర్యాలీ




నార్పల ( జనం రిపోర్టర్ ) : ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ సవరణ బిల్లు వెనక్కి తీసుకోవాలని కోరుతూ శుక్రవారం ప్రార్థన అనంతరం నార్పల మండల ముస్లిం సోదరులు శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించారు. వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా స్థానిక జామియా మసీదు నుండి బయలుదేరిన ర్యాలీ బస్టాండు మీదుగా స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ వరకు వెళ్లి తిరిగి జామియా మసీదుకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ముతవల్లి ఇక్బాల్ భాష మాట్లాడుతూ గతంలో రైతులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన నల్ల చట్టాలను కేంద్ర ప్రభుత్వం ఏ విధంగా అయితే వెనక్కి తీసుకుందో, ఈ సవరణ బిల్లు కూడా అదేవిధంగా వెనక్కి తీసుకునే వరకు దేశం లోని మైనారిటీలంతా ఏకమై కేంద్రంతో పోరాడుతామని, ఈ సవరణ బిల్లుతో ముస్లింల హక్కులను కేంద్ర ప్రభుత్వం కాల రాయడానికి సిద్ధపడిందన్నారు. ముస్లింల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉన్న ఈ బిల్లును కేంద్ర ప్రభుత్వం తనంతట తానుగా ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ముస్లింల మైనారిటీలు అంతా ఐక్యమత్యంగా పోరాడాల్సిన సమయం వచ్చిందని తెలిపారు. ర్యాలీలో పాల్గొన్న ముస్లిం సోదరులందరికీ భాషా సప్లయర్స్ వారి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు. ర్యాలీ సందర్భంగా ఎస్సై సాగర్ ఆధ్వర్యంలో పట్టిష్టమైన బందోబస్తు చేపట్టారు. ఈ ర్యాలీలో ఖాజీ ఫయాజ్ , మౌలానాలు జిక్రియా, ఫారుక్, మన్సూర్, రేమహన్, ఖాదర్ వలి, జాఫర్ వలి, నౌషాద్, షేర్ ఖాన్, మండల ముస్లింలు పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## కష్టజీవుల పాదయాత్ర జయప్రదం చేయాలి



పుట్లూరు ( జనం రిపోర్టర్ ) : : బాలాపురం గ్రామపంచాయతీలో ఉపాధి హామీ చట్టాన్ని మోదీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్నందుకు నిరసనగా ఈ చట్టాన్ని కాపాడుకునేందుకు ఈ నెల 21 మరియు 22 తేదీలలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం, బి కే ఎం యు ఆధ్వర్యంలో కష్టజీవుల పాదయాత్రను చేపడుతున్నామని మండల సిపిఐ పుట్లూరు శు క్రవారం పత్రికా ప్రకటనలో తెలిపారు. దీనికి సంబంధించిన కరపత్రాలను పార్టీ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్బంగా వ్యవసాయ సంఘం జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి పెద్దయ్య, సిపిఐ పార్టీ నార్పల మండల కార్యదర్శి, డి పెద్దయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పెద్దపెద్దయ్య మాట్లాడుతూ2005 సం.లో కేంద్ర ప్రభుత్వం వామపక్ష పార్టీల మద్దతుతో వ్యవసాయ కార్మిక సంఘాలు, ప్రజా



సంఘాలు, రాజకీయ పార్టీల దీర్ఘకాలిక ఆందోళన పోరాటాల ఫలితంగా గ్రామీణ పేద కష్టజీవులు పనులు లేక వలసలు, ఆకలి చావులను నివారించేందుకు సంవత్సరానికి 100 రోజులు పనులు గ్యారెంటీ కల్పించే లక్ష్యంతో పార్లమెంట్ లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం చేయబడినది. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ లో 4లక్షల 60 వేల కోట్లు కేటాయించావలసి ఉండగా, దీనిని ప్రతి ఏడాది తగ్గిస్తూ, ఈ ఏడాది కేవలం 86 వేల కోట్లు మాత్రమే కేటాయించిందని, ఉపాధి హామీ చట్టాన్ని మోదీ ప్రభుత్వం నిర్వీర్యం చేయాలనీ చేస్తున్నదని తెలిపారు. ఈ చట్టాన్ని రక్షించుకోవడానికి ఉపాధి హామీ పథకాన్ని దేశంలో అనంతపురం జిల్లా నార్పల మండలంలోని బండ్లపల్లి గ్రామంలో ప్రారంభించిన చోటు నుంచి కష్టజీవుల పాదయాత్ర మొదలయి, అనంతపురం జిల్లాలోని గాంధీ విగ్రహం వరకు కొనసాగుతుందని తెలిపారు. 22 వ తేది సాయంత్రం 4 గంటలకు ఏర్పాటు చేసిన బహిరంగ సభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు కే.రామకృష్ణ, ఇతర పార్టీ నాయకులు పాల్గొంటారని తెలిపారు. పేదల కోసం జరుగుతున్న ఈ కష్టజీవుల పాదయాత్రకు, బహిరంగ సభకు ఉపాధి కూలీలు, పేదలు, సంఘం సానుభూతి పరులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి కె రామకృష్ణ, డి పెద్దయ్య, పార్టీ అధ్యక్షులు సి పెద్దరాజు తదితరులు పాల్గొన్నారు.

## సహకార శక్తి సేవా మార్గంలో
## రెండు ఫౌండేషన్ల అందమైన ప్రయాణం.




పొదిలి ( జనం రిపోర్టర్ ) : నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసలందుకుంటున్నాయి. దివ్యాంగుల సంక్షేమం కోసం ఈ సమితి చేస్తున్న అంకిత సేవను చూసి, హెూప్స్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ వారు తమ వంతు సహకారాన్ని అందించేందుకు ముందుకు వచ్చారు.సమాజం పట్ల బాధ్యతతో స్పందిస్తూ, ప్రతి నెల రెండు కుటుంబాలకు నిత్యవసర సరుకులను అందించేందుకు హెూప్స్ ఫౌండేషన్ ప్రతిజ్ఞ తీసుకుంది. ఈ మహత్తర యత్నంలో భాగంగా, ఏప్రిల్ 2025 తేదీన ఒంగోలు సంతపేటలోని ఒక దివ్యాంగుల ఆశ్రమానికి ఒక కుటుంబానికి సరిపడే నిత్యవసర వస్తువులు అందజేశారు.ఈ సందర్భంగా, ఆశ్రమంలో ఉన్న దివ్యాంగులు ఎంతో ఆనందంతో స్పందించారు. తమపై చూపిన మానవతా దయకు హర్షం వ్యక్తం చేస్తూ, హెూప్స్ ఫౌండేషన్ కు మరియు నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన దాంపత్యానికి
## ఆశీర్వాదాలతో ప్రారంభమైన మానవతా కార్యక్రమం



వదిలి ( జనం రిపోర్టర్ ) : ఇటీవలే నర్సరావుపేటకు చెందిన శ్రీ వడ్లమూడి సాయి వంశీ క్రిష్ణ గారు %డ% శ్రీమతి తరుణ శ్వేత గారు తమ కొత్త జీవితాన్ని ప్రేమతో ప్రారంభించారు. వారి ఈ దాంపత్య ప్రయాణం అందరి ఆశీస్సులతో శుభంగా సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, ఒక ఆదర్శంగా నిలిచే మానవతా కార్యక్రమాన్ని వారు చేపట్టారు.వడ్లమూడి సాయి వంశీ క్రిష్ణ గారు తల్లిదండ్రులు: శ్రీ వడ్లమూడి శ్రీనివాసరావు గారు శ్రీమతి వడ్లమూడి సీతా మహాలక్ష్మి గారుసోదరి: వడ్లమూడి తేజస్వినితాతయ్య నాయనమ్మ: కీర్తిశేషులు వడ్లమూడి మంగారావు గారు కీర్తిశేషులు శ్రీమతి వడ్లమూడి సీతారావమ్మ గారుతాతయ్య అమ్మమ్మ: కీర్తిశేషులు శ్రీ తోట బసవయ్య గారు %డ% కీర్తిశేషులు శ్రీమతి తోట సామ్రాజ్యం గారుఈ పూజ్య కుటుంబ నేపథ్యం కలిగిన దంపతులు తమ పెళ్లిని ఓ శ్రేష్ఠమైన సంకల్పంతో జ్ఞాపకంగా నిలుపుకోవాలని భావించారు. అందుకే వారి కుటుంబ సభ్యుల సహకారంతో మరియు హెూప్స్ హెల్పింగ్ హాండ్స్ దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పొదిలిలోని కాలేజీ రోడ్డులో ఉన్న నిరుపేదలకు ఉచిత భోజన పంపిణీ నిర్వహించారు.ఈ కార్యక్రమం ద్వారా కొత్తగా జీవితాన్ని ప్రారంభించిన దంపతుల సామాజిక బాధ్యతకు ప్రతిరూపంగా నిలిచింది. ఇది ఒక అభినందనీయం మాత్రమే కాకుండా, మిగతా యువతకు కూడా ప్రేరణనిచ్చే ఆదర్శంగా నిలుస్తోంది.

## మైనార్టీల విలువలను
## హరింప చేసేలా చేస్తున్న చట్టాలను రద్దు చేయాలి



రేపల్లె ( జనం రిపోర్టర్ ) : లౌకిక విలువలను, మైనారిటీల హక్కులను హరిస్తున్న.. వక్ఫ్ సవరణలకు వ్యతిరేకంరా కరపత్రాలు పంపిణీచేసి నిరసన తెలిపినా సిపిఎం నేతలు.... వక్ఫుట్టం సవరణలు వల్ల జరిగే నష్టాన్ని ప్రజాస్వామ్య వాదులందరూ ఖండించాలని రేపల్లె పట్టణంలో పలు మసీదుల వద్ద కరపత్రాలు,వక్ఫ్ ప్రత్యేక సంచికలు పంపిణీ చేయటం జరిగింది.ఈ సందర్భంగా లిసిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్.మణిలాల్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్నా బీజేపీ మతోన్మాద ఎజెండా అమలులో భాగంగా కేంద్రప్రభుత్వం ముస్లిం ప్రజలపై విద్వేషాన్ని చిమ్ముతూ ఇప్పటికే అనేక దాడులు చేస్తున్నది.గతంతో లవ్ జిహాద్,కామన్ సివిల్ కోడ్,మసీదుల విధ్వంసం,ఇప్పుడు సరికొత్తగా వక్ఫ్ సవరణచట్టం ద్వారా ముస్లింలు ధార్మిక, సామాజిక,సాంస్కృతిక సంస్థలపై దాడి తలపెట్టింది.ఈ చట్టం ముస్లిం సంస్థలా ఆస్తుల కబ్జా చేయడానికి తప్ప,వక్ఫ్ ఆస్తులు అభివృద్ధికి కాదు,దుర్మార్గమైన సవరణలువక్ఫ్ బోర్డులో ఇతరులు సభ్యులుగా ఉండి జోక్యం,రిజిస్ట్రేషన్ లా పేరుతో కలెక్టర్లకు,రెవిన్యూ వారిని భాగస్వామ్యం చేయడం చేసి ముస్లిం ప్రజలా ఉమ్మడి ఆస్తులపై యుద్ధం ప్రకటించే ప్రమాద భరితమైన ఈ బిల్లును లౌకిక పార్టీలుగా చెప్పుకునే టిడిపి, జనసేనతో సహా మరికొన్ని పార్టీలు తమ స్వార్ధ ప్రయోజనాలకై బలపరచడంతో ఈ బిల్లు ఆమోదంపొందింది.ఈ పార్టీలు లౌకికత్వానికి విఘాతం కలిగించాయి. సిపిఎం మరియు ప్రతిపక్షాలు ఈ బిల్లును పార్లమెంటులో గట్టిగా ఎదుర్కొన్నాయి. ఒకసారి వక్ఫ్ చేయబడిన ఆస్తులు శాశ్వతంగా వక్ఫ్ ఆస్తులుగా ఉంటాయని వాటి స్వభావాన్ని మార్చే అధికారం ఎవరికి లేదనే సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా ఈ చట్టం చేయబడింది. భారత రాజ్యాంగంలోని 25,29,30 తదితర నిబంధనలకు వ్యతిరేకంగా ఈ చట్టం చేయబడింది.మసీదులు,దర్గాలు, స్మశానాలు ఇప్పుడు మరింత ప్రమాదంలో పడతాయి.లక్షల ఎకరాల వక్ఫ్ ఆస్తులు కొల్లగొట్టబడతాయి,ఇతర మతాలవారు బోర్డుల్లో సభ్యులుగా చేర్చి వాటిని వివాదాస్పదం చేసే కుట్ర ఈ సవరణ బిల్లులో ఉన్నది.ఇది భారత ప్రజలను మతపరంగా విభజించే కుట్రలో భాగంగా చేయబడింది,దీనిని లౌకిక పరిరక్షణ,రాజ్యాంగ పరిరక్షణ కోసం పాటుపడే ప్రజాస్వామ్య వాదులందరూ దీనిని వ్యతిరేకించాలి, ప్రతిఘటించాలి. దీని కేవలం ముస్లింలే కాదు మొత్తం లౌకికశక్తులు సమైక్యంగా వ్యతిరేకించాలి. దేశంలో మైనార్టీ మతాలైన ముస్లింలు, క్రిస్టియన్లు ఇతర మతాల మీద బిజెపి చేస్తున్న దాడిని తిప్పికొట్టాలి అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు కేవీ. లక్ష్మణరావు,కే.అస్విరాధం,కే.రమేష్ ముస్లిం పెద్దలు మజీద్,ఆరిపుల్ల ఖాన్, సిరాజ్,ఫరీద్,అయూబ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు...

## పీర్జాదిగూడలో “చలో వరంగల్” వాల్ పోస్టర్ ఆవిష్కరణ
## - బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలను విజయవంతం చేద్దాం..

**- పాల్గొన్న మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి,మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి.**




పీర్జాదిగూడ ( జనం రిపోర్టర్ ) : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో జరగనున్న బీఆర్ఎస్ పార్టీ 25రజతోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని మాజీ మంత్రి, మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపిచ్చారు. ఈ నెల 27న వరంగల్ లో జరగనున్న వేడుకలకు సంబందించిన వాల్ పోస్టర్లు మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...16 నెలల నుంచికాంగ్రెస్ వచ్చింది కరువు వచ్చింది.. కాంగ్రెస్ వచ్చింది నీళ్లు బంద్ అయినాయి...కాంగ్రెస్ వచ్చింది కరెంటు పోయింది..కాంగ్రెస్ వచ్చింది రియల్ ఎస్టేట్ మొత్తం కుప్పకూలిపోయిందదాంటూ ఏద్దెవా చేశారు.కేసిఆర్ అంటేనే అభివృద్ధి, సంక్షేమం అని ప్రజలు కాంగ్రెస్, మాయమాటలను నమ్మి మోసపోయామని ఇప్పుడు మళ్ళీ కెసిఆర్, కేటీఆరే కావాలంటున్నారని, ఈనెల 27న వరంగల్ బీఆర్ఎస్ పార్టీ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో మాజీ



కార్పొరేటర్లు కొల్తూరి మహేష్,దొంతిరి హరిశంకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకుల లేతాకుల రఘుపతి రెడ్డి,బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి,బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి,మనోరంజన్ రెడ్డి,జావీద్ ఖాన్,ప్రభు,ఆంజనేయులు,బాలరాజు, వెంకట్,యాసారం మహేష్,జోగిరెడ్డి,శంకర్, రాజశేఖర్, సతీష్, మల్లం వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద భరితంగా కృష్ణా నది తీరం
## ఇసుక తవ్వకాలతో నది లోతుల్లో భారీ మార్పులు
## హెచ్చరిక బోర్డులు లేక మునిగి పోతున్న యువత



రేపల్లె ( జనం రిపోర్టర్ ) : కృష్ణా నది తీరం ప్రమాద భరితంగా మారింది. అక్రమ ఇసుక తవ్వకాలతో నది లోతుల్లో భారీ మార్పులు చోటు చేసుకోవటంతో ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారు. మండలంలోని పెనుమూడి గ్రామంలో కృష్ణానది పరివాహక ప్రాంతంలో యువత నదీస్నానాలకు దిగి మృత్యువాత పడుతున్నారు. గతంలో వినాయక నిమజ్జన సమయంలో పట్టణానికి చెందిన ఇద్దరు యువకులు నదిలో పడి మరణించగా గురువారం ఇద్దరు యువకులు నదిలో మునిగి ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రాంతంలో సముద్రపు ఆటు పోట్లు ఉండటంతో నది ప్రవాహం ఎప్పుడూ ఎలా మారుతుందో తెలియని పరిస్థితులు ఉన్నాయి. లోతుల్లో మార్పులు, సరైన హెచ్చరికల బోర్డులు లేకపోవడం వంటి కారణాలతో ప్రమాదాలు జరుగుతున్నాయి. నది తీర ప్రాంతాలకు తరచూ యువతకు పిక్నిక్ లకు, ఈత సరదాల కోసం వస్తుంటారు. ఇలాంటి ఆహ్లాద ప్రదేశాలు ఇటీవల కాలంలో మృత్యు వేదికలుగా మారడంతో సమీప ప్రాంత ప్రజలు, బాధిత కుటుంబాలు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. మరో ప్రక్క అక్రమంగా జరుగుతున్న ఇసుక తవ్వకాలతో ఏర్పడుతున్న భారీ గుంతల వలన ప్రమాదాలు జరుగుతున్నాయి. నది అడుగున ఉన్న భారీ గుంత లోతును అంచనా వేయలేక నదిలో ఈత కొట్టే యువత నీటి అడుగున ఉన్న ఆ గుంతల్లోకి ఆకస్మాత్తుగా లాగబడుతున్నారు. నది లోతు సాధారణంగా 4 నుండి 6 అడుగులుండగా, ఇసుక తవ్వకాలకు డ్రెజ్జర్లు ఉపయోగించిన ప్రాంతాల్లో 15 నుండి 20 అడుగులకు పైగా ఉంటోంది. ఈతకు దిగిన వ్యక్తులకు గుంతలు కనిపించవు దీంతో ఒక అడుగు వేయగానే నేరుగా 15 అడుగుల లోతులోకి జారిపోతున్నారు. నీటి ప్రవా ఉధృతి వల్ల బయటకు రావడం అసాధ్యంగా మారి మృత్యువాత పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి లోతు ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. నది తీర ప్రాంతాల్లో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా అధికారులు ప్రత్యేక కార్యక్రమాలను రూపొందించి అవగాహన కల్పించాలి. అక్రమ ఇసుక తవ్వకాలను నియంత్రించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ జారీ !



నార్పల ( జనం రిపోర్టర్ ) : రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన ఆర్డినెన్స్ ని జారీ చేసిన శుభ సందర్భంగా మండల కేంద్రంలో గల పంచాయతీ కార్యాలయ ఆవరణంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మార్పీఎస్ నాయకులు పూలమాలలు వేసి సంతోషాన్ని వ్యక్తం చేశారు. 30 సంవత్సరాల ఎమ్మార్పీఎస్ దండోరా ఉద్యమంలో మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే ఈరోజు ఎస్సీ వర్గీకరణ సాధించుకున్నామని ఎమ్మార్పీఎస్ శింగనమల ఇంచార్జ్ రంగాపురం పుల్లప్ప తెలిపారు. ఎస్సీ వర్గీకరణలో గత 30 సంవత్సరాల ఎమ్మార్పీఎస్ దండోరా ఉద్యమం పోరాటం లో ఎంతోమంది మాదిగల అమరవీరుల ప్రాణ త్యాగాలు, కుటుంబాలు వదిలి జాతి కోసం ఉద్యమాలు చేసి జైలుకు వెళ్లి త్యాగాలు చేసారని తెలిపారు. ప్రతి ఎమ్మార్పీఎస్ ఉద్యమ కార్యకర్త కష్టం వృధా కాలేదని, ఎస్సీ వర్గీకరణను ఆమోదించి ఆర్డినెన్స్ అనే జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నార్పల మండలం రిజర్వేషన్ పోరాట సమితి, ఎమ్మార్పీఎస్ శింగనమల ఇన్చార్జి రంగాపురం పుల్లప్ప, రాజగోపాల, కేశేపల్లి ఆదెప్ప, వేణుగోపాల,లక్ష్మీనారాయణ, ప్రసాదు, రమణయ్య, లక్ష్మీనారాయణ, రాజు, సూర్యనారాయణ,గోపాల, ధన, బయన్న, కుల్లాయప్ప, నారాయణ, దళితులు పాల్గొన్నారు.

## ప్రతి పేద కుటుంబం సంతోషంగా ఉండటమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం....-ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్...



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 18. పాలకుర్తి మండలం జయ్యారం గ్రామంలో పేద కుటుంబ సభ్యులతో కలిసి సహాపంక్తి భోజనం చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్.ఈ సందర్భంగా రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్ రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఐటి శాఖ మంత్రి దుద్ధిల్ల శ్రీధర్ బాబు నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకం లబ్దిదారుని ఇంట్లో మధ్యాహన భోజనం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, గృహజ్యోతి పథకం ద్వారా నిరుపేదల ప్రజలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు భరోసా ద్వారా రైతులకు12వేల పెట్టుబడి సహాయం, రైతులకు 2 లక్షల రుణమాఫీ, ప్రజా ప్రభుత్వ తొలి ఏడాదిలోనే 50 వేలకు పైన ప్రభుత్వ ఉద్యోగాలు, ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా పేదల ఇంటి నిర్మాణానికి 5 లక్షల ఆర్థిక సహాయం, తెలంగాణ రైతంగానికి రక్షణ కవచంగా భూభారతి పథకం, పేద,మధ్యతరగతి ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యంగా 10 లక్షల ఆరోగ్యశ్రీ పథకం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఎస్సి వర్గీకరణకు. బడుగు బలహీన వర్గాల భావితరాల భవిష్యత్తు కోసం బిసిలకు42% రిజర్వేషన్ ,నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనకోసం రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా 5 లక్షల వరకు ఆర్థిక సహాయం ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందన్నారు.బిజెపి,బిఆర్ఎస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక, జిర్ణించుకోలేక ప్రజను ప్రక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్, మండల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధ్యక్షులు, తదితరులు ఉన్నారు.

## గింజ కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నాం.... వడ్ల కొనుగోలులో పకడ్బంది చర్యలు...

### ప్రజా ప్రభుత్వంలో చివరి ఆయకట్టు వరకు సాగు నీరందించాం...

### -రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ...



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం: పాలకుర్తి మండలంలోని బసంత్ నగర్, పాలకుర్తి, గుంటూరు పల్లి, ఎల్కలపల్లి, కొత్తపల్లి, రామారావుపల్లి, తక్కలపల్లి, పుట్నూర్, గుడిపల్లి, జయారం, కుక్కలగూడూరు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ఏం.ఎస్ రాజ్ ఠాకూర్ శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులకు మద్దతు ధర కల్పిస్తూ, దళారులు లేకుండా ప్రభుత్వ ఆధ్వర్యంలోనే కొనుగోలు ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు మద్దతు ధర లభించడంతో పాటు సకాలంలో చెల్లింపులు చేయబడతాయని ఎమ్మెల్యే వివరించారు.రైతులు ఎటువంటి మధ్యవర్తులు, దళారులు లేకుండా నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తమ ధాన్యాన్ని విక్రయించవచ్చని సూచించారు. ప్రతి రైతుకు పూర్తి సమాచారం అందించేందుకు స్థానిక అధికారులు, గ్రామ వాలంటీర్లు సమన్వయంగా పనిచేస్తున్నారని తెలిపారు.నేను ఎమ్మెల్యే అయినా తరువాత మూడు సీజన్లు గింజ కటింగ్ లేకుండా రైతులు వారి ధాన్యం కొనడం జరిగింది,ఈ నాలుగో పసలకు కూడా గింజ కటింగ్ ఉండదని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు రైతులు వారి ధాన్యము నుంచి



క్వింటాలను 10నుంచి, 15 కిలోల వరకు కొత్తబెట్టి రైతన్నను ఇబ్బందికి గురి చేశారని అన్నారు, ఈ నియోజకవర్గం ఈ వేసంగి లో కూడా మన ప్రజా ప్రభుత్వం సహకారంతో ప్రతి పంటకు సాగు నీరు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రభుత్వ అధికారులు, రైతు సమితి సభ్యులు, ప్రజాప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం లో భాగంగా 25వ డివిజన్ కెసిఆర్ కాలనీ, చంద్రబాబు కాలనీ, మహిళ సమాఖ్య సమావేశం...



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 18. రామగుండం శాసనసభ్యులు రాజఠాకూర్ మక్కాన్సింగ్ ఆదేశాల మేరకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం లో భాగంగా 25వ. డివిజన్ కెసిఆర్ కాలనీ, చంద్రబాబు కాలనీ, మహిళ సమాఖ్య సమావేశం జరిగింది. ఈ సమావేశం లో దాసరి సంబమూర్తి మాట్లాడుతూ... 15నెలల కాలములో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన సమక్షమపథకాలు, రామగుండం లో శాసనసభ్యులు చేసిన అభివృద్ధి,ప్రతి ఒక్కరికి తెలియజేస్తూ, ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చేస్తామని తెలియజెప్పడం జరిగింది.ఈ కార్యక్రమం లో సమాఖ్య అధ్యక్షురాళు ,,ఆర్ పి లు. సభ్యులు, పాల్గొన్నారు.

## ఘనంగా శుభసుక్రవరం ప్రత్యేక ప్రార్థనలు









రేపల్లె. ( జనం రిపోర్టర్ ) : పవిత్రమైన గుడ్ ఫ్రైడే రోజున మన విమోచకుడు యేసు క్రీస్తు సిలువ పలికిన 7 మాటలను ప్రతి ఒక్కరి హృధయాలలో పదిల పర్చు కోవాలని ఏ ఈ ఎల్ సీ చర్చ పాస్టర్ రెవరెండ్ పుట్ట అబ్రహం రేపల్లె ఇవాంజెలికల్ చర్చి, ఐ ఆర్ ఈ ఎఫ్ డైరెక్టర్ బిషప్ డాక్టర్ ఇమ్మానియేల్ రప్ప గుడ్ ఫ్రైడే సందేశంలో తెలియజేశారు ఈ సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని క్రైస్తవ దేవాలయాల్లో గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు ఏసుక్రీస్తు శిలువపై పలికిన ఏడు మాటలను ధ్యానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకటవ మాటగా వీరేమి చేయుచున్నారు వీరి ఎరుగరు కనుక వీరిని క్షమించ తండ్రి అని ఏసుక్రీస్తు పలికారని ఇది క్రీస్తు యొక్క క్షమాగుణానికి నిదర్శనం అన్నారు రెండో మాటగా సిలువపై వేలాడుతున్న దొంగ ఏసుక్రీస్తు దేవుడని గుర్తురికి క్రీస్తుతో మీ రాజ్యం వచ్చినప్పుడు నన్ను జ్ఞాపకం చేసుకో అని కోరడంతో ఏసుక్రీస్తు దొంగతో నేడు నీవు నాతో కూడా పరదైసులో ఉందని తెలిపి దొంగను రక్షించారని తెలియజేశారు మూడో మాటగా అమ్మ ఇదిగో నీ కుమారుడు ఇదిగో నీ తల్లిని కలిపి తల్లి కుమారులకున్న సంబంధాన్ని తెలియజేసి అన్నారు నాలుగో మాటగా యెహోవా దేవునితో నా దేవా నా దేవా నన్నేలా చేయి ఏడనాడితివి అని పలికారున్నారు ఐదో మాటగా దప్పికొనుచున్నాను అని పలికారని తెలిపారు ప్రజలందరికీ జీవజలం ఇచ్చేందుకు ఏసుక్రీస్తు శిలువపై దప్పికొనుచున్నాను అని పాలికారని వారు తెలియజేశారు. ఆరో మాటగా సమాప్తమైనది అని పలికారని ఏసుక్రీస్తు ఈ లోకంలోకి వచ్చిన తర్వాత యెహోవా దేవుడు ఆజ్ఞానుసారం ఈ లోకంలో జన్మించి పాపపరిహారార్థం తన రక్తాన్ని చిందించి సర్వ మానవాళి పాపాలు పరిహారార్థం సిలువపై వేదలాడుతూ సమాప్తమైనది అని పలికారన్నారు ఏడవ మాటగా తండ్రి నీ చేతికి నా ఆత్మను అప్పగించుకొనుచున్నాను అని పలికి సిలువపై ఏసుక్రీస్తు మరణించారని వారు తెలియజేశారు యేసుక్రీస్తు మరణాన్ని క్రైస్తవులంతా తమకోసం ప్రాణాలర్పించిన రోజులు క్రైస్తవులు శుభ శుక్రవారం గా జరుపుకుంటారన్నారు ఏసుక్రీస్తు శిలువపై మరణించిన తర్వాత దేశమంతా చీకట్లు కన్నాయని ఆయన మరణానంతరం దేవాలయంలో ఉన్న కేరళలో చినిగిపోయాయని వారు తెలియజేశారు . క్రైస్తవులు గత 40 రోజులుగా ఉపవాస ప్రార్థనలు శనివారంతో ముగియ నన్నాయని అన్నారు ఈ ప్రత్యేక ప్రార్థనలలో చర్చి డెలికెట్ లు జి ప్రశాంత్ కుమార్ సిహెచ్ శంభోస్ సంఘ పెద్దలు పి రమేష్ జి ఆనంద్ బాబు కే డానియల్ ట్రెజరర్ సరిగా అజయ్ . జాషువా రెబ్బా ,జాన్ పాల్ రె బ్బా దీవెన రిబ్బా సంగతులు పాల్గొన్నారు.

## పాలకుర్తి మండలంలోని ఉపాధి హామీ కూలీలతో ప్రత్యేక సమావేశం....-మనాలి ఠాకూర్...



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 18. పాలకుర్తి మండలంలోని ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, వారి జీవన ప్రమాణాల అభివృద్ధి కోసం ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించిన రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మనాలి ఠాకూర్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి



నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులు, కూలీలు, మహిళలు, యువత తదితర విభాగాల అభివృద్ధికి అనేక మార్గదర్శక కార్యక్రమాలు అమలు చేస్తోందని గుర్తు చేశారు. ఉపాధి హామీ కూలీలకు వేతనాల పెంపు, పని రోజులు పెంపు వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని వివరించారు. మనాలి ఠాకూర్ ఉపాధి హామీ కూలీలకు అందుబాటులో ఉన్న పథకాల వివరాలు వెల్లడించారు. ముఖ్యంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఆరోగ్యబీమా, రైతు బంధు, రైతు భరోసా, మహిళల ఆర్థిక స్వయం సహాయ సమితులకు మంజూరైన రుణ సబ్సిడీలు వంటి పథకాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు.కూలీలతో నేరుగా మమేకమై వారి సమస్యలు విని, త్వరితగతిన పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలు మరింత లబ్ధి పొందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని వారు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధి హామీ కూలీలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం కలిసిన వారందరూ మనాలి ఠాకూర్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) ని కలిసిన ఎస్సీ రిజర్వేషన్ సమితి పెద్దపల్లి జిల్లా శాఖ...





రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 18. తెలంగాణ రాష్ట్ర శ్రీ శిశు సంక్షేమం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూర్య ( సీతక్క) ని మర్యాదపూర్వకంగా ములుగు క్యాంప్ కార్యాలయంలో ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు భూసిపాక సంతోష్ మహారాజ్ కలవడం జరిగింది. పెద్దపెల్లి జిల్లాలో ఎస్సిఆర్పిఎస్ చేస్తున్నటువంటి కార్యక్రమాల గురించి ఎంపీ దృష్టికి తీసుకెళ్లి, సంఘానికి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉండాలని మంత్రివర్యులు ని కోరడం జరిగింది. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ... ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి సంస్థను అభినందిస్తున్నాను, రాబోయే రోజుల్లో దళితుల అభ్యున్నతి కోసం దళితుల అభివృద్ధి కోసం, దళిత హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేయాలని, దళితుల సమస్యల పైన పోరాడుతూ, ఎస్ఆర్పిఎస్ సంస్థ మరింత బలోపేతం కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా సభ్యులను అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో , ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి పెద్దపెల్లి జిల్లా ఉపాధ్యక్షులు గొర్రె రాజు, అశోక్, కిరణ్, భాస్కర్, సురేష్, అంజయ్య, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## శివ సాయి కంపనీ అభివృద్ధిపై సమీక్ష...



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 18. శివ సాయి మల్టీప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ వార్షిక సమావేశం గోదావరిఖని పట్టణంలోని మార్కండేయ కాలనీలో శుక్రవారం నాడు సంస్థ డైరెక్టర్ నాగుల కమల ఆధ్వర్యంలో కంపెనీ అభివృద్ధిపై సమీక్ష సమావేశం జరిగింది.ఈ సందర్భంగా సంస్థలో పనిచేస్తున్న పలువురు సీనియర్ లు పాల్గొనగా సంస్థ పనితీరు, వ్యాపార అభివృద్ధి, సందేహాలు తదితర విషయాలను అడిగి తెలుసుకొన్నారు. భవిష్యత్తులో కంపెనీ ప్రాచుర్యం, వ్యాపార అభివృద్ధి, గుర్తింపు ఎలా పొందాలో సంస్థలో పనిచేస్తున్న ఇబ్బందికి తగిన సలహాలు, సూచనలు చేశారు.ఈ సమావేశంలో ఆర్ఎస్ బండారి సరిత, దొంత కనక లక్ష్మి, ఏఆర్ఎస్ సరిత, ఎస్డిఎస్ పెరుగండ స్వాతి, కార్యాలయ సిబ్బంది, అకౌంటెంట్స్ దివ్య, కిరణ్, బోయిన శ్రీలత, ఆడెపు సంధ్య తదితరులు పాల్గొన్నారు.




## విజయనగరం జిల్లా :




కొత్తవలస ( జనం రిపోర్టర్ ) : ఎన్జీవో కార్యాలయంలోఉద్యోగులు సమస్యలు పరిష్కరించాలి.ఎన్జీవో కార్యాలయంలో ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని అంశం పైన, ఈరోజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన రాష్ట్ర ఎన్. జి. జి. ఓ. ఉపాధ్యక్షులు డి. వి. రమణ : కొత్తవలస మండలం లో కొత్తవలస తాలూకా యూనిట్ సర్వ సభ్య సమావేశం లో తాలూకా అధ్యక్షులు జె. వి. ప్రసాద్. అధ్యక్షతన జరిగిన మీటింగ్ లో ముఖ్య అతిధి గా రాష్ట్ర ఎన్. జి. ఓ. ఉపాధ్యక్షులు పాల్గొన్నారు. రమణ మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న వివిధ కేటగిరి ఉద్యోగులు రీ డెప్లాయ్ మెంట్ రద్దు చేయాలనీ., ఇప్పుడు పని చేస్తున్న సీనియర్ ఎ. ఎన్. ఏమ్స్ కి కౌన్సిలింగ్ నిర్వహించి ఖాళీ లను భర్తీ చేసి, సచివాలయం హెల్త్ సెక్రటరీ లు గ్రేడ్ -11 ఏ. ఎన్ ఏమ్స్. గా ప్రామోషన్స్ లిస్ట్ జిల్లాలు వారీగా తయారు చేయాలనీ డిమాండ్ చేసారు. హెల్త్ అసిస్టెంట్స్ రీడెప్లాయిమెంట్ రద్దు చేసి ఆరోగ్య ఉపకేంద్రాలు వారీగా ఖాళీలను భర్తీ చేయాలనీ, ఉమ్మడి జిల్లాలో రీ డెప్లాయిమెంట్ చేస్తే పిల్లలు చదువులు, ఫ్యామిలీ ఒక దగ్గర,వీరు ఒక దగ్గర పనిచేయాల్సి వస్తుందని, అందరికి 55 సంవత్సరాలు పైబడి బీపీ లు, షుగర్ తో బాధ పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. పి. ఆర్. సి. కమిషన్ చైర్మన్ ని నియమించాలని, ముందుగా ఐ. ఆర్. ప్రకటించాలని కోరారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం ఉద్యగుల బకాయిలు 6200 కోట్లు విడుదల చేసిందని కృతజ్ఞతలు తెలిపారు. పంచాయతీ సెక్రటరీ లో జీతాలు వ్యత్యాసలు సరి చేయాలనీ, ఐ. సి. డి. ఎస్. ఉద్యోగులు కి ఎఫ్. టి. ఏ. లు ఇంప్లిమెంట్ చేయాలనీ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో తాలూకా సెక్రటరీ శ్రీను, ట్రీసురెర్ కృష్ణరావు. భాగ్యలక్ష్మి, స్వర్ణ లత, ఈశ్వరరావు, కళావతి, సూర్యారావు, సత్యారావు వెంకట రమణ శంకరరావు లు పాల్గొన్నారు.

## రామగుండం కార్పోరేషన్ లో పని చేస్తున్న రిక్షా కార్మికులకు మ్యాచింగ్ గ్రాంట్ నుంచి జీతాలు చెల్లించాలి.....

### జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన మద్దెల దినేష్....



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 18. రామగుండం మున్సిపల్ కార్పోరేషన్లో ర్యాగ్ పిక్కర్స్ కార్మికులుగా 101 రిక్షాలకు కు చెందిన 202 మంది కార్మికులు ర్యాగ్ పిక్కర్స్ గా 2002 సంవత్సరం నుంచి విధులు నిర్వహిస్తున్నారని, వారికి మ్యాచింగ్ గ్రాంట్ నుంచి జీతాలు చెల్లించాలని కోరుతూ.. జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ ఒక ప్రకటన లో పేర్కొన్నారు. చెత్త రాహిత్య మున్సిపాలిటిగా తీర్చిదిద్దే వీరు ఇంటింటి ఆతిథ్యాన్ని తీసుకుంటూ మున్సిపల్ వారు ఇచ్చే మ్యాచింగ్ గ్రాంట్ పైన అతి తక్కువ వేతనాలతో జీవిస్తున్న బడుగు, బలహీన వర్గాలకు చెందిన రిక్షా, ట్రాలీ, ర్యాగ్ పిక్కర్స్ కార్మికులు అతి తక్కువ వేతనాలతో తమ కుటుంబాలను పోషించుకోలేక అనేక ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని ఆయన అన్నారు. వారికి ఎలాంటి రక్షణ పరికరాలు ఇవ్వక అనారోగ్యాలకు గురై మంచాన పడిన కార్మికులు ఎందరో ఉన్నారని, ఐనా దీర్ఘకాలికంగా నెలకొని ఉన్న వారి సమస్యలను తమరి ద్వారా పరిష్కంచాలని, సంబంధిత మున్సిపల్ అధికారులకు తెలిపిన నేటి వరకు వారి సమస్యలను పరిష్కారం కానందున తమరి దృష్టికి తీసుకవస్తున్నామని ఆయన పేర్కొన్నారు.అదేవిధంగా గతంలో మాదిరిగా అనగా 2004 లో మున్సిపల్ అధికారుల నుండి నోడల్ ఆఫీసర్లను నియమించి ర్యాగ్ పిక్కర్స్ కు కార్మికుల యూనియన్ తరుపున నాయకులను, కార్మికులను నెలకు ఒక సారి జరిగే సమావేశాలు ఉండేవని, వారి జీత భత్యాల సమస్య, పని విధానాలపైన, ఆరోగ్య సమస్యలపైన చర్చలు జరిగేవని, సమస్య పరిష్కారం అయ్యదని ఆయన అన్నారు. గతంలో ఉన్న విధానాన్ని కొనసాగించాలని ఆయన కోరారు. అదే విధంగా ర్యాగ్ పిక్కర్స్ కార్మికుల నుండి 70 మంది కార్మికులను సీనియార్టి ప్రకారముగా ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు కార్మికులుగా తీసుకున్నారు. మిగతా 130 మందిని కూడా ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు కార్మికులుగా నియమించి వారికి ఉద్యోగ భద్రత కల్పించగలరని, అదే విధంగా వారికి రావలసిన సంక్షేమ పథకాలను ఇప్పించగలరని ఆయన కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమానికి ఏఐటియుసి కాంట్రాక్టు కార్మిక సంఘం నాయకులు ఎం.ఏ.గౌస్ వారికి మద్దతు తెలిపారు.

## ఒడిశాలో నైనీ బొగ్గు బ్లాక్ ప్రారంభం , సింగరేణి చరిత్రలో కొత్త అధ్యాయం..... ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్...



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం: ఏప్రిల్ 18.హైదరాబాద్ సింగరేణి కాలరీస్ కంపెనీ తన 136 ఏళ్ల చరిత్రలో తొలిసారిగా ఇతర రాష్ట్రంలో అడుగుపెట్టింది. ఒడిశా రాష్ట్రం అంగూల్ జిల్లాలో ఉన్న నైనీ బొగ్గు బ్లాకను ఏప్రిల్ 16న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు వర్చువల్గా ప్రారంభించగా, సింగరేణి సి ఎం డి బలరాం నాయక్ , డైరెక్టర్లు స్వయంగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇది సంస్థకు చారిత్రాత్మక ఘట్టంగా నిలిచిందని తెలిపారు.ఈ సందర్భంగా హైదరాబాద్లోని సింగరేణి భవన్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో పాల్గొన్న ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ బి.జనక్ ప్రసాద్ , దీనికోసం ఎంతో కృషి చేసిన సిఎండి బలరాం నాయక్ ని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.తొమ్మిదేళ్ల నిరీక్షణకు నెరవ్వెన కల..2016లో కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ సింగరేణికి కేటాయించిన ఈ గనికి అనుమతులు, భూ సమస్యలు, పర్యావరణ క్లియరెన్సులు లాంటి కారణాలతో తవ్వకాలు ఆలస్యం అయ్యాయి. అయితే తాజాగా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ల సమర్థ నేతృత్వంలో, సీఎండీ బలరాం నాయక్ ప్రతిష్టాత్మక కృషితో కేంద్రం, ఒడిశా ప్రభుత్వాలతో సమన్వయం సాధించగలిగారని అన్నారు.భవిష్యత్తు లక్ష్యం...అక్కడ వీలైనంత త్వరగా 800%ఇ%2 థర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో పాటు, బొగ్గు గనులకు మాత్రమే పరిమితం కాకుండా మినరల్ మైన్స్ వంటి ఇతర రాష్ట్రాలలో విస్తరించాలని సింగరేణి సంస్థ ప్రణాళిక రూపొందించుకుంది. బలరాం సీఎండీ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఉత్పత్తి సామర్థ్యంతో పాటు కార్మిక సంక్షేమం మరింత మెరుగైందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జి ఎం కోఆర్డినేషన్ శుభాని ,జి ఎం మార్కెటింగ్ రాజశేఖర్ , అడ్మిన్ భాస్కర్ తో పాటు పలువురు అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## మాజీ ముఖ్యమంత్రిని కలిసిన బండి రజని కుమార్



హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలోతెలంగాణ స్వరాష్ట్ర సాధకుడు,తొలి ముఖ్యమంత్రివర్యులు, బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ ని నేడు ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్న హసన్ పర్తి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డా. బండి రజిని కుమార్ 2001లో పార్టీ ఆవిర్భావం తరువాత హసన్ పర్తి మండలం బైరాన్ పల్లి గ్రామశాఖ అధ్యక్షుడిగా కేసిఆర్ సారథ్యంలో గులాబీ జెండాతో మొదలైన తన ప్రయాణం నేడు పార్టీ రజతోత్సవ వేళ హసన్ పర్తి మండల పార్టీ అధ్యక్షునిగా కేసిఆర్ నాయకత్వంలో ముందుకు సాగుతున్న నేపథ్యాన్ని కేసిఆర్ కి వివరించడం జరిగింది పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందని కేసిఆర్ హామీ ఇచ్చారు

## ఎమ్మెల్యే ప్రతిష్టను దెబ్బతీసేందుకే తప్పుడు ఆరోపణలు



ఆత్మకూర్ వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ప్రతిష్టను ఎలాగైనా దెబ్బ తీయాలని, మంత్రి పదవి రాకుండా చేయాలని, కొంతమంది బిజెపి, బిఆర్ఎస్ నాయకులు ముదిరాజ్ సామాజిక వర్గం ఎమ్మెల్యే పై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షులు




పరమేష్, జిల్లా కమిటీ సభ్యులు మొగిలి గంగాధర్ గౌడ్, రెహమతుల్లా, తులసి రాజు యాదవ్, నల్లగొండ శ్రీనివాసులు, మని వర్ధన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ముదిరాజ్ సామాజిక వర్గం మక్తల్ నుండి ఓ ఉత్తరం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవ్వడం పై మండిపడ్డారు. ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇవ్వకపోతే ముదిరాజ్ సామాజిక వర్గం నుండి రెడ్లను తరిమికొడతామనే పదాలను అందులో వాడడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇలాంటి చీప్ ట్రిక్స్ టిఆర్ఎస్ బిజెపి, నాయకులు ఉపయోగిస్తారని ఆరోపించారు. ఇది ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. మక్తల్ పట్టణ ముదిరాజ్ సంఘం బోయ బొట్టు రవి, గణేష్ కుమార్ లపై ఒక లెటర్ విడుదల చేస్తూ ఇలాంటి చర్యలు పాల్పడడం పనికిమాలిన చర్యని ఖండించారు. ఇలాంటి చర్యలకు పాల్పడితే కాంగ్రెస్ పార్టీ నుండి సరైన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఎమ్మెల్యే కు మంత్రి పదవి రాకుండా అడ్డుకునేందుకే ఈ ప్రయత్నాలు చేస్తున్నారని వీరి ప్రయత్నాలు సఫలం కావని అర్థం చేసుకోవాలని హితవు పలికారు. అనంతరం ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వ్యక్తులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై నరేందర్ కు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జూరాల నరసింహ వెంకట నరసింహారావు నాగేశ్వర్ తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థికి వార్షిక ఫీజు చెల్లించిన విద్యా ఫౌండేషన్



చొప్పదండ, ( జనం రిపోర్టర్ ) : తండ్రిని కోల్పోయి,తల్లికి దూరమైపట్టణంలోని గీర్వాణి విద్యాలయంలో చదువుకుంటున్న మారం పెల్లి విశ్వక్ సేన (ఎల్కేజీ) అనే విద్యార్థికి విద్యా ఫౌండేషన్ వారు పాఠశాల చైర్మన్ కొండ గంగయ్య ఆధ్వర్యంలో వార్షిక ఫీజు చెల్లించారు.ఈ సందర్భంలో చైర్మన్ మాట్లాడుతూ....మా పాఠశాలలోని విద్యార్థికి ఇలాంటి సహాయం అందించి, మేమే చదివిస్తామని భరోసా కల్పిస్తున్నందుకు, విద్యా ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని చైర్మన్ అన్నారు.

## భక్తుల సౌకర్యార్థం
## పొంగళ్ళు, స్నానాల గదులకు శంకుస్థాపన






నిజాంపట్నం, ( జనం రిపోర్టర్ ) : మండల కేంద్రమైన నిజాంపట్నంలో గ్రామ దేవత మెగధరమ్మ తల్లి ఉత్సవాలు మే నెల 8వ తేదీ నుండి జూన్ జరుగునున్న నేపథ్యంలో భక్తులు అమ్మవారిని దర్శించుకునే సందర్భంలో వారి సౌకర్యార్థం కోసం పొంగల్ షెడ్లు మరియు స్నానాల గదులు నిర్మాణానికి శుక్రవారం మాజీ మంత్రి మాజీ రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు, ఎంపీపీ మోపిదేవి విజయనిర్మల హరినాథ్ బాబు మెగధరమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో భూపూజ నిర్వహించారు .కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కన్నా శ్రీనివాసరావు దంపతులు, మాజీ జడ్పీటిసి సభ్యులు ప్రసాద వాసుదేవ, మాజీ సొసైటీ ప్రెసిడెంట్ మరకా శ్రీనివాసరావు, బోటు యూనియన్ ప్రెసిడెంట్ మోపిదేవి శ్రీనివాసరావు, పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ మోపిదేవి మార్కండేయులు, ఎంపీటీసీ సభ్యులు నాజర్ ఖాన్, ఆలయ కమిటీ మెంబర్లు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామం మడిపల్లిలో వడ్లు కొనుగోలు కేంద్రం ప్రారంభం




హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : రోజున వర్ధన్నపేట శాసనసభ్యులు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు మడిపల్లి గ్రామంలో ప్రగతి గ్రామ సమైక్య సంఘము ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మార్కెట్ వైస్ చైర్మన్ తంగేళ్లపల్లి తిరుపతి మరియు హసన్ పర్తి కిసాన్ సెల్ అధ్యక్షులు వట్టే శ్రీనివాసరెడ్డి, పిఏఎస్ సి మాజీ చైర్మన్ తోకల లక్ష్మారెడ్డి, ఆత్మకూరు మార్కెట్ డైరెక్టర్ దాడి రాజీవ్ గాంధీ, మడిపల్లి గ్రామ అధ్యక్షులు మాచర్ల మహేందర్, జంపాల రమేష్, జక్కుల రవీందర్, నీలకంఠం సంఘం అధ్యక్షురాలు కందికొండ శిరీష, సిఏ ముంజ స్వరూప, సభ్యులు జంపాల రమాదేవి,ముంజ లాస్య, మరియు ఏపీఎం ప్రభాకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గ్రామ రైతులు పాల్గొన్నారు

## పార్టీ కోసం కష్టపడటమే మా లక్ష్యం : టీడీపీ యువకులు



జనం రిపోర్టర్ మడకశిర: మడకశిర పట్టణంలో మధుగిరి రోడ్డు నందుగల తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయం ప్రారంభించుటకు మంత్రులు అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్ , సత్య కుమార్ యాదవ్, మరియు సవితమ్మ ఎంపీ పార్థసారథి అతిథులుగా విచ్చేశారు. మడకశిర పట్టణంలో కోలాహలంగా ఒక కన్నుల పండుగ అనిపించింది. ముఖ్యంగా మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు నియోజకవర్గ అభివృద్ధికి నాంది పలికారు. గుండుమల తిప్పేస్వామి ప్రజల సంక్షేమానికి పాటుపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మడకశిర నియోజకవర్గం కి ప్రచారం లోచెప్పినటువంటి హామీలను ఒకటి మేరకు ఒకటి తీరుస్తున్నారని ఎమ్మెల్యే రాజు తెలిపినారు.అందులో భాగంగా శుక్రవారం నియోజకవర్గంలో సబ్ స్టేషన్లు మంత్రులు ప్రారంభించారు మరియు శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు మరియు పార్టీ అభివృద్ధి కోసం మరియు అన్నివేళలా పనిచేస్తామని పార్టీ సిద్ధాంతాలను కాపాడుతామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు వైజాగ్ రమేష్ ఐ టి డి పి శ్రీకాంత్ మరియు బుల్లెట్ శంకర, ఐ టి డి పి రవి, డీలర్ రాజు సోదరుడు ప్రకాష్ పాల్గొన్నారు..

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం



ఏలేశ్వరం, ( జనం రిపోర్టర్ ) : సుమారు50 నుంచి60 సంవత్సరాల వయసు గల ఆడమనిషి ఊరు పేరు వివరాలు తెలియకుండా ఉండి గుర్తుపట్టలేనంత విధంగా ఉండి శవం బాగా పాడైపోయి ఉండి. ఎర్రవరం గ్రామ పరిధిలో ఏలేరు కాలువలో బోర్లా పడి ఉండగా గ్రామ వి. ఆర్. ఓ. ఎం. అప్పారావు రిపోర్ట్ ఇవ్వగా ఏలేశ్వరం ఎస్సై రామలింగేశ్వరరావు. కేసు నమోదు చేసి నేర స్థలమునకు చేరుకుని. గుర్తింపు కొరకు మృతదేహాన్ని ప్రత్తిపాడు గవర్నమెంట్ హాస్పిటల్ లో భద్రపరచడమైనదని. ఎస్సై రామలింగేశ్వరరావు. అన్నారు మృతురాలు శరీరంపై. లేత ఆకుపచ్చ రంగు జాకెట్టు. ముదురు ఆకుపచ్చ రంగు చీర ఒంటిపై ఉన్నది.

## : ఏసుక్రీస్తు శిలువ మరణానికి గుర్తు గుడ్ ఫ్రైడే
## ప్రపంచవ్యాప్త పండగ అయిన గుడ్ ఫ్రైడే ని ఏలేశ్వరం
## మండలంలో పలు చర్చిలలో ఘనంగా నిర్వహించారు.



ఏలేశ్వరం, ( జనం రిపోర్టర్ ) : జీసస్ మహాత్యాగానికి గుర్తు గుడ్ ఫ్రైడే దినోత్సవాన్ని ఏలేశ్వరం మండలంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రార్థన మందిరాలలో ఫాదర్స్ మాట్లాడుతూ యేసు క్రీస్తు మానవాళి పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, శత్రువుల పట్ల క్షమ, ఆకాశమంతటి సహనం, అవధులు లేని త్యాగం ఏసుప్రభు యొక్క జీవితం మానవాళికి ఇచ్చిన మహోన్నతమైన సందేశం గా వెల్లడించారు. ఏసుప్రభువు మానవుల పాప పరిహారార్థం సిలువపై మరణిస్తూ ఏడు మాటలను పలికారన్నారు. మొదటి మాటగా తండ్రి వీరు ఏమి చేయుచున్నారు వీరిని క్షమించు రెండో మాటగా నేడు నీవు నాతో కూడా పరదేశివై ఉందువు మూడో మాటగా అమ్మ ఇదిగో నీ కుమారుడు యోహావాను చూసి అదిగో నీ తల్లి నాలుగో మాటగా నా దేవా నా దేవా నన్ను నేల చెయ్యి విడిచితివి ఐదోమాటగా దప్పికొనుచున్నాను ఆరో మాటగా సమాప్తమైనది ఏడవమాటగా తండ్రి నీ చేతికి నా ఆత్మను అప్పగించుకొనుచున్నాను అని పలికి సిలువపై ప్రాణం విడిచినట్లు వారు వెల్లడించారు. మానవులు చేసే పాపాలను ఆయన స్వరక్తంలో కడిగి పరిశుద్ధపరిచి పరలోకములో ఆయనతో పాటు ఆయన నమ్మిన వారిని, ప్రభువును నమ్మిన వారిని పరలోకములో సింహాసనం ఏర్పాటు చేయుటకు లేదా వారి గురించి తన తండ్రికి విజ్ఞాపన చేయుటకు ముందుగా తన శరీరాన్ని భూమిపై వదిలి ఆకాశం లో ఉన్న తన తండ్రి వద్దకు వెళ్లేందుకు ప్రాణ త్యాగం చేశారని ఫాదర్స్ తమ విశ్వాసులకు బోధించారు. క్రైస్తవ సోదరిసోదరులందరికి గుడ్ ఫ్రైడే దినోత్సవ సందర్భంగా మండలంలోని కూటమి నాయకులు కార్యకర్తలు ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## టయోటా కార్స్ గ్రామీణ మహోత్సవం కార్యక్రమాన్ని
## రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన వికారాబాద్ మున్సిపల్
## మాజీ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్..!!




వికారాబాద్ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 18(జనం రిపోర్టర్)టయోటా బ్రాండ్ కు చెందిన కార్లను గ్రామీణ ప్రాంతంలో ఉన్న ప్రజలకు కూడా అందుబాటులోకి తేవాలనే ఆలోచన చేయడం అభినందనీయమని వికారాబాద్ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు. ఈరోజు వికారాబాద్ పట్టణంలోని క్లబ్ ఫంక్షన్ హాల్ ల్లో ఏర్పాటు చేసిన టయోటా కార్స్ గ్రామీణ మహోత్సవంకార్యక్రమాన్ని మంజుల రమేష్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా టయోటా సంస్థ నిర్వాహకులకు అభినందన తెలిపారు. ఈ సందర్భంగా జిఎం చిట్టిబాబు మాట్లాడుతూ.. సిబిల్ స్కోర్ ఎక్కువగా ఉన్నవారు ఒక్క రూపాయి డౌన్ పేమెంట్ చెల్లించి టయోటా వాహనాన్ని సొంతం చేసుకోవచ్చని అన్నారు. 18, 19 తేదీలు రెండు రోజులు అందుబాటు ఉండే ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్ , వికారాబాద్ పట్టణ ప్రముఖులు బస్వరాజ్ , గోవర్ధన్ రెడ్డి , లవ కుమార్ , తస్వర్ అలీ , హాఫీజ్ , జనార్ధన్ రెడ్డి మరియు జబ్బర్ , బషీర్ , టయోటా జీఎమ్ చిట్టిబాబు, మార్కెటింగ్ మేనేజర్ శైలేందర్ తదితరులు పాల్గొన్నారు.




### గాలి వాన బీభత్సం..!
### ప్రధాన రహదారి పై విరిగిపడిన పడ్డ చెట్లు..!
### జేసీబీ సహాయంతో చెట్లను తొలగించిన నవాబుపేట ఎస్సై అరుణ్ కుమార్..!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి:ఏప్రిల్ 18(జనం రిపోటర్) బాబుపేట మండల పరిధిలోనిభారీ వర్షం,తీవ్రంగా వీచిన గాలులతో వికారాబాద్ జిల్లాలో శుక్రవారం రోడ్లపై చెట్లు పడి పోవడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.నవాబ్ పేట్ మండలం మామదాన్ పల్లి,వికారాబాద్ మండలం కొత్తగాడి సమీపంలో చెట్లు విరిగి ప్రధాన రహదారి పై పడ్డాయి.వృక్షాలు కూలిపోవడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది.సమాచారం అందుకున్న నవాబుపేట ఎస్సై అరుణ్ కుమార్ ఘటన స్థలానికి చేరుకొని రోడ్డుపై పడినటువంటి భారీ వృక్షాలను వాహనదారుల,గ్రామస్తుల,జేసీబీ సహాయంతో తొలగించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించారు.ట్రాఫిక్ సమస్యను పరిష్కరించిన ఎస్సై కే.అరుణ్ కుమార్ ని వాహనదారులు గ్రామస్తులు అభినందించారు.

## పెందుర్తిలో చోరీ,, వివరాల్లోకి వెళితే,




పెందుర్తి(జనం రిపోర్టర్) : సమీపంలో జై మాత భవాని ఎంటర్ప్రైజెస్ వర్క్ షాప్ లో తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి సుమారు 30 కేజీల అల్యూమినియం దొంగిలించబడింది, ఉదయం 9 గంటలకు యధావిధిగా షాప్ తెరవగా అందులో పని చేసిన వాళ్లు దీన్ని గుర్తించి యజమానికి తెలియజేయగా, పెందుర్తి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది..

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యం
### ఎరైతులకు దళారులను నమ్మి మోసపోవద్దు
### ఎప్రతి ధాన్యపు గింజ కొంటాం-వారం రోజుల్లో డబ్బులు



చొప్పదండి, ( జనం రిపోర్టర్ ) : రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధరకు అమ్ముకోవాలని దళారులను నమ్మి మోసపోవద్దని నిర్వాహకులు రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని,తాలు తప్ప పేరుతో వారిని ఇబ్బంది పెట్టొద్దని ఎటువంటి కోతలు విధించకుండా కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.శుక్రవారం రోజున మండలంలోని రుక్మాపూర్,కొలిమికుంట, రాగంపేట,ఆర్నకొండ,చొప్పదండి,భూపాలపట్నం,వెదురుగట్ట గ్రామాల్లో ఐకెపి,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....తెలంగాణ ప్రజా ప్రభుత్వం ముమ్మాటికి రైతు పక్షపాత ధోరణిలో పరిపాలన కొనసాగిస్తుందన్నారు.పండించిన పంట చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని,కొనుగోలు చేసిన ధాన్యం డబ్బులను వారం రోజుల్లోనే వారి ఖాతాల్లో జమ చేస్తామన్నారు.ప్రభుత్వం సన్న వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇచ్చి కొనుగోలు చేస్తూ రైతులకు భరోసా కల్పిస్తున్నామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్, కొండగట్టు ఆలయ చైర్మన్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తిప్ప శ్రీనివాస్ రెడ్డి, ప్యాక్స్ సీఈఓ తిరుపతిరెడ్డి,పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, వైస్ చైర్మన్ మునగాల రాజేందర్, పెరుమండ్ల గంగయ్య,ముద్దం తిరుపతి, గుర్రం రాజేందర్ రెడ్డి,గుర్రం రమేష్,కనుమల్ల రాజశేఖర్,పెద్ది రాజేందర్,రాజన్నల తిరుపతి, కూకట్ల రాజేష్,మావురపు రాములు,గుంటి స్వరూప,వ్యవసాయ మార్కెట్ సెక్రటరీ రాజేశ్వరి,సూపర్వైజర్ శ్రవణ్ కుమార్, కార్యాలయ సిబ్బంది మాచర్ల తిరుపతి రంగబాబు,హమాలి అంజయ్య,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా పురుగుమందులు విక్రయిస్తే చర్యలు



రేపల్లె ( జనం రిపోర్టర్ ) : అనుమతులు లేకుండా పురుగుమందుల వ్యాపారం నిర్వహించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ చంద్రశేఖర్ హెచ్చరించారు. మండలంలోని బొబ్బర్లంక గ్రామంలో అనుమతులు లేకుండా పురుగుమందుల విక్రయిస్తున్న షాప్ పై వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి దాడులు నిర్వహించారు. సదరు షాపు యజమాని కాటూరు రామకృష్ణ ఎటువంటి అనుమతులు లేకుండా, ప్రిన్సిపల్ సర్టిఫికెట్స్ లేకుండా పురుగు మందులు అమ్ముచున్నట్లు గుర్తించారు. కాటూరు రామకృష్ణ గతం లో పద్మావతి ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్ పేరు తో షాపు నిర్వహించినట్లు గుర్తించారు. తనిఖీలలో 218.317 లీటర్లు, రూ.4,55,780 రూపాయల విలువ గల పురుగు మందులు మరియు 48.7 లీటర్లు, రూ.1,23,513 రూపాయల విలువ గల బయో స్టిములెన్సును సీజ్ చేసామన్నారు. కాటూరు రామకృష్ణ పై మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు, బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ కోర్టు నందు కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. తనిఖీల లో అగ్రికల్చరల్ ఆఫీసర్ ఆదినారాయణ, డిసిటిఓ రామారావు స్థానిక వ్యవసాయ అధికారులు పాల్గొన్నా గుంటూరు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్ పి ఆదేశాల మేరకు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు మరియు రేపల్లె వ్యవసాయ శాఖ అధికారులు కలిసి రేపల్లె మండలం, బొబ్బర్లంక గ్రామంలోశుక్రవార. అనధికారికంగా, ఎటువంటి అనుమతులు లేకుండా పురుగు మందుల వ్యాపారం నిర్వహిస్తున్న దుకాణం నందు తనిఖీలు నిర్వహించి, సదరు షాపు ఓనర్ కాటూరు రామకృష్ణ ఎటువంటి అనుమతులు లేకుండా, ప్రిన్సిపల్ సర్టిఫికెట్స్ లేకుండా పురుగు మందులు అమ్ముచున్నట్లు గుర్తించారు అదేవిధంగా కాటూరు రామకృష్ణ గతం లో పద్మావతి ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్ పేరు తో షాపు నిర్వహించినట్లు గుర్తించటం జరిగింది.తనిఖీలలో 218.317 లీటర్లు,.4,55,780/- విలువ గల పురుగు మందులు మరియు 48.7 లీటర్లు, %=o%.1,23,513/- విలువ గల బయో ప్రొడక్ట్స్ ను సీజ్ చేసి ఓనర్ కాటూరు రామకృష్ణ పై మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు మరియు బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ కోర్టు నందు కేసులు నమోదు చేయడం జరిగింది.ఈ తనిఖీల లో విజిలెన్స్ ఇన్స్పెక్టర్ కే చంద్రశేఖర్, అగ్రికల్చరల్ ఆఫీసర్ ఆదినారాయణ, డిసిపిఓ రామారావు మరియు స్థానిక వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు...

## యువకుడి పై దాడి



నిజాం పట్నం ( జనం రిపోర్టర్ ) : నిజాంపట్నం మండలంలోని కేసన వారి పాలెం లో యువకుడు పై దాడికొక్కిలిగడ్డ గణేష్,తమ్ముడు నవీన్ కొత్తపాలెం నుంచి నిజాంపట్నం వస్తుండగా దారి మధ్యలో కొంతమంది దుండగులు అడ్డగించి అతని వద్ద ఉన్న బంగారు చైన్ కొంత డబ్బును అపరహించి విచక్షణ రైతంగా తనను గాయపరిచారు , బాధితుడు రేపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా మెరుగైన వైద్యం కోసం తెనాలి ప్రభుత్వ ఆసుపత్రికి పంపించిన వైద్యులుసదరు బాధితుడు 112 కి ఫోన్ చేసి ఫిర్యాదు ఇవ్వగా అడవులు దీవి పోలీస్ స్టేషన్ ప్రస్తుత ఇన్చార్జిగా ఉన్న ఎస్ఐ కందుల తిరుపతిరావు నుంచి ఏ స్పందన లేదు , ముద్దాయిల దగ్గర నుంచి డబ్బులు తీసుకుని తనను కొట్టిన వారిపై కేసు నమోదు చేయలేదని బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు

### తెలుగుదేశం పార్టీ
## సభ్యత్వ నమోదు కార్డులను అందజేసిన ఎంపీ శ్రీ భరత్

మాధవధార: ( జనం రిపోర్టర్ ) : విశాఖ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్డులను ఎంపీ శ్రీ భరత్ చేతుల మీదుగా అందజేశారు. ఇందులో భాగంగా 50వ టిడిపి అధ్యక్షులు,విశాఖ తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ అధికార ప్రతినిధి సనపల వరప్రసాద్ కు టిడిపి సభ్యత నమోదు కార్డును ఎంపీ శ్రీ భరత్ మెడలో వేసి అభినందించారు.పార్టీ కష్ట కాలంలో పార్టీకి అండదండగా ఉంటూ వరప్రసాద్ తన వంతుగా కృషి చేశారని కొనియాడారు. నిరంతరం వార్డులో ప్రజల సంక్షేమం, కార్యకర్తల బాగోగుల కోసం ఎల్లప్పుడూ వరప్రసాద్ కష్టపడే తీరు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు రామరాజ్యం, నాగన్న,బంగారయ్య, చక్రి, శాంతి తదితరులు పాల్గొన్నారు.

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపాదకీయం

# ప్రపంచశాంతికి ట్రంప్ తూట్లు?

(విశ్లేషణ)

డొనాల్డ్ ట్రంప్ మళ్లీ అమెరికా అధ్యక్షుడిగా అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రపంచం ఒక అనూహ్యమైన ఉద్రిక్తతలోకి నెట్టబడింది. ఆయన ఆడంబరమైన ప్రకటనలు, దూకుడైన విధాన ప్రతిపాదనలు, సాంప్రదాయేతర దౌత్యపరమైన చర్యలు ప్రపంచవ్యాప్తంగా తీవ్ర స్పందనలను రేకెత్తించాయి. ఇరాన్‌పై, దాని అణుఆయుధ కార్యక్రమం కారణంగా బాంబుల వర్షం కురిపిస్తామని బెదిరించడం నుండి, రష్యాపై భారీ సుంకాలతో హెచ్చరించడం, గ్రీన్‌లాండ్‌ను అమెరికాలో విలీనం చేయాలని ప్రతిపాదించడం,గాజా వంటి సంఘర్షణ ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా మార్చాలని సూచించడం వరకు- ట్రంప్ రెండవ పదవీకాలం ప్రపంచ స్థిరత్వాన్ని సవాలు చేసే ఉద్విగ్న ప్రకటనలతో ప్రారంభమైంది. ఈ పరిణామాలతో దేశాలు జీర్ణించుకుంటున్న సమయంలో అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ట్రంప్ బెదిరింపులు శత్రుదేశాలకు మాత్రమే పరిమితం కాదు. దీర్ఘకాల స్నేహిత దేశాలు కూడా ఆయన ఆర్థిక ఆగ్రహానికి గురవుతున్నాయి. రష్యాను ఎదుర్కోవడంలో నాటో వ్యూహాత్మక ప్రాముఖ్యత, చైనాకు ప్రతిబంధకంగా భారత్ పాత్రను దృష్టిలో ఉంచుకుంటే ఈ చర్య విశ్లేషకులను ఆశ్చర్యపరిచింది. ఎక్స్‌లోని పోస్టులు ఈ విషయంపై అవిశ్వాసం, ఆందోళనలను ప్రతిబింబిస్తున్నాయి. వినియోగదారులు 'రష్యాతో సరిహద్దు కారణంగా పోలాండ్‌ను లేదా చైనాతో సరిహద్దు కారణంగా భారత్‌ను అమెరికా స్వాధీనం చేసుకుంటుందా? అని ప్రశ్నిస్తున్నారు. ఈ అభిప్రాయాలు ఊహాజనితమైనప్పటికీ ట్రంప్ లావాదేవీ దృక్పథం పట్ల పెరుగుతున్న అసౌకర్యాన్ని సూచిస్తున్నాయి. ట్రంప్ ఎప్పుడు ఏం మాట్లాడతాడో, ఏం చేస్తాడో ఊహకు అందకుండా ఉంది. మంగోలియా గురించి ఇటువంటి చర్చలలో ప్రస్తావన, తక్కువ ప్రాముఖ్యత కలిగినప్పటికీ, ఒకే రకమైన భద్రతా తర్కాన్ని అన్నిటికీ వర్తింపజేయడం అసంగతతను హైలైట్ చేస్తుంది. రష్యా చైనాల మధ్య ఉన్న మంగోలియా తటస్థతను కాపాడుతూ వచ్చింది. అలాగే యుఎస్ జోక్యాన్ని సమర్థించే వ్యూహాత్మక ప్రాముఖ్యత కనపడటం లేదు. అయినప్పటికీ, ట్రంప్ ప్రకటనలు ఇటువంటి ఊహాగానాలకు ఆజ్యం పోస్తున్నాయి. గతం నుండి స్నేహంగా ఉన్న దేశాలతో కూడా విశ్వాసాన్ని క్షీణింపజేస్తూ, ఇతర దేశాలన్నీ ఆయన భౌగోళిక రాజకీయ ఆటలో పపెట్‌గా మారతామని భయపడుతున్నాయి. ఈ బెదిరింపుల తాకిడిలో, ఐక్యరాష్ట్ర సమితి భద్రతా మండలి తన శక్తిని కోల్పోయి, నిశ్శబ్దంగా ఉంది. దానికి ఉన్న ఆర్థిక వనరులను ట్రంప్ కట్ చేశారు. డిసెంబర్ 5, 2024న అట్లాంటిక్ కౌన్సిల్ హెచ్చరించిన ప్రకారం, ట్రంప్ చర్యలు అమెరికా ప్రపంచ నాయకత్వం నుండి వైదొలగడాన్ని సూచించవచ్చు. ఈ ఆందోళన 2025 లో ఆయన విధానాలు వెల్లడవుతున్న కొద్దీ మరింత తీవ్రమైంది. రష్యా, చైనా వీటో అధికారం కలిగిన శాశ్వత సభ్యదేశాలు, ట్రంప్ చర్యలు పాశ్చాత్య ఐక్యతను విచ్ఛిన్నం చేస్తున్నప్పుడు ఆయనను ఖండించడానికి అవి తమ శక్తిని చూపించలేని దీనస్థితికి అవి చేరుకున్నాయి. ఉక్రెయిన్‌కు యుఎస్ సహాయాన్ని నిలిపివేయడాన్ని 'శాంతి వైపు ఒక అడుగు'గా మార్చి 4న 'ది గార్డియన్' లో ప్రశంసించింది. ట్రంప్ నాయకత్వంలో యుఎస్, మరొక వీటో శక్తికలిగిన సభ్యదేశం, స్వీయ-నియంత్రణ చేసుకునే అవకాశం లేదు. ఫ్రాన్స్, యుకెలను నాటోలో అమెరికా సైనిక సహాయంపై ఆధారపడే ఏకైక శాశ్వత సభ్య దేశాలుగా వదిలివేసింది. ఈ స్తబ్దత విమర్శలను రేకెత్తించింది. మార్చి 2న 'ది కన్వర్సేషన్' పేర్కొన్న ప్రకారం, ట్రంప్ ప్రవర్తన ఐక్యరాజ్య సమితి సెక్యూరిటీ కౌన్సిల్ విశ్వసనీయతను అమెరికా క్షీణింపజేస్తోంది. చైనా, భారత్, రష్యా, కెనడా, యూరోపియన్ దేశాలు, ఇరాన్, లెబనాన్, ఉత్తర కొరియా వంటి దేశాలు అమెరికాను ఒంటరిగా చేసి హాని చేయగలవా అనే ప్రశ్న ఆకర్షణీయమైనది? సంక్లిష్టమైనది కూడా! ఈ దేశాలు సమష్టిగా గణనీయమైన ఆర్థిక, సైనిక, దౌత్యపరమైన శక్తిని కలిగి ఉన్నాయి. డిసెంబర్ 5, 2024 ఫైనాన్షియల్ టైమ్స్ ఇంటర్వ్యూలో నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టే పేర్కొన్నట్టు చైనా రష్యా మధ్య పెరుగుతున్న స్నేహ, సమన్వయం, ఇరాన్, ఉత్తర కొరియాతో బలపడి ఒక శక్తివంతమైన బ్లాక్‌ను ఏర్పర్చే అవకాశం ఉంది. చైనాతో ఉద్రిక్తతలు ఉన్నప్పటికీ భారత్ సంప్రదాయేతర సంఘీభావ చరిత్రను కలిగి ఉంది. సుంకాల ఒత్తిడితో యుఎస్ నుండి దూరమవవచ్చు. ట్రంప్ బెదిరింపులతో కలవరపడిన నాటో దేశాలు, మార్చి 4న ది గార్డియన్ ప్రకారం, ఇయు కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయెన్ ఎ 800 బిలియన్ రక్షణ బడ్జెట్‌ను ప్రతిపాదించడంతో స్వాతంత్ర్యం వైపు అడుగులు వేస్తున్నాయి. అయినప్పటికీ, ఐక్యత సాధ్యం కావడం కష్టంగా ఉంది. మార్చి 3న 'టైమ్' సూచించిన ప్రకారం, యుఎస్‌తో సన్నిహిత పొరుగు, ఆర్థిక భాగస్వామిగా ఉన్న కెనడా వ్యాపార స్థిరత్వాన్ని ప్రాధాన్యతగా చేసుకుని వ్యతిరేకతకు నాయకత్వం వహించే అవకాశం లేదు. లెబనాన్, అంతర్గత సంఘర్షణలలో చిక్కుకుని, అమెరికాను సమర్థవంతంగా సవాలు చేసే సామర్థ్యం లేకుండా ఉంది. ఉత్తర కొరియా ఒంటరితనం దాని ప్రభావాన్ని రెచ్చగొట్టడం వరకే పరిమితం చేస్తుంది. ఎక్స్‌లో ట్రెండింగ్ పోస్టులు ఈ విచ్ఛిన్నతను గురించి విచారం వ్యక్తం చేస్తున్నాయి. ఒక వినియోగదారు 'అమెరికాను ఓడించడానికి వారు ఏమీ చేయలేరా?' అని ప్రశ్నించారు. వాస్తవం ఏమిటంటే యుఎస్ డాలర్, మార్కెట్‌లపై ఆర్థికంగా ఆధారపడటం అమెరికాను ఒంటరిగా చేయడం కోసం ఏకీకృత ప్రయత్నాన్ని సంక్లిష్టం చేస్తుంది. ఫిబ్రవరి 21న ఫోర్బ్ విశ్లేషణ ప్రకారం, ట్రంప్ సుంకాలు అంతరాయం కలిగించినప్పటికీ ఈ ఆధారపడటాన్ని ఆయన ప్రయోజనం కోసం ఉపయోగించుకుంటున్నాయి. ట్రంప్ వ్యూహం, భయం, ఆర్థిక ఒత్తిడి ద్వారా ప్రపంచాన్ని తన ఇష్టానికి లొంగమని ఒత్తిడి చేయగలదనే నమ్మకంతో అమెరికా ఉంది. ఇరాన్‌పై బాంబు దాడులు, రష్యాపై సుంకాలు, స్నేహిత దేశాలను బెదిరించడం వంటివి అమెరికా లాభం ఇతరులకు నష్టంగా ఉండాలనే శూన్య -సమీకరణ దృక్పథాన్ని ప్రతిబింబిస్తున్నాయి. అయితే ఈ విధానం విఫలమయ్యే ప్రమాదం కూడా ఉంది. ఫిబ్రవరి 28న రెస్పాన్సిబుల్ స్టేట్ క్రాఫ్ట్ ఉక్రెయిన్, యూరప్‌ను దూరం చేయడం రష్యాకు వ్యతిరేకంగా యుఎస్ స్థానాన్ని బలహీనపరుస్తుందని హెచ్చరించింది.అదే సమయంలో మార్చి 1న న్యూస్‌వీక్ మాజీ యుఎస్ రాయబారి జాన్ బోల్టన్ ట్రంప్ పుతిన్‌తో సమన్వయాన్ని 'సిగ్గుచేటు' గా విమర్శించారు. మార్చి 3న వాషింగ్టన్ పోస్ట్ సుంకాల ఆర్థిక పరిణామాలను హైలైట్ చేసింది. యుఎస్ ఆర్థిక మాంద్యం గురించి భయాలను సూచిస్తూ మార్చి 9 'టైమ్' ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ బలహీనతను తోసిపుచ్చినప్పటికీ, అది ఆయన ప్రభావాన్ని దెబ్బతీసే అవకాశం ఉంది. అంతేకాక, జెలెన్‌స్కీని 'సర్వాధికారి' అని పిలవడం (ఫోర్బ్ ఫిబ్రవరి 21) లేదా యూరోపియన్ నాయకులను అవమానించడం వంటి ట్రంప్ విధానాలు అమెరికా ఎప్పటినుంచో ఆధారపడిన సాఫ్ట్ పవర్‌ను క్షీణింపజేస్తాయి. మార్చి 2న ది కన్వర్సేషన్ హెచ్చరించిన ప్రకారం, ఇది జపాన్, దక్షిణ కొరియా వంటి స్నేహిత దేశాలకు యుఎస్ హామీలు నమ్మదగినవి కావని సంకేతాన్ని ఇస్తున్నది. ఆసియాలో అణు వ్యాప్తిని ప్రేరేపించే అవకాశం ఉంది. అమెరికాను నమ్మకమైన భాగస్వామిగా కాకుండా లావాదేవీ దౌర్జన్యకర్తగా దేశాలు గ్రహిస్తే అవి రష్యా-, చైనా ఆకాంక్షను బలోపేతం చేస్తూ ప్రత్యామ్నాయ సమన్వయాలను వెతకవచ్చు. నిశ్శబ్దంగా ఉండడం ఒక ఎంపిక కాదు. అమెరికాతో సైనిక ఘర్షణ అసంభవమైనది, అవాంఛనీయమైనప్పటికీ, దేశాలు ట్రంప్ బెదిరింపులను సమన్వయ దౌత్యం, ఆర్థిక ప్రతిచర్యల ద్వారా ఎదుర్కోవాలి. ఫిబ్రవరి 28న న్యూస్‌వీక్ నివేదించిన ప్రకారం, ఓవల్ ఆఫీస్ వివాదం తర్వాత యూరోపియన్ నాయకులు జెలెన్‌స్కీకి వెంటనే మద్దతు ప్రకటించడం ఒక ఆదర్శంగా నిలుస్తుంది. పోలాండ్ డొనాల్డ్ ట్రంప్, జర్మనీ ఫ్రెడరిక్ మెర్జ్ ఉక్రెయిన్‌తో ఐక్యతను ప్రతిజ్ఞ చేశారు. ట్రంప్ ఒత్తిడిని ధిక్కరించే సంకల్పాన్ని సూచించారు. సుంకాల బెదిరింపులను ఎదుర్కొంటున్న భారత్, మార్చి 7న బిబిసి న్యూస్ ఊహించిన ప్రకారం, యుకె, యుఎస్ సుంకాల చర్చల మధ్య తన సొంత లెవీలతో ప్రతీకారం తీర్చుకోవచ్చు. ఐక్యరాజ్య సమితి, భద్రతా మండలి అడ్డంకుల్లో ఉన్నప్పటికీ యుఎస్ వీటో అధికారం వర్తించని జనరల్ అసెంబ్లీ ద్వారా చిన్న దేశాల స్వరాన్ని వినిపించగలదు. కెనడా, ఆస్ట్రేలియా, జపాన్, ఇయు వంటి మధ్యస్థ శక్తుల సమాహారం ఉద్రిక్తతను నివారిస్తూ, సార్వభౌమత్వాన్ని నొక్కిచెప్పే సమతుల్య ప్రతిస్పందనను రూపొందించవచ్చు. దీనికి విరుద్ధంగా, నిశ్శబ్దం ట్రంప్‌ను మరింత ముందుకు తీసుకెళ్లేలా ప్రోత్సహిస్తుంది. ఒక విరామ బిందువు వచ్చేవరకు పరిమితులను పరీక్షిస్తుంది. డొనాల్డ్ ట్రంప్ రెండవ పదవీ కాలం అంతర్జాతీయ సంబంధాల పునాదులను సవాలు చేసే బెదిరింపుల తుఫానును విడుదల చేసింది. తెహ్రాన్ నుండి మాస్కో వరకు, గ్రీన్‌లాండ్ నుండి గాజా వరకు ఆయన మాటలు, చర్యలు యుఎస్ విధానంలో సమూలమైన మార్పును సూచిస్తున్నాయి. -ఇది సమష్టి స్థిరత్వంపై ఏకపక్ష లాభాన్ని ప్రాధాన్యతగా చేస్తుంది. అమెరికా శత్రువులు పెరుగుతూ, స్నేహిత దేశాలు సందిగ్ధంలో ఉండగా, ప్రపంచం విభజనలోనూ అనుసంధానంలోనూ ఉంది. ఈ రెచ్చగొట్టే వ్యక్తిని ఎదుర్కోవడానికి దేశాలు ఐక్యమవుతాయా లేక ఉద్రిక్తత తగ్గుతుందనే ఆశతో ఆయన ఆడంబరాన్ని సహిస్తాయా అనేది అనిశ్చితంగా ఉంది.అయితే ఒక విషయం స్పష్టంగా ఉంది. ప్రమాదాలు భారీగా ఉన్నాయి. ఇప్పటికే క్షీణిస్తున్న ప్రపంచ క్రమం ట్రంప్ ఈ ఆటను మరో నాలుగు సంవత్సరాలు నష్టం లేకుండా తట్టుకోలేదు. ఇప్పుడు సమంజసమైన, దృఢమైన ప్రతిస్పందన అవసరం -ప్రకటనలు వినాశనంగా మారక ముందే చర్యలు చేపట్టడం అవసరం.

# ప్రధాని మోదీ నివాసంలో బీజేపీ అగ్రనేతల కీలక భేటీ.. ప్రధాన చర్చ అదేనా?



ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీ భారతీయ జనతా పార్టీ నూతన రథసారథి ఎవరన్న దానిపై త్వరలో స్పష్టత రానుంది. బీజేపీ సంస్థాగత ఎన్నికల నేపథ్యంలో బుధవారం(ఏప్రిల్ 16) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాసంలో కీలక సమావేశం జరిగింది. ప్రధానమంత్రి నాయకత్వంలో జరిగిన ఈ సమావేశంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడి ఎన్నిక గురించి కూడా చర్చ జరిగింది. ఈ సమావేశంలో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, బీజేపీ జాతీయ సంస్థాగత కార్యదర్శి బీఎల్ సంతోష్ పాల్గొన్నారు. ఏప్రిల్ 20 తర్వాత ఎప్పుడైనా జాతీయ అధ్యక్షుడి ఎన్నిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాల సమాచారం. ప్రధాని మోదీ నివాసంలో జరిగిన సమావేశంలో ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ సహా పలు రాష్ట్రాల బీజేపీ రాష్ట్ర అధ్యక్షుల పేర్లపై కూడా చర్చ జరిగినట్లు సమాచారం. రాబోయే 2 నుంచి 3 రోజుల్లో ఆరు రాష్టాల అధ్యక్షుల పేర్లను ప్రకటించే అవకాశం ఉంది. అంటే, ఏప్రిల్ 19 నాటికి బీజేపీ పలు రాష్ట్ర అధ్యక్షుల పేర్లను ప్రకటించే అవకాశం ఉంది. ఇందులో ముందుగా ఉత్తరాది రాష్ట్రాల నుంచి ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల అధ్యక్షులు ప్రకటన తర్వాత దక్షిణాది నుంచి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, పుదుచ్చేరి రాష్ట్రాల అధ్యక్షులను ప్రకటించే అవకాశం ఉంది. అప్పటికి సగానికి పైగా రాష్ట్రాల అధ్యక్షులు ఎన్నిక పూర్తవుతుంది. ఈ నేపథ్యంలోనే ఏప్రిల్ 20 తర్వాత ఎప్పుడైనా బీజేపీ జాతీయ అధ్యక్షుడి ఎన్నిక ప్రకటన ఉండనుంది.

జాతీయ అధ్యక్షుడి ఎన్నిక.. బీజేపీ వ్యూహాలు

భారతీయ జనతా పార్టీకి నూతన జాతీయ అధ్యక్షుడి ఎన్నిక ముందు కీలక రాష్ట్రాల అధ్యక్షులను ప్రకటించాల్సి ఉంది ఉత్తరప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్ సహా పలు రాష్ట్రాల రాష్ట్ర అధ్యక్షుల పేర్లను ప్రకటించనున్నారు. ఇప్పటికే అనేక రాష్ట్రాలకు అధ్యక్షులు ప్రకటించినప్పటికీ సగానికి పైగా రాష్ట్రాల అధ్యక్ష ఎన్నికలు పూర్తయితే తప్ప జాతీయ అధ్యక్షుడి ఎన్నిక సాధ్యం కాదు. సామాజిక సమీకరణాలు, సీనియారిటీ సమర్థత, ఆర్ఎస్ఎస్ అండదండలు ఉండే నేతకు జాతీయ అధ్యక్షుడు అయ్యే అవకాశాలున్నాయి. నూతన అధ్యక్షుడి ఎంపిక పార్టీ సంస్థాగత నిర్మాణానికి కొత్త దిశను ఇవ్వడంతోపాటు రాబోయే శాసనసభ ఎన్నికల వ్యూహంలో కూడా కీలక పాత్ర పోషిస్తుంది. దక్షిణాదిలో ప్రధానంగా తెలంగాణ, కర్ణాటకలో సొంతంగా పాగా వేయాలని చూస్తున్న అధిష్ఠానం ఆచితూచి అధ్యక్ష ఎంపికపై నిర్ణయం తీసుకోనుంది. రాష్ట్ర నాయకత్వం నుంచి వచ్చిన సలహాలు సూచనలు ,రాజకీయ పరిస్థితులు, సామాజిక సమీకరణాల ఆధారంగా రాష్ట్ర అధ్యక్షులు ఎంపిక ప్రక్రియ రెండు మూడు రోజుల్లో పూర్తిచేయనుంది.

పార్టీలో సమూల మార్పులు..!

నూతన జాతీయ అధ్యక్షుడు ఎన్నిక తర్వాత పార్టీలో సంస్థాగత మార్పులు, ఎన్నికల వ్యూహాలపై పెద్ద ప్రభావం చూపవచ్చు. అధ్యక్షుడి ఎన్నిక జనవరిలో జరగాల్సి ఉండగా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కారణంగా వాయిదా పడుతూ వచ్చింది. ఏప్రిల్ సగం గడిచినప్పటికీ ఇంకా ఎన్నిక జరగలేదు. అధ్యక్షుడి ఎంపికలో సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేసే నాయకుడికి ప్రాధాన్యత ఇస్తారని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. నూతన అధ్యక్షుడు వచ్చిన తర్వాత 50 శాతం జాతీయ ప్రధాన కార్యదర్శులను తొలగించే అవకాశం ఉందని సమాచారం. దీంతో పాటు, కొత్త అధ్యక్షుడి బృందంలో యువ నాయకులకు ప్రధాన కార్యదర్శులుగా అవకాశం ఇవ్వవచ్చు. అదే సమయంలో, ప్రభుత్వం నుంచి కొంతమంది నాయకులను పార్టీ సంస్థాగత వ్యవహారాల్లోకి తీసుకునే అవకాశం ఉంది.

తెలంగాణ అధ్యక్షుడు ఎవరు..?

తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం ప్రస్తుతం పలువురు నాయకుల పేర్లు రేసులో ఉన్నాయి. ఈటల రాజేందర్, ధర్మపురి అరవింద్, బండి సంజయ్ కుమార్, రఘునందన్ రావు, రామచంద్రరావు, డీకే అరుణ, మురళీధర్ రావు, పాయల శంకర్, చింతల రామచంద్రా రెడ్డి సహా పలువురి పేర్లు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం జి.కిషన్ రెడ్డి తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా ఉండగా కేంద్ర మంత్రిగా బిజీగా ఉండటం వల్ల రాష్ట్రంలో పార్టీని నడిపించేందుకు కొత్త నాయకుడి అవసరం ఉందని పార్టీ కార్యకర్తలు భావిస్తున్నారు. ఇప్పటికే అధ్యక్షుడి ఎంపికపై బీజేపీ అధిష్ఠానం పరిశీలకులతో అభిప్రాయాలని సేకరించింది. నాయకుల మధ్య అంతర్గత పోటీ, ఫిర్యాదుల వల్ల ఈ ప్రక్రియ ఆలస్యమవుతోంది. అధిష్ఠానం ఒకరిని అధ్యక్షుడిగా నిర్ణయించి మెజారిటీ జిల్లా అధ్యక్షులు చేత నామినేట్ చేయించి నామినేషన్ ప్రక్రియ పూర్తి చేసి అధికారికంగా అధ్యక్షుడు ప్రకటన పూర్తి చేస్తుంది. అధ్యక్ష పదవి ఎంపిక తెలం గాణలో బీజేపీ బలోపేతానికి, రాబోయే ఎన్నికల వ్యూహానికి కీలకం. అధిష్ఠానం ఈ విషయంలో రెండు మూడు రోజుల్లో స్పష్టతనిచ్చే అవకాశం ఉంది.

ముందంజలో ఈటల రాజేందర్..!

బీసీ సామాజికవర్గం.. తెలంగాణాలో పాపులారిటీ.. సహా రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీకి చెక్ పెట్టాలంటే ఈటలరకు అధ్యక్ష బాధ్యతలు ఇవ్వాలని చూస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం రేసులో ఉన్న నేతలు సైతం ఈటల రాజేందర్‌కు అధ్యక్ష బాధ్యతలు ఇస్తే తమకు అభ్యంతరం లేదని అధిష్టానానికి తెలిపినట్లు సమాచారం. ఇప్పటికే అనేక సందర్భాల్లో పక్క పార్టీల నుంచి వచ్చిన వారిని అధ్యక్షులు చేసిన సందర్భాలు ఉన్నాయి. ఇటీవల తమిననాడు అధ్యక్షుడిగా నైనార్ నాగేంద్రన్‌ను అధ్యక్షుడిగా ప్రకటించారు. పక్కన ఉన్న ఏపీలో పురంధేశ్వరి, కన్నా లక్ష్మీ నారాయణలను అధ్యక్ష పీఠం ఎక్కించిన సందర్భాలున్నాయి. ముఖ్యంగా ప్రస్తుత తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి సైతం ఎవరిని అధ్యక్షుడు చేసినా తనకు అభ్యంతరం లేదని చెప్పినట్లు సమాచారం.

ఏపీ బీజేపీ అధ్యక్షుడు ఎవరు..?

ఏపీలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది. కేంద్రంలో మంత్రివర్గంలో స్థానం రాకపోవడంతో ప్రస్తుతం ఉన్న పురంధేశ్వరిని మరోసారి కొనసాగించే అవకాశం ఉంది. పురంధేశ్వరి స్థానంలో అధ్యక్ష బాధ్యతలు చేపట్టేందుకు పలువురు నేతలు రేసులో ఉన్నారు. ఏపీ బీజేపీ ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ మాధవ్, ఎమ్మెల్యేలు పార్ధ సారధి, సుజనా చౌదరి ముందు వరుసలో ఉన్నారు. సామాజిక సమీకరణాలు పార్టీ బలోపేతం లక్ష్యంగా ఏపీ బీజేపీ అధ్యక్ష ఎన్నిక ఉండబోతున్నట్లు తెలుస్తోంది.

# మద్యం ధరలు పెంపు, వీటికి మినహాయింపు - కొత్త రేట్లు..!!



మందుబాబులకు మింగుడు పడని నిర్ణయం. భారీగా మద్యం ధరల పెంపుకు రంగం సిద్దమైంది. అధికారికంగా ప్రకటన మిగిలి ఉంది. కొంత కాలంగా మద్యం ధరల పెంపు కోసం ప్రతిపాదనల పైన ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేదు. తాజాగా మద్యం విక్రయాల్లో కొత్త మార్పులు చేస్తున్నారు. బ్రాండెడ్ మద్యం కోసం ఆహ్వానించిన టెండర్లకు భారీ స్పందన వచ్చింది. టెట్రా ప్యాకెట్ల ద్వారా మద్యం విక్రయాల పైన ప్రతిపాదనలు వచ్చాయి. ఇక, తాజాగా ధరల పెంపులో కొన్నింటిని మినహాయించాలని నిర్ణయించారు. కొత్త ధరలను ఖరారు చేసారు.

ధరల పెంపు

రాష్ట్రంలో లిక్కర్ ధరలు పెంపుకు రంగం సిద్దమైంది. రెండు నెలల క్రితం రాష్ట్రంలో బీర్ల ధరల ను పెంచారు. ఆ సమయంలోనే లిక్కర్ ధరల పెంపుకు ప్రతిపాదనలు వచ్చాయి. ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోలేదు. ప్రస్తుతం లిక్కర్ ధరల పెంపుకు ఆమోదం లభించినట్లు సమాచారం. అధికారికంగా ప్రకటన చేయాల్సి ఉంది. కాగా, ఎక్కువ మంది తాగే చిఫ్ లిక్కర్‌ను ఈ ధరలు పెంపు నుంచి పూర్తిగా మినహాయింపు ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో 2023 - 24లో 3.62 కోట్లు కేసుల లిక్కర్ అమ్మకాలు జరగగా, 2024-25లో రెండు శాతం పెరిగినట్లు తెలిపింది. ప్రస్తుతం పెంపులో భాగంగా రూ 500 మించిన ధరల పైన పది శాతం వరకు పెంపుకు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

కొత్త లెక్కలు

ఎంఆర్పీ ధరను ఆధారంగా ఈ రేట్లు అమల్లోకి రానున్నాయి. మూడు కేటగిరీల్లో మద్యం ధరల పెంపుకు ప్రతిపాదనలు సమర్పించారు. ఏ విధానం అమలు చేస్తే ఎంత మేర ఖజానాకు ఆదాయం పెరుగుతుందనే లెక్కలు వివరించారు. గత ఆర్థిక సంవత్సరంలో 30 వేల కోట్లకు పైగా మద్యం పైనా ఆదాయం వచ్చింది. ఈ ఏడాది మరో రెండు వేల కోట్ల రూపాయాల వరకు అదనంగా పెంచుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇప్పటికే బీర్ల ధరల పైన తీసుకున్న నిర్ణయం కారణంగా ఒక్కో బీరుపై సగటున రూ.20 నుంచి రూ.30 వరకు పెరిగింది. రాష్ట్ర ప్రభుత్వం బీర్ల ధరల పెంపు నిర్ణయం ఐదేళ్ల తర్వాత జరిగింది. ఇక, మద్యం ధరల విషయంలో పొరుగు రాష్ట్రాల్లో అమలు చేస్తున్న విధానాలు.. అక్కడ రేట్ల ఆధారంగా అధికారులు పెంపుదల పైన నివేదిక సమర్పించారు.

భారీగా ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు - శాఖలు, పోస్టులు ఇలా..!!

తాజా ప్రతిపాదనలు

ఇక, టెట్రా ప్యాకెట్ల ద్వారా మద్యం అమ్మకాల పైన ప్రతిపాదనలు సమర్పించారు. కర్ణాటక లో ఈ తరహాలో మద్యం అమ్మకాలు జరుగుతున్నాయని వివరించారు. కొన్ని రాష్ట్రాల్లో ఈ తరహా విధానం అమలు చేయాలని భావించినా.. రాజకీయంగా విమర్శలు రావటంతో అమలు కాలేదు. ఇక, ఈ విధానం ద్వారా తయారీ ఖర్చు కొంత మేర తగ్గి.. వినియోగ దారుడికి మద్యం ధరలు తగ్గుతాయని లెక్కలు వేసారు. ముందుగా మహబూబ్ నగర్ జిల్లాలో ప్రయోగాత్మకంగా అమలు చేసి ఆ తరువాత ఫలితాల ఆధారంగా రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని ప్రతిపాదించారు. ఈ అంశం పైన ఇంకా ప్రభుత్వం ఆమోద ముద్ర వేయలేదు. దీంతో, ఇప్పుడు ధరల విషయంలో ప్రభుత్వం తీసుకునే అధికారిక నిర్ణయం కోసం మందుబాబులు వేచి చూస్తున్నారు.

# ట్రంప్ నెక్స్ట్ టార్గెట్ ఫిక్స్... హైదరాబాద్ కు బ్యాడ్ న్యూస్!



పెరిగేవాడు పెరుగుతూనే ఉంటే.. తరిగేవాడు తరుగుతూనే ఉన్నాడని అంటుంటారు. ఈ సమయంలో నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయని.. పెరిగిన ధరలు పేదలపై పెను ప్రభావం చూపుతున్నాయనే మాటలు నిత్యం వినిపిస్తూనే ఉంటాయి. ఈ సమయంలో చాలా మంది రెగ్యులర్ వాడే డయబటీస్, పెయిన్ కిల్లర్, యాంటీ బయాటిక్స్ మందుల ధరలు పెరగడం పేదలపై పెను ప్రభావం చూపుతుందని అంటున్నారు. / అవును... ఏప్రిల్ 1 నుంచి దేశీయంగా 900 రకాలకు పైగా ఔషదాల ధరలు పెరిగిన సంగతి తెలిసిందే. ఈ విషయాన్ని నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ (ఎన్.పీ.పీ.ఏ) ప్రకటించింది. ఈ క్రమంలో... 2023తో పోలిస్తే 2024 క్యాలెండర్ ఇయర్ లో నమోదైన టోకు ద్రవ్యోల్బణం ఆధారంగా మందుల ధరలు గరిష్టంగా 1.74 శాతం వరకూ పెరిగినట్లు ఎన్.పీ.పీ.ఏ. పేర్కొంది. ఈ ప్రభావం పేదలపై భారీగానే ఉన్నట్లు చెబుతున్నారు. ఉదాహరణకు.. సవరించిన ధరల ప్రకారం యాంటీబయ్యాటిక్ అజిత్రోమైసిన్ 250ఎంజీ ఒక్కో టాబ్లెట్ ధర రూ.11.87, 500ఎంజీ ధర రూ.23.97కు పెరిగింది. డైక్లోఫెనాక్ పెయిన్ కిల్లర్ ధర రూ.2.09, డయాబెటిస్ మెడిసిన్ డపాగ్లిఫోజిన్, మెట్ ఫార్మిన్, గ్లిమొపిరైడ్ కలయిక తాజా ధరల ప్రకారం ఒక టాబ్లెట్ ధర రూ.12.74 అవుతుంది. ఇలా ఒక్కో టాబ్లెట్ ధర కనీసం రూ.1 నుంచి రూ.2 కు పెరగడం అనేది నెలలో రూ.1500 - 2000 వరకూ సామాన్యులపై భారం పడుతుందని చెబుతున్నారు. ఇది ఒక్కో టాబ్లెట్ పరంగా చూసినప్పుడు స్వల్ప భారంగా అనిపించినా.. నెల మొత్తంగా చూసినప్పుడు పేదల ప్రియారిటీలను ప్రభావితం చేసే స్థాయిలోనే పెరుగుదల నమోదైనట్లని చెబుతున్నారు. ప్రధానంగా రెగ్యులర్ గా దీర్ఘకాలికంగా మందులు వాడాల్సినవారు, ఇప్పటికే వాడుతున్నవారిపై ఈ పెరిగిన ధరల ప్రభావం బలంగానే ఉంటుందని అంటున్నారు. ఈ విషయమలో డాక్టర్ ఆఫ్ ఫార్మసీ అసోసియేషన్, ప్రభుత్వం.. పునరాలోచన చేసే అవకాశాలు, సబ్సిడీ ఆలోచనలు చేసే అవకాశంపై ఆసక్తి నెలకొంది. వాస్తవానికి ఆరోగ్యమే మహాభాగ్యం అని అంటారు.. ఇప్పుడు మందులు కొనడమే మహాభాగ్యం అనాల్సిన పరిస్థితి అనే మాటలు వినిపిస్తున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ప్రపంచ దేశాలపై పన్నులతో విరుచుకుపడుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఇప్పటికే పలు రంగాలపై విపరీతంగా టారిఫ్ లు పెంచిన ఆయన.. ఇప్పుడు తాజాగా భారత్ కు మరో షాకిచ్చారు. ఇందులో భాగంగా... భారత్ పై 26 శాతం వరకూ టారిఫ్ విధించారు. దీంతో.. భారత్ నుంచి అమెరికాకు ఎగుమతయ్యే ప్రతీ వస్తువుపైనా ఇప్పటివరకూ ఉన్న టారిఫ్ కు అదనంగా మరో 26% మేర చెల్లించాల్సి ఉంటుందన్నమాట. ఇదే సమయంలో.. ఫార్మాసూటికల్స్ రంగంపై టారిఫ్ విధించనున్నట్లు ట్రంప్ ప్రకటించారు. అమెరికా సొంతంగా డ్రగ్స్, ఇతర మందులు తయారు చేయట్లేదనే విషయాన్ని గుర్తు చేశారు. వాస్తవానికి ఫార్మాసూటికల్స్ రంగంలో అమెరికాకు అధికంగా ఎగుమతులు చేస్తోంది భారత్! ఇందులో భాగంగా... మహారాష్ట్ర, గుజరాత్ లతో పాటు తెలంగాణ రాష్ట్రం నుంచి పెద్ద ఎత్తున ఔషదాలు అగ్రరాజ్యానికి ఎగుమతి అవుతున్నాయి. ఈ విషయంలో హైదరాబాద్ ఫార్మా హబ్ గా ఉంటోంది. ఈ నేపథ్యంలో ట్రంప్ కొత్త టారిఫ్ లు ఏ మేరకు, ఎలాంటి షాక్ ఇవ్వబోతున్నాయనేది ఆసక్తిగా మారింది.

## మస్క్‌తో ప్రధాని మోడీ ఫోన్ భేటీ



న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారం ప్రపంచ కుబేరుడు, టెస్లా, స్పేస్ ఎక్స్ సిఇఒ ఎలాన్ మస్క్‌తో టెలిఫోన్ సంభాషణ జరిపారు. టెక్నాలజీ, సృజన రంగాల్లో భారత్, అమెరికా మధ్య సహకారం పటిష్ఠతలో పరస్పర ఆసక్తిని ఉభయులూ పునరుద్ఘాటించారు. భారతీయ విద్యుత్ వాహన విపణిలో ప్రవేశానికి టెస్లా అవకాశాలను అన్వేషిస్తున్నట్లు భావిస్తున్న సమయంలో ఉభయుల మధ్య టెలిఫోన్ సంభాషణ చోటు చేసుకున్నది. ఈ సంవత్సరం మొదట్లో వాషింగ్టన్ డిసిలో తమ గత సమావేశం నేపథ్యంలో ఉభయులూ విస్తృత శ్రేణి అంశాలపై చర్చించారు. తాము వివిధ అంశాలపై చర్చించినట్లు మస్క్‌తో సంభాషణ అనంతరం ప్రధాని మోడీ 'ఎక్స్' పోస్ట్‌లో తెలియజేశారు. 'ఎలాన్ మస్క్‌తో మాట్లాడాను. ఈ ఏడాది మొదట్లో వాషింగ్టన్ డిసిలో మా భేటీలో ప్రస్తావించిన విషయాలు సహా వివిధ అంశాల గురించి చర్చించాను. టెక్నాలజీ, సృజన రంగాల్లో సహకారానికి గల అపార అవకాశాలను మేము చర్చించాం' అని ఆయన తెలిపారు. 'ఆ రంగాల్లో యుఎస్‌తో మా భాగస్వామ్యాలను ముందుకు తీసుకుపోవడానికి భారత్ నిబద్ధమై ఉంది' అని మోడీ తెలియజేశారు. ప్రధాని మోడీ గత ఫిబ్రవరిలో తన రెండు రోజుల యుఎస్ పర్యటనలో ఎలాన్ మస్క్‌తో భేటీ అయ్యారు. ఆయన తన ముగ్గురు పిల్లలు ఎక్స్, స్ట్రైడర్, అజూరెలతో కలసి మోడీని కలుసుకున్నారు. ఆ సమావేశంలో ప్రధాని మోడీకి మస్క్ ఒక స్టార్‌షిప్ షట్కోణ ఉష్ణకవచ రేకును కానుకగా ఇచ్చారు. రానున్న మాసాల్లో ముంబయి సమీపంలో ఒక రేవుకు కొన్ని వేల కార్లను నౌకారవాణా చేయడం ద్వారా భారతీయ విపణిలోకి ప్రవేశించేందుకు టెస్లా సన్నద్ధం అవుతున్నట్లు సమాచారం. బ్లూమ్‌బెర్ నివేదిక ప్రకారం, ఈ ఏడాది మూడవ త్రైమాసికంలో ముంబయి, ఢిల్లీ, బెంగళూరులలో తమ అమ్మకాలు ప్రారంభించాలని టెస్లా యోచిస్తోంది.

## ఢిల్లీ పాలనకు తమిళనాడు ఎప్పటికీ తలొగ్గదు



చెన్నై : ఢిల్లీ పాలనకు తమిళనాడు ఎప్పటికి తలొగ్గదని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ కేంద్ర ప్రభుత్వానికి స్పష్టం చేశారు. 2026లో తమిళనాడులో తాము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలపై స్టాలిన్ శుక్రవారం ఘాటుగా స్పందించారు. "నేను సవాలు చేస్తున్నాను. ఢిల్లీ పాలనకు లొంగని ప్రత్యేకత తమిళనాడు రాష్ట్రానికి ఉంది. ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా పార్టీలను చీల్చడం, ప్రభుత్వాలను ఏర్పాటు చేయడం వంటి కాషాయ పార్టీ కుట్రలు తమిళనాడులో పనిచేయవు" అని అన్నారు. నీట్ పరీక్షలు, హిందీ విధించడంపై ఇప్పటికే ఆ విషయాన్ని కేంద్రానికి స్పష్టం చేశామని స్టాలిన్ పునరుద్ఘాటించారు. " నీట్ నుండి మా రాష్ట్రానికి మినహాయింపు ఇస్తామని హామీ ఇవ్వగలరా, హిందీని విధించమని హామీ ఇవ్వగలరా అని కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను అడగాలనుకుంటున్నాను. తమిళనాడుకు ప్రత్యేక నిధుల విడుదలను జాబితా చేయగలరా, డీలిమిటేషన్‌తో సీట్లు తగ్గవని హామీ ఇవ్వగలరా. మేము తమిళనాడు ప్రజలను తప్పుదోవ పట్టిస్తుంటే.. మీరు ఎందుకు సరైన సమాధానాలు ఇవ్వలేకపోతున్నారు" అని అమిత్‌షాను నిలదీశారు. కేంద్ర మంత్రి ధర్మేంద్రప్రధాన్ తమిళనాడు ప్రభుత్వాన్ని నిజాయితీ లేనిది అని, రాష్ట్ర ప్రజలను అనాగరికులు అన్నారని, కేంద్రం రాజకీయాలు తమిళనాడును విభజించలేవని స్టాలిన్ అన్నారు.

## జైన్ దేవాలయం కూల్చివేతను ఖండించిన అఖిలేష్



లక్నో : ఇటీవల ముంబైలో జైన్ దేవాలయాన్ని మహారాష్ట్ర ప్రభుత్వం కూల్చివేసింది. ఈ కూల్చివేతను సమాజ్‌వాది పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ ఖండించారు. దేశవ్యాప్తంగా ఉన్న జైన్ సమాజాన్ని బిజెపి ప్రభుత్వాలు లక్ష్యంగా చేసుకుంటున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. 'నేటి కాలంలో దేశంలో మైనారిటీగా ఉండడం ఒక శాపంగా మారుతోంది. బిజెపి ప్రభుత్వాలు వారిని టార్గెట్ చేయడంతో.. ప్రస్తుతం జైన సమాజం అభద్రత, అనిశ్చితిలో ఉంది. ఇది చాలా ఆందోళన కలిగిస్తోంది' అని అఖిలేష్ యాదవ్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. కాగా, ఈ సందర్భంగా ఇటీవల జైన సమాజంపై పెరుగుతున్న దాడుల్ని ఆయన హైలెట్ చేశారు. మధ్యప్రదేశ్ సింగోలి జైన సన్యాసులపై బిజెపి నేతలు దాడి చేసిన ఘటనను అఖిలేష్ ఉటంకించారు. ముంబైలో జైన్ దేవాలయం, వారి పవిత్ర గ్రంథాలు, విగ్రహాలు, మతపరమైన పుస్తకాల్ని బిజెపి నేతలు అవమానిస్తున్నారు అని ఆయన ఆరోపించారు. గుజరాత్ శ్రీ గిర్నార్, శ్రీ సమ్మేద్ శికర్ జీ విషయంలో కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుందని, ఉత్తరప్రదేశ్ బాగ్‌పత్‌లో జైన విగ్రహ ప్రతిష్టనకు బిజెపి నేతలు అడ్డుకున్నారని ఆయన గుర్తుచేశారు. 2022లో మధ్యప్రదేశ్‌లోని నీముచ్‌లో 65 ఏళ్ల భవర్‌లాల్ జైన్ హత్యకు గురయ్యారు అని ఎస్‌పి చీఫ్ పేర్కొన్నారు. జైన సమాజం పిడిఎ (పిచ్డా దళిత అల్పసంఖ్యాక్) కూటమిలో భాగం. ఈ సమాజంపై బిజెపి దాడులు చేయడం అన్యాయం. జైన సమాజాన్ని నాశనం చేయాలని బిజెపి భావిస్తోంది. జైనులపై జరిగే దాడులను తాము వ్యతిరేకిస్తున్నామని.. జైనులకు తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## అమెరికా, ఇరాన్‌ల మధ్య కీలక దశలో అణు చర్చలు



టెహ్రాన్ : అణ్వాయుధాలపై అమెరికా, ఇరాన్‌ల మధ్య చర్చలు చాలా కీలక దశలో ఉన్నాయని ఐరాస అణు నిఘాసంస్థ చైర్మన్ రాఫెల్ మారియానో గ్రాస్సీ పేర్కొన్నారు. గురువారం ఇరాన్‌లోని అంతర్జాతీయ అణుశక్తి సంస్థను సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం చర్చలు చాలా కీలక దశలో ఉన్నాయని, ఇరుదేశాల మధ్య ఒప్పందం కుదిరితే ఇరాన్ సమ్మతిని తెలపడంలో ఏజన్సీ కీలకంగా వ్యవహరిస్తుందని అన్నారు. సానుకూల అంశాలపై దృష్టిసారించాలని భావిస్తున్నానని అన్నారు. మంచి ఫలితం వచ్చే అవకాశం ఉందని, ఇప్పటికీ హామీలు ఇవ్వలేదని ఒప్పందం కోసం అన్ని అంశాలను అమల్లోకి తీసుకురావాలని అన్నారు. ఎక్కువ సమయంలేదని, అమెరికాను కూడా సంప్రదిస్తున్నానని అన్నారు. బుధవారం రాత్రి ఇరాన్ చేరుకున్న గ్రాస్సీ ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చితో సమావేశమయ్యారు. గురువారం ఇరాన్ అణుశక్తి సంస్థ అధ్యక్షులు మొహమ్మద్ ఎస్లామినితో భేటీ అయ్యారు. అనంతరం ఇరాన్ అణు ప్రాజెక్టులో ప్రదర్శన హాలును సందర్శించారు. సౌదీ అరేబియా రక్షణ మంత్రి ప్రిన్స్ ఖలీద్ బిన్ సల్మాన్ ఇరాన్‌ను సందర్శించిన సమయంలోనే గ్రాస్సీ పర్యటించడం గమనార్హం.ఏగతవారం ఒమన్‌లో జరిగిన మొదటి సమావేశం ముగిసిన సంగతి తెలిసిందే. మరో రౌండ్ చర్చల కోసం ఇరుదేశాలు శనివారంరోమ్‌లో సమావేశం కానున్నాయి.

# సౌర వ్యవస్థకు ఆవల జీవం!

### 'కే2-18బీ' గ్రహంపై డీఎంఎస్, డీఎండీఎస్ వాయువులు
### జీవ సంబంధమైన ప్రక్రియల ద్వారానే ఉత్పత్తి అయ్యే అవకాశం
### ఎక్సోప్లానెట్‌పై జీవం ఉందనడానికి బలమైన సాక్ష్యాధారాలు లభించాయి
### వెల్లడించిన కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ సైంటిస్టులు



అనంతమైన విశ్వంలో మన భూగోళంపైనే కాకుండా ఇంకెక్కడైనా జీవజాలం ఉందా? జీవులు మనుగడ సాగించే వాతావరణ పరిస్థితులు ఎక్కడైనా ఉన్నాయా? ఈ ప్రశ్నలకు సమాధానం కనిపెట్టడానికి శతాబ్దాలుగా పరిశోధనలు జరుగుతున్నాయి. ఇతర గ్రహాలపై జీవుల ఉనికి ఉండొచ్చని అంచనా వేస్తున్నప్పటికీ అందుకు కచ్చితమైన ఆధారాలైతే లభించలేదు. గ్రహాంతర జీవులు కాల్పనిక సాహిత్యానికే పరిమితమయ్యాయి. కానీ, మన సౌర వ్యవస్థ వెలుపల ఉన్న 'కే2-18బీ' అనే గ్రహంపై జీవం ఉందని చెప్పడానికి బలమైన సాక్ష్యాధారాలు లభించాయని యునైటెడ్ కింగ్‌డమ్(యూకే)లోని ప్రఖ్యాత యూనివర్సిటీ ఆఫ్ కేంబ్రిడ్జ్ పరిశోధకులు వెల్లడించారు. ఈ గ్రహం మన భూమి నుంచి 124 కాంతి సంవత్సరాల దూరంలో ఉంది. భూమితో పోలిస్తే 8.5 రెట్లు పెద్దది. కక్ష్యలో పరిభ్రమిస్తోంది. 'నాసా'కు చెందిన జేమ్స్‌వెబ్ స్పేస్ టెలిస్కోప్ ద్వారా ఈ గ్రహంపై డైమిథైల్ సల్ఫైడ్(డీఎంఎస్), డైమిథైల్ డైసల్ఫైడ్(డీఎండీఎస్) అనే రకాల వాయువుల కెమికల్ ఫింగర్‌ప్రింట్స్‌ను గుర్తించారు. ఈ రెండు రకాల వాయువులు భూమిపైనా ఉన్నాయి. ఇవి కేవలం జీవ సంబంధమైన ప్రక్రియల ద్వారానే ఉత్పత్తి అవుతాయి. సముద్రంలోని ఆల్గే(మెరైన్ ఫైటోప్లాంక్టన్)తోపాటు ఇతర జీవుల నుంచి ఈ వాయువుల ఉత్పత్తి అధికంగా జరుగుతుంది. దీన్నిబట్టి కే2-18బీ గ్రహంపై జీవం ఉందని తేల్చారు. అచ్చంగా భూమిపై ఉన్నట్లుగా అక్కడ జీవించి ఉన్న ప్రాణులు లేనప్పటికీ జీవసంబంధిత ప్రక్రియలు జరుగుతున్నట్లు నిర్ధారణకు వచ్చారు. అయితే, దీనిపై మరింత పరిశోధన జరగాల్సి ఉందని పేర్కొంటున్నారు.

### మనం ఒంటరివాళ్లం కాదు: మధుసూదన్

జీవుల మనుగడ సాధ్యమయ్యే మరో గ్రహం దొరికిందని చెప్పడానికి ఇది తొలి సంకేతమని యూనివర్సిటీ ఆఫ్ కేంబ్రిడ్జ్‌లో అస్ట్రోఫిజిక్స్, ఎక్సోప్లానెటరీ సైన్స్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న నిక్కు మధుసూదన్ వెల్లడించారు. సౌర వ్యవస్థకు బయట జీవం ఉనికిని పరిశోధించే విషయంలో ఇదొక కీలకమైన మలుపు అని తెలిపారు. ఇతర గ్రహాలపై మన సహచర జీవులు ఉన్నాయని కచ్చితంగా చెప్పే రోజు మరికొన్ని సంవత్సరాల్లో వస్తుందని మధుసూదన్ స్పష్టంచేశారు. మనం ఒంటరివాళ్లం కాదన్నారు.

### హైసియన్ ప్రపంచాలు

కే2-18బీ గ్రహం సబ్-నెప్ట్యూన్ తరగతికి చెందినది. అంటే ఇలాంటి గ్రహాల వ్యాసం భూమి వ్యాసం కంటే ఎక్కువ, నెప్ట్యూన్ వ్యాసం కంటే తక్కువ. కే2-18బీ గ్రహం ఎలా ఏర్పడిందన్నది ప్రస్తుతానికి మిస్టరీగానే ఉంది. దీనిపై మిథేన్, కార్బన్‌డయాక్సైడ్, డైమిథైల్ సల్ఫైడ్, డైమిథైల్ డైసల్ఫైడ్ వాయువులు సమృద్ధిగా ఉన్నట్లు 2023లో కనిపెట్టారు. 1990 నుంచి ఇప్పటివరకు సౌర వ్యవస్థ బయట 5,800 గ్రహాలను గుర్తించారు. వీటిని ఎక్సోప్లానెట్స్ అని పిలుస్తున్నారు. హైసియన్ ప్రపంచాలు అని కూడా అంటున్నారు. వీటిలో చాలావరకు ద్రవరూపంలోని నీటి సముద్రాలతో కప్పి ఉన్నాయని, ఎక్సోప్లానెట్స్‌పై హైడ్రోజన్‌తో కూడిన వాతావరణం ఉందని చెబుతున్నారు. ఆయా గ్రహాలపై జీవులు ఉండేందుకు వంద శాతం ఆస్కారం ఉందని, వాటిని గుర్తించడమే మిగిలి ఉందని పేర్కొంటున్నారు.

### పరిశోధనల దిగ్గజం నిక్కు మధుసూదన్

ఇండియన్-బ్రిటిష్ ప్రొఫెసర్ నిక్కు మధుసూదన్ ఎక్సోప్లానెట్స్‌ను గుర్తించడంలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. ఆయన సమర్పించిన ఎన్నో పరిశోధన పత్రాలు అంతర్జాతీయ పత్రికల్లో ప్రచురితమయ్యాయి. పలు అధ్యయనాలకు ఆయన నేతృత్వం వహిస్తున్నారు. మధుసూదన్ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ-వారణాసిలో బీటెక్ పూర్తిచేశారు. అమెరికాలోని మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎంఐటీ)లో ఎంఎస్, పీహెచ్‌డీ అభ్యసించారు. 2020లో వాస్ప్-19బీ అనే గ్రహంపై టైటానియం ఆక్సైడ్‌ను గుర్తించిన బృందంలో ఆయన కూడా ఉన్నారు. కే2-18బీ గ్రహంపై పరిశోధనలు సాగిస్తున్నారు.

# చల్లటి కబురు!



భానుడు ఉగ్రరూపం దాల్చే ఏప్రిల్ నెలలోనే ప్రాణం కుదుటపడేలా జూన్‌లో ఆగమించే నైరుతి రుతుపవనాల తీరుతెన్నులు చెప్పడం మన వాతావరణ సంస్థలకు అలవాటు. ఈసారి భారతీయ వాతావరణ విభాగం(ఐఎండీ) ప్రకటించినదాన్నిబట్టి సాధారణ వర్షపాతంకన్నా అధికంగానే వానలు పడొచ్చు. అంతేకాదు... వర్షాభావానికి దారితీసి కరువు కాటకాలకు కారణమయ్యే ఎల్ నినో బెడద కూడా ఉండకపోవచ్చని కూడా ఆ విభాగం తెలియజేసింది. అయితే వాతావరణ స్థితి గతులను అంచనా వేసే మరో సంస్థ స్కైమెట్ మాత్రం 'సాధారణ' స్థాయిలోనే రుతుపవనాలుంటాయని చెబుతోంది. ఈ నెల మొదట్లోనే ఇందుకు సంబంధించిన లెక్కలు ప్రకటించి, సాధారణంకన్నా అధికంగా వర్షాలు పడే అవకాశం 30 శాతం మాత్రమే ఉన్నదని తెలిపింది. నైరుతి రుతు పవనాలు సాధారణంగా జూన్ 1న ప్రవేశించి చకచకా విస్తరించుకుంటూపోయి సెప్టెంబర్ మధ్య కల్లా నిష్క్రమిస్తాయి. దేశ జనాభాలో 42.3 శాతం మందికి జీవనాధారమైన వ్యవసాయం పూర్తిగా రుతుపవనాలపై ఆధారపడి వుంటుంది. అది సక్రమంగా వచ్చి వెళ్తే దేశం కళకళలాడుతుంది. మందగమనంతో అడుగులేస్తే, అంతంతమాత్రంగా ముగిసిపోతే అనేక సమస్యలకు దారితీస్తుంది. మన స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)లో వ్యవసాయం వాటా 18.2 శాతం. అయితే 'వాన రాకడ... ప్రాణం పోకడ ఎవరికీ తెలియద'న్న నానుడి మరిచిపోకూడదు. వర్షపాతం బాగుంటుందన్నా, అది అధికంగా ఉండొచ్చని చెప్పినా దేశవ్యాప్తంగా అన్నిచోట్లా అదే మాదిరిగా ఉంటుందని ఆశించలేం. స్థానిక కాలమాన పరిస్థితులనుబట్టి కొన్నిచోట్ల అధిక వర్షపాతం, మరికొన్నిచోట్ల అవసరమైన దానికన్నా తక్కువగావుండొచ్చు. బ్రిటిష్ వ్యంగ్య రచయిత జెరోమ్ కె. జెరోమ్ ఒక సందర్భంలో చెప్పినట్టు వాతావరణం అనేది ప్రభుత్వం వంటిది. అదెప్పుడూ చెడ్డగానే ఉంటుంది! ఎక్కడో భూమధ్య రేఖకు ఆనుకునివున్న పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడివున్న వర్తమాన వాతావరణ పరిస్థితులు మన రుతుపవనాలను నిర్దేశిస్తాయి. పసిఫిక్ మహాసముద్ర ఉపరితలంపై, ముఖ్యంగా దక్షిణమెరికా తీర ప్రాంతంవైపు ఉష్ణోగ్రతలు అధికంగావుంటే గాలిలో తేమ శాతం పెరిగి ఎల్ నినో ఏర్పడి రుతుపవనాలు బలహీనపడతాయి. వర్షాలు లేక కరువుకాటకాలు విజృంభిస్తాయి. ఆ ఉష్ణోగ్రతలు తక్కువుంటే లానినా ఏర్పడి కుంభవృష్టికి దారితీసి వరదల బెడదవుంటుంది. ప్రస్తు తానికి అక్కడ తటస్థ పరిస్థితులున్నాయంటున్నారు. ఒక్కోసారి మన హిందూ మహాసముద్రంపై ఆవరించివుండే మేఘాల స్థితిగతులు, ఆ వాతావరణంలోవుండే గాలి తుంపరలు, మనకుండే అటవీ సాంద్రత వంటివి ఎల్ నినోను ప్రభావితం చేస్తాయి. ఈ కారణంవల్లనే పసిఫిక్ మహాసముద్రంలో ఎల్ నినో ఏర్పడినా ఒక్కోసారి మన రుతుపవనాలు సజావుగా వచ్చివెళ్తాయి. అందుకే ఎల్ నినో గురించి పట్టించుకోవటం, రుతుపవనాలను ముందుగా అంచనా వేయటం అశాస్త్రీయం అంటారు కొందరు శాస్త్రవేత్తలు. ఎల్ నినోను నియంత్రించే ఇతరేతర పరిస్థితులు అనేకం ఉన్నప్పుడు దాని ఆధారంగా వర్షాల గురించి అంచనా వేయటం వృథా ప్రయాస అని వారి భావన. వర్షరుతువులో ఏటా వర్షపాత సగటు(ఎల్‌పీఏ) ఎంతవుంటున్నదో లెక్కేయటం ఐఎండీ పని. ఆ సగటు దీర్ఘకాలంలో ఎంతవుందో గణించి, దానికన్నా ఎంత ఎక్కువగా లేదా ఎంత తక్కువగా వర్షాలు పడే అవకాశం వుందో తెలియజేస్తారు. ఎల్‌పీఏను 87 సెంటీమీటర్ల వర్షపాతంగా గణించి, ఈసారి వర్షాలు దీన్నిమించి 105 శాతంవరకూ ఉండొచ్చని అంచనా కట్టారు. నిరుడు మొదట్లో 106 శాతం అధిక వర్షపాతం అంచనా వేయగా, అది 108 శాతం వరకూ పోయింది. ఎల్‌పీఏ 96 శాతంకన్నా తక్కువుంటే సాధారణంకన్నా తక్కువ వర్షపాతంగా లెక్కేస్తారు. 96-104 మధ్యవుంటే సాధా రణ వర్షపాతంగా, 104%-%110 శాతం మధ్యవుంటే అధిక వర్షపాతంగా పరిగణిస్తారు. ఐఎండీ 105 శాతంవరకూ ఉండొచ్చని అంచనా వేయగా, స్కైమెట్ మాత్రం 103 శాతానికి పరిమితమైంది. మన దేశంలో సాగుకు యోగ్యమైన భూమిలో 60 శాతంవరకూ వర్షాధారమే. కనుక వర్షాలు సమృద్ధిగా పడితేనే మన సాగురంగం బాగుంటుంది. అందరికీ పనులు దొరికి సుఖసంతోషాలతో వుంటారు. ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుంది. వర్షపాతం అంచనాలు సక్రమంగావుంటే ఎక్కడ ఎలాంటిపంటలు వేసుకోవచ్చునో, వేటికి అనుకూలతలు ఏర్పడవచ్చునో తెలుస్తుంది. రైతులు నష్టపో కూడదంటే ఇలాంటి అంచనాలు ఎంతో అవసరం. కానీ నిర్దుష్టంగా అంచనాలు చెప్పటం అన్ని వేళలా సాధ్యపడకపోవచ్చు. గతంతో పోలిస్తే వాతావరణ విభాగం అంచనాలు మెరుగ్గా ఉంటు న్నాయి. ఆ రంగంలో పెరిగిన సాంకేతికతలే అందుకు కారణం.వర్షాలు సాధారణంకన్నా ఎక్కువుంటాయని వేసిన అంచనాలు చూసి మురిసిపోలేం. ఎందుకంటే కురిసిన వర్షాన్నంతటినీ ఒడిసిపట్టి తాగునీటి, సాగునీటి అవసరాలు తీర్చుకునే మౌలిక సదుపాయాలు మనదగ్గరుండాలి. తొలకరినాటికల్లా సాగుపనుల కోసం రైతులకు డబ్బు అందు బాటులో వుండాలి. సకాలంలో నాట్లు పడకపోతే పైరు ఎదుగుదల బాగుండదు. భిన్న దశల్లో ఎరువులూ, పురుగుమందులూ దొరకాలి. అన్నిటికన్నా ముందు విత్తనాల లభ్యత సక్రమంగావుండాలి. కల్తీ విత్తనాల బెడద నిరోధించాలి. వీటికోసం ఎలాంటి ముందస్తు చర్యలు అమలు కావాలో, రైతులకు బ్యాంకుల నుంచి రుణసదుపాయాలెలా కల్పించాలో ప్రభుత్వాలు ఆలోచించాలి. రుతుపవనాలు సక్రమంగా ఉండబోతున్నాయని ఐఎండీ ప్రకటించింది కనుక ఇప్పటినుంచే పకడ్బందీ ప్రణాళికలు రూపుదిద్దుకోవాలి.

# ఏఐ థెరపిస్టు!

లవ్ బ్రేకప్.. ఒంటరితనం.. ఆఫీసులో కోపిష్టి బాస్ వేధింపులు.. సహోద్యోగులతో ఇబ్బందులు.. జీవితంలో ఏ సమస్య వచ్చినా చెప్పుకోవడానికి, ఓపిగ్గా వినేవారొకరు ఉండాలి. తీరా చెప్పాక జడ్జ్ చేయకుండా ఉంటారా? నిష్పాక్షికంగా పరిష్కార మార్గం సూచిస్తారా? అనుమానమే. ఇలాంటి పరిస్థితుల్లో సాధారణంగా మానసిక వైద్యులను సంప్రదిస్తారు. కానీ ఇప్పుడు ట్రెండు మారుతోంది. ఈ విషయంలో చాట్‌జీపీటీకే జనం ఓటేస్తున్నారు. సమస్యలను వినే మంచి ఫ్రెండ్‌గానే గాక వాటికి పరిష్కారం చూపే కౌన్సిలర్‌గా కూడా భావిస్తున్నారు.

### లైఫ్ కౌన్సిలర్‌గా..

27 ఏళ్ల మనీశ్ ఇంజినీర్. ప్రియురాలితో గొడవైంది. అపార్థాలతో బంధానికి బ్రేక్ పడింది. మానసికంగా అలసిపోయి ఓ సాయం వేళ చాట్‌జీపీటీని ఆశ్రయించాడు. సమస్యంతా చెప్పాడు. ఏం చేయాలో పాలుపోవడం లేదన్నాడు. చాట్‌జీపీటీ సమాధానం మనోన్ని ఆశ్చర్యపరిచింది. 'మీరు చెప్పింది ఆమె వినకపోవడం మిమ్మల్ని బాధిస్తోంది. అదే విషయం ఆమెకు నేరుగా చెప్పారా?'అని అడిగింది. అంతటితో ఆగకుండా ప్రేయసికి సందేశం పంపడంలో మనీశ్‌కు సాయపడింది. ఆమెను నిందించకుండా కేవలం అతని ఫీలింగ్స్ మాత్రమే వ్యక్తపరిచే ప్రశాంతమైన, నిజాయితీతో కూడిన నోట్ అది. అందుకున్న ఆ అమ్మాయి మనీష్‌తో మాట్లాడింది. ఇంకేముంది వారి మధ్య దూరం తగ్గిపోయింది.

### వృత్తి సమస్యల్లో సాయం

26 ఏళ్ల అక్షయ్ శ్రీవాస్తవ కంటెంట్ రైటర్, మీడియా ప్రొఫెషనల్. ఆఫీసుకు వెళ్లిరావడానికే నాలుగ్గంటలు పోతోంది. నిద్ర లేదు. కుటుంబంతో గడపడానికి లేదు. ఫిర్యాదులా కాకుండా ఈ

# యువతకు చాట్‌జీపీటీ సాయం




విషయాన్ని బాస్‌తో ఎలా చెప్పాలో తేలక చాట్‌జీపీటీని ఆశ్రయించాడు. వాడాల్సిన పదాలతో సహా చక్కని నిర్మాణాత్మక సలహాలిచ్చింది. అప్పటినుంచి అక్షయ్ క్రమం తప్పకుండా చాట్‌బాట్‌ను ఆశ్రయిస్తున్నాడు. ఆయేషాది మరో సమస్య. ఇన్నాళ్లు సహోద్యోగిగా ఉన్న స్నేహితులకే బాస్ అయింది. సాన్నిహిత్యం కోల్పోకుండా వాళ్లతో ఎలా డీల్ చేయాలని చాట్‌జీపీటీనే అడిగింది. అదిచ్చిన సమాధానం ఎమోషనల్ ఇంటెలిజెన్స్‌లో క్రాష్ కోర్సులా సాయపడింది.

### బెటర్ కౌన్సిలర్?

ఒక్కోసారి కౌన్సిలర్ కంటే మెరుగ్గా చాట్‌జీపీటీ ఇచ్చే సమాధానాలు ఆశ్చర్యపరుస్తున్నాయి. జీవితంలో చాలా కోల్పోయాననే భావన కలుగుతుందనే ప్రశ్నకు.. 'మార్పు జరిగినప్పుడు అది మామూలే. అభిరుచులను పెంచుకోండి'అని కౌన్సిలర్ చెప్పారు. చాట్‌జీపీటీ మాత్రం, 'సంతోషపరిచే పనులు చేయండి. చిన్న లక్ష్యాలు పెట్టుకుని వాటిని చేరుకునే ప్రయత్నం చేయండి'అని సూచించింది. స్నేహితులు అర్థం చేసుకోవడం లేదంటే వారితో ఓపెన్‌గా మాట్లాడమని థెరపిస్టు చెబితే, 'స్నేహితుల్లో అపార్థాలు మామూలే. వారితో నిజాయితీగా మాట్లాడండి'అని చాట్‌జీపీటీ సూచించింది. పని నచ్చడం లేదంటే ఒత్తిళ్లను గుర్తించి పరిష్కారానికి కొత్తగా ప్రయత్నించమని కౌన్సిలర్ చెప్పాడు. చాట్‌జీపీటీ మాత్రం 'పనిలో పరిమితులను పెట్టుకోండి. హెచ్‌ఆర్ లేదా మెంటార్‌తో మాట్లాడండి. మిమ్మల్ని మీరు జాగ్రత్తగా చూసుకోండి'అని సలహా ఇచ్చింది. భాగస్వామితో విభేదాలపై ఓపెన్‌గా మాట్లాడుకుని, సమస్యకు కారణాలేంటో కనిపెట్టి పరిష్కారానికి కలిసి ప్రయత్నించడన్న చాట్‌జీపీటీ సూచనే మెరుగ్గా ఉందని నెటిజన్లు మెచ్చుకుంటున్నారు.

### ప్రత్యామ్నాయం కాబోదు: మానసిక వైద్యులు

మానసిక వైద్యం మనదేశంలో కాస్త ఖరీదైన విషయం. జనంలో అవగాహన లేమి కూడా ఉంది. ఆ సమస్యలకు చాలామంది క్రమంగా ఏఐపై ఆధారపడుతున్నారు. అది జడ్జ్ చేయదు. చెబుతుంటే మధ్యలో అడ్డుకోదు. ఏం చెప్పినా, ఎంతసేపు చెప్పినా, ఎప్పుడు చెప్పినా శ్రద్ధగా వింటుంది. అంతే ఓపిగ్గా సమాధానమూ ఇస్తుంది. దాంతో వ్యక్తిగతం నుంచి వృత్తిపరమైన సలహాల దాకా యూత్ చాట్‌జీపీటీపై ఆధారపడుతోంది. కానీ ఈ చాట్‌బాట్ మానసిక ఇబ్బందులకు మొత్తంగా పరిష్కారం చూపలేదంటున్నారు వైద్యులు. 'అది తాత్కాలిక ఉపశమనమిచ్చే ఔట్‌లెట్‌లా పనిచేస్తుందంతే. పూర్తిస్థాయి మానసిక చికిత్స ప్రక్రియకు ప్రత్యామ్నాయం కాబోదు. సానుభూతి, అంతర్దృష్టి, అవగాహన వాటికుండవు' అంటున్నారు. అంతేగాక ఏఐ థెరపీ బాట్లతో ముప్పు కూడా ఉంటుందని అమెరికన్ సైకలాజికల్ అసోసియేషన్ హెచ్చరించింది. ప్రత్యేకించి వాటిని పిల్లలు వాడటంపై ఆందోళన వ్యక్తం చేసింది. మనుషులను అవి మరింత ఒంటరిగా చేస్తాయనీ హెచ్చరించింది.

# స్పోర్ట్స్ న్యూస్

## సన్‌రైజర్స్‌పై విజయం.. చరిత్ర సృష్టించిన ముంబై ఇండియన్స్

ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా వాంఖడే మైదానం వేదికగా నిన్న (ఏప్రిల్ 17) జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై ముంబై ఇండియన్స్ 4 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 162 పరుగులు మాత్రమే చేయగలిగింది. హార్దిక్ పాండ్యా వేసిన చివరి ఓవర్‌లో మూడు సిక్సర్లు (2 అనికేత్, కమిన్స్ ఒకటి) సహా 22 పరుగులు, అంతకుముందు దీపక్ చాహర్ వేసిన ఇన్నింగ్స్ 18వ ఓవర్‌లో రెండు సిక్సర్లు, 2 ఫోర్లు సహా 21 పరుగులు రావడంతో సన్‌రైజర్స్ ఈ మాత్రం స్కోరైనా చేయగలిగింది. సన్‌రైజర్స్ ఇన్నింగ్స్‌లో అభిషేక్ 40, ట్రవిస్ హెడ్ 28, ఇషాన్ కిషన్ 2, నితీశ్ కుమార్ రెడ్డి 19, క్లాసెన్ 37, అనికేత్ 18 (నాటౌట్), కమిన్స్ 8 (నాటౌట్) పరుగులు చేశారు. ముంబై బౌలర్లలో విల్ జాక్స్ 2, బౌల్ట్, బుమ్రా, హార్దిక్ తలో వికెట్ పడగొట్టారు. అనంతరం 163 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ముంబై మరో 11 బంతులు మిగిలుండగానే విజయతీరాలకు చేరింది. ముంబై ఇన్నింగ్స్‌లో రికెల్టన్ 31, రోహిత్ శర్మ 26, విల్ జాక్స్ 36, సూర్యకుమార్ యాదవ్ 26, హార్దిక్ 21, తిలక్ 17 (నాటౌట్) పరుగులు చేశారు.

సన్‌రైజర్స్ బౌలర్లలో కమిన్స్ 3, ఎషాన్ మలింగ 2, హర్షల్ పటేల్ ఓ వికెట్ పడగొట్టారు. తొలుత బంతితో, ఆతర్వాత బ్యాట్‌తో రాణించిన విల్ జాక్స్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది.

చరిత్ర సృష్టించిన ముంబై ఇండియన్స్

ఎస్ఆర్‌హెచ్‌పై గెలుపుతో ముంబై ఇండియన్స్ చరిత్ర సృష్టించింది. ఓ వేదికపై ఛేజింగ్‌లో అత్యధిక విజయాలు సాధించిన జట్టుగా రికార్డు నెలకొల్పింది. వాంఖడే మైదానంలో ముంబై 29 సార్లు (47 మ్యాచ్‌ల్లో) లక్ష్యాలను ఛేదిస్తూ విజయాలు సాధించింది. ఈ రికార్డు సాధించే క్రమంలో ముంబై కేకేఆర్‌ను అధిగమించింది. కేకేఆర్ ఈడెన్ గార్డెన్స్‌లో 28 సార్లు (40 మ్యాచ్‌ల్లో) లక్ష్యాలను ఛేదిస్తూ విజయాలు సాధించింది.

ఐపీఎల్‌లో ఓ వేదికపై ఛేజింగ్ చేస్తూ అత్యధిక విజయాలు సాధించిన జట్లు..

ముంబై ఇండియన్స్- వాంఖడే స్టేడియం- 29 విజయాలు (47 మ్యాచ్‌లు)

కేకేఆర్- ఈడెన్ గార్డెన్స్- 28 (40)

రాజస్థాన్ రాయల్స్- సువాయ్ మాన్ సింగ్ స్టేడియం- 24 (31)

ఆర్సీబీ- చిన్న స్వామి స్టేడియం- 21 (41)

సన్‌రైజర్స్ హైదరాబాద్- ఉప్పల్ స్టేడియం- 21 (32)

సీఎస్‌కే- చెపాక్ స్టేడియం- 20 (31)



## వాళ్లిద్దరి తప్పేమీ లేదు!.. క్లాసెన్ కొంపముంచాడు!

ముంబై ఇండియన్స్‌తో మ్యాచ్ సందర్భంగా సన్‌రైజర్స్ హైదరాబాద్ స్టార్ హెన్రిచ్ క్లాసెన్ (%ఎవఱఅఅతీఅఎష్ట్ర ఖశ్రీఖుంంవఅ%) ఓ పొరపాటు చేశాడు. అతడి తప్పిదం కారణంగా ముంబై ఓపెనర్ రియాన్ రికెల్టన్ అవుటయ్యే ప్రమాదం నుంచి తప్పించుకున్నాడు. క్లాసెన్ తప్పు వల్ల లైఫ్ పొందిన అతడు తన స్కోరుకు మరో పది పరుగులు జతచేసి.. ముంబై విజయంలో తన వంతు పాత్ర పోషించాడు.

162 పరుగులు

అసలేం జరిగిందంటే.. ఐపీఎల్-2025 లో భాగంగా గురువారం ముంబై- హైదరాబాద్ జట్లు తలపడ్డాయి. వాంఖడే మైదానంలో జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఆతిథ్య ముంబై ఇండియన్స్.. రైజర్స్‌ను తొలుత బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. ఈ క్రమంలో కమిన్స్ బృందం 20 ఓవర్లలో ఐదు వికెట్లు నష్టపోయి 162 పరుగులు చేసింది.

సన్‌రైజర్స్ బ్యాటర్లలో ఓపెనర్ అభిషేక్ శర్మ (28 బంతుల్లో 40) టాప్ రన్ స్కోరర్‌గా నిలవగా.. వికెట్ కీపర్ బ్యాటర్ క్లాసెన్ (28 బంతుల్లో 37) కూడా రాణించాడు. ఇక రైజర్స్ విధించిన నామమాత్రపు లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ముంబైకి ఆదిలోనే షాక్ తగిలింది. ఇన్నింగ్స్ నాలుగో ఓవర్లో ఓపెనర్ రోహిత్ శర్మ(16 బంతుల్లో 26) కమిన్స్ బౌలింగ్‌లో అవుటయ్యాడు.

కమిన్స్‌కు క్యాచ్ ఇచ్చి

ఇక మరో ఓపెనర్ రియాన్ రికెల్టన్ 21 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద.. జీషన్ అన్సారీ బౌలింగ్‌లో కమిన్స్‌కు క్యాచ్ ఇచ్చాడు. దీంతో అతడు అవుటయ్యాడని భావించి మైదానం వీడే సమయానికి.. హై డ్రామా చోటు చేసుకుంది. రంగంలోకి దిగిన ఫోర్త్ అంపైర్.. రికెల్టన్ పెవిలియన్‌కు వెళ్లకుండా ఆపేశాడు. జీషన్ వేసిన బంతిని నో బాల్‌గా ప్రకటించాడు.

### క్లాసెన్ చేసిన తప్పు వల్ల

నిజానికి రికెల్టన్‌ను అవుట్ చేసే విషయంలో బౌలర్‌గా జీషన్ అన్సారీ.. ఫీల్డర్‌గా క్యాచ్ అందుకోవడంలో కమిన్స్ ఎలాంటి పొరపాటు చేయలేదు. కానీ వికెట్ కీపర్ క్లాసెన్ చేసిన తప్పు వల్ల రికెల్టన్‌కు లైఫ్ వచ్చింది.

కారణం ఇదే

విషయం ఏమిటంటే.. క్యాచ్‌ను అందుకునే లేదా స్టంపింగ్ ప్రయత్నంలో వికెట్ కీపర్ గ్లవ్స్ స్టంప్స్ ముందుకు రాకూడదు. ఇది అందరికీ తెలిసిన, చాలా కాలంగా అమల్లో ఉన్న నిబంధనే. కానీ గురువారం ఈ అనూహ్య ఘటన చోటు చేసుకుంది. అన్సారీ వేసిన బంతిని రికెల్టన్ ఆడి కమిన్స్‌కు క్యాచ్ ఇచ్చాడు. అయితే దీనిని 'నోబాల్'గా ప్రకటిస్తూ అంపైర్లు నాటౌట్‌గా ప్రకటించారు. రికెల్టన్ షాట్ ఆడక ముందే క్లాసెన్ గ్లవ్స్ ముందుకు రావడం ఇందుకు కారణం. ఇది ఐసీసీ నిబంధన 27.3.1కు విరుద్ధం. అందుకే అంపైర్లు నోబాల్ ఇచ్చారు. క్లాసెన్ కూడా తాను చేసిన తప్పును వెంటనే అంగీకరిస్తూ సైగ చేయడం గమనార్హం.

వాంఖడేలో జయభేరి.. ఇక ముంబై బ్యాటర్లలో రికెల్టన్ 31 పరుగులు చేయగా.. విల్ జాక్స్ (36), సూర్యకుమార్ యాదవ్ (26), తిలక్ వర్మ (21 నాటౌట్) రాణించారు. ఆఖర్లో కెప్టెన్ హార్దిక్ పాండ్యా (9 బంతుల్లో 21) మెరుపు ఇన్నింగ్స్ కారణంగా ముంబై మరో పదకొండు బంతులు ఉండగానే క్ష్యాన్ని చేరుకుంది. 18.1 ఓవర్లలో ఆరు వికెట్లు నష్టపోయి పని పూర్తి చేసి.. నాలుగు వికెట్ల తేడాతో జయభేరి మోగించింది.

### ఐపీఎల్-2025: ముంబై వర్సెస్ హైదరాబాద్ స్కోర్లు

హైదరాబాద్: 162/5 (20)

ముంబై: 166/6 (18.1)

ఫలితం: నాలుగు వికెట్ల తేడాతో హైదరాబాద్‌పై ముంబై విజయం.



## సీఎస్‌కే అభిమానులకు అదిరిపోయే వార్త.. జట్టులోకి చిచ్చరపిడుగు



ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో పేలవ ప్రదర్శన కనబరుస్తూ, పాయింట్ల పట్టికలో చిట్ట చివరి స్థానంలో ఉన్న చెన్నై సూపర్ కింగ్స్ తమ బ్యాటింగ్ విభాగాన్ని పటిష్ట పరచుకునే పనిలో పడింది. ఇప్పటికే గాయపడిన కెప్టెన్ రుతురాజ్ స్థానాన్ని ముంబై యువ సంచలనం ఆయుశ్ మాత్రేతో భర్తీ చేసిన సీఎస్‌కే యాజమాన్యం తాజాగా మరో గాయపడిన ఆటగాడికి రీప్లేస్‌మెంట్‌ను ప్రకటించింది. లెఫ్ట్ ఆర్మ్ మీడియం? ఫాస్ట్ బౌలర్ అయిన గుర్జప్నీత్ సింగ్ ఈ సీజన్ ఆరంభ దశలో గాయపడగా.. తాజాగా అతని స్థానాన్ని సౌతాఫ్రికా చిచ్చరపిడుగు, బేబీ ఏబీడీగా పిలువబడే డెవాల్డ్ బ్రెవిస్‌తో భర్తీ చేసింది. బ్రెవిస్ ఈ సీజన్ మెగా వేలంలో 75 లక్షల బేస్ ధర విభాగంలో తన పేరు నమోదు చేసుకున్నప్పటికీ.. సీఎస్‌కే మేనేజ్‌మెంట్ అతనికి బంపరాఫర్ ఇచ్చి ఏకంగా రూ. 2.2 కోట్లకు డీల్ సైన్ చేసుకుంది. వాస్తవానికి ఈ సీజన్‌లో సీఎస్‌కేకు ఓ ఓవర్సీస్ బెర్త్ ఖాళీగా ఉంది. ఎవరికీ రీప్లేస్‌మెంట్‌గా కాకుండానే బ్రెవిస్‌ను ఎంపిక చేసుకునే అవకాశం ఆ జట్టుకు ఉండింది. అయినా ఎందుకో వేచి చూసే ధోరణిని అవలంభించి గుర్జప్నీత్‌కు ప్రత్యామ్నాయంగా ఎంపిక చేసుకుంది. విధ్వంసకర వీరుడిగా పేరు తెచ్చుకున్న బ్రెవిస్‌ను ఈ సీజన్ మెగా వేలంలో ఎందుకో ఏ జట్టు ఎంపిక చేసుకోలేదు. బ్రెవిస్ గతంలో ముంబై ఇండియన్స్‌కు ఆడాడు. సౌతాఫ్రికా టీ20 లీగ్, మేజర్ లీగ్ క్రికెట్ టోర్నీల్లోనూ అతను ముంబై సిస్టర్ ఫ్రాంచైజీలకు ప్రాతినిథ్యం వహిస్తున్నాడు. 21 ఏళ్ల బ్రెవిస్ సౌతాఫ్రికా తరఫున కేవలం రెండు మ్యాచ్‌లే ఆడినప్పటికీ.. అతన్ని ఆ దేశ దిగ్గజ ఆటగాడు ఏబీ డివిలియర్స్‌తో పోలుస్తారు. బ్రెవిస్ ఓవరాల్‌గా 81 టీ20లు ఆడి 145 స్ట్రయిక్‌రేట్‌తో పరుగులు చేశాడు. బ్రెవిస్ ప్రస్తుతం మంచి ఫామ్‌లో ఉన్నాడు. సౌతాఫ్రికా దేశవాలీ సీజన్‌లో ఫార్మాట్లకతీతంగా అదరగొట్టాడు. ఈ ఏడాది ప్రారంభంలో జరిగిన సౌతాఫ్రికా టీ20 లీగ్‌లోనూ బ్రెవిస్ మంచి ప్రదర్శనలు చేశాడు. బ్రెవిస్ ఫామ్ కష్టాల్లో ఉన్న సీఎస్‌కేను గట్టెక్కిస్తుందేమో చూడాలి. సీఎస్‌కే తమ తదుపరి మ్యాచ్‌లో చిరకాల ప్రత్యర్థి ముంబై ఇండియన్స్‌ను ఢీకొట్టబోతుంది. ఈ మ్యాచ్ వాంఖడే వేదికగా ఏప్రిల్ 20న జరుగనుంది. ఈ సీజన్‌లో సీఎస్‌కే తొలి మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌ను చిత్తు చేసి ఆతర్వాత వరుసగా ఐదు మ్యాచ్‌ల్లో ఓడింది. తాజా లక్నోతో జరిగిన మ్యాచ్‌లో సీఎస్‌కే మళ్లీ గెలుపు గుర్రం ఎక్కింది. ఈ సీజన్‌లో సీఎస్‌కే ఏడు మ్యాచ్‌ల్లో రెండు విజయాలు మాత్రమే సాధించి, నాలుగు పాయింట్లతో అట్టడుగు స్థానంలో ఉంది. ఈ సీజన్‌లో సీఎస్‌కే బ్యాటింగ్ విభాగంలో చాలా బలహీనంగా కనిపిస్తుంది. రుతురాజ్ వైదొలగడంతో ఆ జట్టు కష్టాలు మరింత ఎక్కువయ్యాయి. ఆయుశ్ మాత్రే, డెవాల్డ్ బ్రెవిస్ చేరికతో సీఎస్‌కే బ్యాటింగ్ కష్టాలు తీరుతాయేమో చూడాలి. ఈ సీజన్‌లో సీఎస్‌కే బౌలింగ్‌లో పర్వాలేదనిపిస్తుంది. రుతరాజ్ గైర్హాజరీలో సీఎస్‌కే కెప్టెన్‌గా ధోని వ్యవహరిస్తున్నాడు. లక్నోపై గెలుపులో ధోని కీలకపాత్ర పోషించాడు. సీఎస్‌కే బౌలర్లలో నూర్ అహ్మద్, రవీంద్ర జడేజా, ఖలీల్ అహ్మద్, పతిరణ అద్భుతంగా రాణిస్తున్నారు.

## గుంటూరు కుర్రాడి ఆట ఘాటెక్కువే.. టెస్టులకే కాదు ఐపీఎల్ కూ పర్ఫెక్ట్!



18 సీజన్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో మరో తెలుగు కుర్రాడు తళుక్కుమన్నాడు. కాకినాడకు చెందిన పేసర్ సత్యనారాయణ రాజు ఐదుసార్లు చాంపియన్ ముంబై ఇండియన్స్ కు ఆడుతుండగా.. గుంటూరు కుర్రాడు షేక్ రషీద్ తాజాగా ఐదుసార్లు చాంపియన్ అయిన చెన్నై సూపర్ కింగ్స్ తరఫున మెరిశాడు. లీగ్ లో ఇప్పటికే ముంబైకి తిలక్ వర్మ, సన్ రైజర్స్ హైదరాబాద్ కు నితీశ్ కుమార్ రెడ్డి, గుజరాత్ టైటాన్స్ కు మొహమ్మద్ సిరాజ్ ఆడుతున్నారు. / సత్యనారాయణ కొన్ని రోజుల కిందటే ముంబై తరఫున ఎంట్రీ ఇచ్చాడు. కానీ, రషీద్ కు మాత్రం సోమవారం అవకాశం దక్కింది. అయితే, అది కూడా పరిస్థితుల కారణంగానే. చెన్నై జట్టు కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ గాయంతో సీజన్ మొత్తానికే దూరం కావడం, మరో ఓపెనర్ కాన్వే స్ట్రయిక్ రేట్ సరిగా లేకపోవడంతో రషీద్ ను ఆడించింది ఫ్రాంచైజీ యాజమాన్యం. వాస్తవానికి రషీద్ టెక్నికల్ గా మంచి సౌండ్. అతడి బ్యాటింగ్ స్టయిల్ టెస్టులకు సరిపోతుందని.. టీమ్ ఇండియాకు టెస్టుల్లో ఆడతాడని అంచనా వేశారు. అండర్ 19 ప్రపంచ కప్ సెమీస్, ఫైనల్స్ లో రషీద్ హాఫ్ సెంచరీలు చేసినప్పుడు అందరూ అతడి గురించి చెప్పుకొన్నారు. కానీ, తర్వాత పెద్దగా వార్తల్లో లేడు. ఈ సీజన్ కు రషీద్ ను రూ.30 లక్షలకు తీసుకుంది చెన్నై. రుతురాజ్ లేకపోవడం, కాన్వేను పక్కనపెట్టడంతో లక్నో సూపర్ జెయింట్స్ తో మ్యాచ్ లో అవకాశం ఇచ్చింది. దీంతో ఐపీఎల్ లో సీఎస్‌కే తరఫున ఇన్నింగ్స్ ప్రారంభించిన అతి పిన్న వయస్కుడిగా (20 ఏళ్ల 202 రోజులు) నిలిచాడు. 2020 సీజన్ లో ఇంగ్లండ్ ఆల్ రౌండర్ శామ్ కరన్ 22 ఏళ్ల 132 రోజుల వయస్సులో ఇన్నింగ్స్ ఓపెన్ చేశాడు. ఇక రషీద్ బ్యాటింగ్ తీరు అచ్చం వారి కెప్టెన్ రుతురాజ్ ను పోలి ఉందని కామెంటేటర్లు పేర్కొన్నారు. మ్యాచ్ లో 19 బంతులు ఆడిన అతడు 6 ఫోర్లు కొట్టాడు. 27 పరుగులు చేసి ఔటయ్యాడు. రషీద్ ఆడిడు. రషీద్ న షాట్లన్నీ పక్కా క్రికెటింగ్ షాట్లే. అతడి టెక్నిక్ కు వంకపెట్టే పనిలేదు. మొన్నటివరకు టెస్టులకు పనికొస్తాడని భావించినా.. లిమిటెడ్ ఓవర్ల క్రికెట్ లోనూ రషీద్ రాణించగలనని నిరూపించాడు. ధోనీ చేతిలో పడితే.. చెన్నైకు ఈ సీజన్ లో మిగతా మ్యాచ్ లకు కెప్టెన్ గా దిగ్గజ ఆటగాడు ధోనీ సారథ్యం వహించనున్నాడు. రషీద్ ఇప్పటికే తన టాలెంట్ చూపాడు. యువకులను బాగా ప్రెత్సహించే ధోనీ దగ్గర ఉండడం ఈ గుంటూరు కుర్రాడికి చాలా మేలు చేయడం ఖాయం. కొసమెరుపు: ధోనీ టీమ్ ఇండియాకు 2004 అక్టోబరు-నవంబరులో ఎంపికయ్యాడు. సరిగ్గా అప్పుడే పుట్టాడు షేక్ రషీద్.

## ఆరోజు నాకు కోపం వచ్చింది.. అందుకే అలా అరిచాను: రోహిత్ శర్మ

టీమిండియా టెస్టు, వన్డే కెప్టెన్ రోహిత్ శర్మ మైదానంలో వ్యూహాలతోనే కాకుండా.. తనదైన శైలిలో సెటైర్లు పేలుస్తూ అభిమానులను ఆకట్టుకుంటాడు. ఒక్కోసారి తన సరదా చేష్టలతో సహచర ఆటగాళ్లను ఆటపట్టించే హిట్‌మ్యాన్.. కీలక సమయాల్లో మాత్రం గంభీరంగా మారిపోతాడు. అలా ఇంగ్లండ్ తో 2024 నాటి టెస్టు మ్యాచ్‌లో రోహిత్ శర్మ అన్న మాటలు స్టంప్ మైకులో రికార్డయ్యాయి.

గార్డెన్‌లో తిరిగేందుకు వచ్చారా?

"ఇక్కడ ఎవరూ ఖాళీగా.. పనీపాటా లేకుండా గార్డెన్‌లో తిరిగేందుకు రాలేదు" అంటూ సహచర ఆటగాళ్లను ఒకింత తీవ్ర స్వరంతోనే మందలించాడు. అప్పట్లో వైరల్ అయిన ఈ వ్యాఖ్యలపై రోహిత్ శర్మ తాజాగా స్పందించాడు.

"ఆరోజు వైజాగ్‌లో మ్యాచ్. ఓవర్ పూర్తయ్యే సమయంలో మా వాళ్లు ఏదో వాకింగ్‌కు వచ్చినట్లు గార్డెన్‌లో నడిచినట్లుగా అటూ ఇటూ తిరుగుతున్నారు. ఒక్కరూ పరిగెత్తడం లేదు. మైదానంలో చురుగ్గా లేనేలేరు. మ్యాచ్ చేజారిపోతుందేమోననిపించింది. అది మాకు అతి ముఖ్యమైన, తప్పక గెలవాల్సిన మ్యాచ్. అందుకే ఈరోజు మనమంతా ఇంకాస్త ఎక్కువగా శ్రమించాలి అని మా వాళ్లకు ఆరోజు పొద్దునే గట్టిగా చెప్పాను.

అందుకే నాకు కోపం వచ్చింది

కానీ వాళ్లేమో గ్రౌండ్‌లో సరదాగా చక్కర్లు కొడుతున్నారు. అప్పుడు మేము ఒక్క వికెట్ అయినా తీయాలని పరితపించిపోతున్నాం. కానీ ఎవరూ అందుకు తగ్గ ప్రయత్నం చేసినట్లు అనిపించలేదు. అందుకే నాకు కోపం వచ్చింది. మా వాళ్లకు గట్టిగానే క్లాస్ తీసుకున్నా. ప్రత్యర్థి జట్టు భాగస్వామ్యాలను కూల్చాలని



చెప్పా. అలాంటి సమయంలో సమిష్టిగా పనిచేస్తేనే ఫలితం వస్తుంది. అయితే, మా వాళ్లు ఎవరి పనిలో వాళ్లు బిజీగా ఉన్నట్లు కనిపించింది. అందుకే అలా అన్నాను" అని రోహిత్ శర్మ జియోహాట్‌స్టార్‌తో మాట్లాడుతూ గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నాడు.

106 పరుగుల తేడాతో గెలుపు

కాగా గతేడాది ఐదు టెస్టులు ఆడేందుకు ఇంగ్లండ్ భారత పర్యటనకు వచ్చిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా విశాఖపట్నంలో ఇరుజట్ల మధ్య రెండో టెస్టు జరిగింది. ఈ మ్యాచ్‌లో టీమిండియా ఇంగ్లండ్‌ను 106 పరుగుల తేడాతో చిత్తుగా ఓడించింది. తొలి టెస్టులో ఓడిన రోహిత్ సేన.. ఆ తర్వాత మిగతా నాలుగు గెలిచి.. 4-1తో సిరీస్ కైవసం చేసుకుంది.ఇదిలా ఉంటే.. రోహిత్ శర్మ ప్రస్తుతం ఐపీఎల్-2025తో బిజీగా ఉన్నాడు. ముంబై ఇండియన్స్‌కు ప్రాతినిథ్యం వహిస్తున్న అతడు ఇంత వరకు తన స్థాయికి తగ్గట్లుగా రాణించలేదు. ఇప్పటి వరకు ఆరు మ్యాచ్‌లు ఆడి కేవలం 82 పరుగులు మాత్రమే చేయగలిగాడు. కాగా ఐపీఎల్-2025 (%ఖూూ% 2025) ఆరంభానికి ముందు చాంపియన్స్ ట్రోఫీ-2025 రూపంలో రోహిత్ టీమిండియాకు ఐసీసీ టైటిల్ అందించాడు. అంతకు ముందు టీ20 ప్రపంచకప్-2024లోనూ టీమిండియాను చాంపియన్‌గా నిలిపి దిగ్గజ కెప్టెన్ల జాబితాలో చేరిపోయాడు.ఇ?క భారత్‌కు పొట్టి ప్రపంచకప్ అందించిన తర్వాత దిగ్గజ బ్యాటర్ విరాట్ కోహ్లితో కలిసి రోహిత్ శర్మ అంతర్జాతీయ టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కేవలం లీగ్ క్రికెట్‌లో మాత్రమే అతడు పొట్టి ఫార్మాట్లో ఆడుతున్నాడు. కాగా ముంబై ఇండియన్స్‌కు ఏకంగా ఐదు సార్లు ట్రోఫీ అందించిన కెప్టెన్‌గా ఘనత సాధించిన రోహిత్ శర్మ.. గతేడాది నుంచి ఆటగాడిగా కొనసాగుతున్నాడు.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com